


## మూగజీవాల ఆరోగ్య సంరక్షణలో పశువైద్యులు అప్రమత్తంగా ఉండాలి

ఖమ్మం రాపర్తినగర్ లోని ప్రభుత్వ పశువైద్యశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్

ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం

# వార్త

గురువారం 07, ఆగస్టు 2025 16 పేజీలు



# ఒరిగిన వామపక్ష.. ఉద్యమనేత

## అయోధ్యను కబళించిన ఘోర రోడ్డు ప్రమాదం

శోకసంద్రంగా మారిన మణుగూరు


భారత కమ్యూనిస్టు పార్టీకి తీరని లోటు

2 లో..

దారిపొడుగునా ఉద్యమనేత అయోధ్యకు వామపక్ష పార్టీలు ర్యాలీ రూపంలో ఘననివాళులర్పించాయి. వామపక్ష ఉద్యమనేతగా భారతకమ్యూనిస్టు పార్టీలో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న అయోధ్య అకాలమరణం చెందడం ఆపార్టీ జీర్ణించుకోలేక పోయింది. బుధవారం పార్టీ కౌన్సిల్ సమావేశం ఉన్న నేపథ్యంలో ఉమ్మడి ఖమ్మం జిల్లా నుంచి హైదరాబాద్

వైద్యసేవల కోసం రాష్ట్ర రాజదాని హైదరాబాద్‌కు సూర్యాపేటలోని తన కుమార్తె ఇంటి నుంచి బయల్దేరిన సీపీఐ రాష్ట్రకార్యదర్శివర్గ సభ్యులు బొల్లోజు అయోధ్యాచారి సూర్యాపేట పొలిమేర కూడా దాటకుండానే అసువులుబాసారు. మృత్యువు రోడ్డు ప్రమాదం రూపంలో అయోధ్యను కబళించింది. బుధవారం తెల్లవారుజామున జరిగిన ఈ ఘటనలో ఆయనకు తీవ్ర గాయాలపాలు కాగా అపస్మారక స్థితికి చేరుకునే లోపే అప్రమత్తమైన హైవే పోలీసులు ఆయనను ఆస్పత్రికి తరలించే ప్రయత్నంలో అంబులెన్స్ ఎక్కించిన కొద్ది క్షణాలకే మరణించినట్లు తెలిసింది. కారుడ్రైవర్ రమేష్ కూడా తీవ్ర గాయాలపాలై అస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. సూర్యాపేట ప్రభుత్వ ఆస్పత్రిలో పోస్టుమార్టం అనంతరం అయోధ్య పార్థీవదేహాన్ని మణుగూరుకు తరలించారు.

మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు 06



# మీరు జోక్యం చేసుకోవద్దు

కథ మొత్తం నేను నడిపిస్తా అంటూ అభయం

కాన్సెప్ట్ నేనే చెప్తా... ఖాకీలు సైలెంట్ అవ్వండి

నాన్ లోకల్ ఎమ్మెల్యే నాన్సెన్స్ ధోరణి

బాధిత యువతికి న్యాయం జరిగేనా... పరిహారం అందేనా.?

అధికారాన్ని అడ్డుపెట్టుకొని ఖాకీలపై ఒత్తిడి తెస్తున్న నేత

2వ పేజీలో...

కొత్తగూడెం, ప్రభాతవార్త:

"మై హూనా... అంతా నేనే చూసుకుంటా... మీకెందుకు శ్రమ... అస్సలు మీరు ఈ కేసు విషయంలో, పరిహారం అందించే విషయంలో జోక్యం చేసుకోవద్దు... సైలెంట్‌గా ఉండండి... కథ మొత్తం నేనే నడిపిస్తా..." అంటూ నాన్ లోకల్ ఎమ్మెల్యే నాన్సెన్స్ చేస్తున్నాడు... అధికారాన్ని

# ఉధృతం అవుతున్న ఆఫ్ టైప్ మొక్కల.. సమస్య

## రైతులను కలవర పెడుతున్న పామాయిల్ ఆఫ్ టైప్ మొక్కలు

పోరాటాలకు తొలి అడుగు

తోటలు పరిశీలించిన రైతు సంఘ నేతలు

సత్తుపల్లి, ప్రభాతవార్త

పామాయిల్ తోటలు సాగు చేసే రైతులలో అఫ్ టైపు మొక్కల (నపుంసక) సమస్య తీవ్రతరం అవుతుండటంతో పామాయిల్ తోటలు సాగు చేసే రైతుల్లో తీవ్ర ఆందోళన నెలకొంది. పామాయిల్ తోటలో ఆఫ్ టైపు మొక్కలు(నపుంసక) సమస్యపై గత రెండేళ్ల క్రితం వార్త దినపత్రికలో ప్రచురించిన విషయంనేడు ఈ సమస్య వెలుగు చూస్తుంది. 2018 నుండి 2022 వరకు తీసుకొని రైతులు సాగు చేసిన పామాయిల్ మొక్కలలో సకానికి సగం పైగా ఆఫ్ టైప్ (నపుంసక) మొక్కల సమస్య రైతుల్లో తీవ్రంగా నెలకొని ఉంది. రైతులు లక్షల రూపాయలు పెట్టుబడులు పెట్టి నాలుగేళ్ల దాకా చంటి పిల్లలను పెంచినట్టు పెంచి తీరా అవి కాపుకు రాకుండా ఆఫ్ టైప్ మొక్కలుగా తేలడంతో రైతుల్లో ఆందోళన నెలకొంది. ఈ సమస్య సత్తుపల్లి నియోజకవర్గంలో పలు గ్రామాల్లో రైతుల్ని వెంటాడుతుంటే సంబంధిత



2వ పేజీలో...

## ఒరిగిన వామపక్ష ఉద్యమనేత

**(మొదటి పేజీ తరువాయి..)**





బయల్దేరిన నేతలందరూ అయోధ్యకు జరిగిన రోడ్డు ప్రమాదం తెలుసుకొని సూర్యపేట నుంచే తిరుగుముఖం పట్టి ఆయన పార్థీవదేహానికి ఘననివాళులర్పిస్తూ మణుగూరువరకు తోడుగా వచ్చారు. మణుగూరు పట్టణంలోని భారతకమ్యూనిస్టు పార్టీ కార్యాలయం దాట్ల వెంకటేశ్వరరావు భవన్‌లో ప్రజలు, అభిమానుల సందర్శనార్థం ఆయన దేహాన్ని ఉంచడంతో సమీపగ్రామాల ప్రజలు తండోపతండాలుగా పార్టీ కార్యాలయానికి చేరుకున్నారు. బుధవారం ఆయన మరణవార్త తెలిసినవెంటనే వేలాదిగా ప్రజలు పార్టీ కార్యాలయం వద్దకు తరలివచ్చి ఆయనపార్థీవ దేహం రాకకోసం సాయంత్రం 5గంటలవరకు వేయికనులతో ఎదురుచూస్తూ ఆయన సేవలను తలుచుకుంటూ కన్నీరుమున్నీరుగా విలపించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా రామానుజవరం గ్రామానికి చెందిన అయోధ్య సాధారణ రైతుకుటుంబం నుంచి వచ్చి భారతకమ్యూనిస్టు పార్టీలో సామాన్య కార్యకర్తగా తన రాజకీయ ప్రస్తానాన్ని ప్రారంభించారు. సుమారు 5దశాబ్ధాల పాటు పార్టీలో క్రియాశీలక బాధ్యతలు పోషించిన ఆయన రాష్ట్ర కార్యదర్శివర్గ స్థాయినేతగా ఎదగడంలో ఎన్నో ఆటుపోట్లను ఎదుర్కొన్నారు. రైతు కూలీ సమస్యలు, వ్యవసాయదారుల బాధలు, గాథలు గుర్తెరిగి వారి కష్టాలను తన కష్టాలుగా భావించి నిరంతరం వారి సేవకై పరితపించిన అయోధ్య మలిదశలో సింగరేణి ఆవిర్భావం తర్వాత సంఘటిత, అసంఘటిత కార్మికసంఘాల ఉద్యమనేతగా ఎన్నో వేతన పోరాటాల్లో పాల్గొన్నారు. 1/70 చట్ట సవరణ కోసం పార్టీ ఇచ్చిన ఆదేశాల మేరకు లాఠీదెబ్బలను సైతం ఎదుర్కొని జైలుకు వెళ్లేందుకు కూడా వెనుకాడక అనేక పోలీసు కేసులను ఎదుర్కొన్నారు. ప్రజాప్రతినిధిగా కూడా తన ప్రస్థానంలో ఓ గొప్ప మైలురాయిని ఆయన అందుకున్నారు. తొలుత పీఏసీఎస్ చైర్మన్‌గా, మణుగూరు జడ్పీటీసీగా గెలుపొంది. ఉమ్మడి ఖమ్మం జిల్లా జిల్లాపరిషత్ వైస్‌చైర్మన్‌గా తన సేవలు అందించిన అయోధ్య బూర్గంపాడు నియోజకవర్గంతో పాటు పినపాక



నియోజకవర్గంలోనూ ప్రజాప్రతినిధుల గెలుపుకోసం ఎంతగానో శ్రమించారు. ఇంతటి ఉద్యమనేత అకాలమరణం చెందడంతో శోకసంద్రమైన మణుగూరులో ఆయన అభిమానులను ఓదార్చడం ఎవరివల్లా కాలేదు. మణుగూరు పీవీకాలనీ క్రాస్‌రోడ్డు వద్ద నుంచి పార్టీ కార్యాలయం వరకు అశేషజనవాహిని ఆయన పార్థీవ దేహం వెంటరాగా.. అయోధ్య అమరహై అనే నినాధాలతో కార్యకర్తలు, ప్రజలు ఆయనకు నివాళులర్పిస్తూ పార్టీ కార్యాలయం వరకు తోడుగా వచ్చారు. కార్యకర్తల, ఆయన స్వగ్రామం రామానుజవరం గ్రామస్తుల అభ్యర్థనమేరకు ఆయన అంత్యక్రియలను గురువారం నిర్వహించేందుకు కుటుంబసభ్యులు నిర్ణయం తీసుకున్నారు. ప్రజల సందర్శనార్థం బుధవారం రాత్రి 9గంటలవరకు అయోధ్య పార్థీవదేహాన్ని మణుగూరు సీపీఐ పార్టీ కార్యాలయంలో ఉంచారు. గురువారం ఉదయం రామానుజవరం గ్రామస్తులు ఆయనకు నివాళులర్పించిన తర్వాత అంత్యక్రియలు జరుగుతాయి. అయోధ్య పార్థీవదేహానికి జిల్లా పార్టీ నేతలు, మండల పార్టీనేతలు ఘననివాళులర్పించారు. మాజీ ఎమ్మెల్యేలు చందాలింగయ్యదొర, తాటి వెంకటేశ్వర్లు, రేగా కాంతారావులతో పాటు పలువురు మాజీ ప్రజాప్రతినిధులు ఆయన పార్థీవదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి సంతాపం తెలియజేశారు. సరెడ్డి పుల్లారెడ్డి, భవానీశంకర్, పీవీచారి, దండా రాధాకృష్ణ, దోసపాటి వెంకటేశ్వరరావు, పోశం నర్సింహారావు, శ్రీలత, పాయం ప్రమీల, రావులపల్లి రాంప్రసాద్, రావులపల్లి రామ్మూర్తిలతో పాటు పలువురు నేతలు పాల్గొన్నారు.

**– భారతకమ్యూనిస్టు పార్టీకి తీరనిలోటు : జిల్లా పార్టీ కార్యదర్శి షాబీర్‌పాష**

భారతకమ్యూనిస్టు పార్టీకి ఐదు దశాబ్దాల పాటు విశేషసేవలు అందించి ఎందరికో స్ఫూర్తినిచ్చిన ఉద్యమనేత అకాలమరణం పార్టీకి తీరనిలోటు. అయోధ్య లాంటి ఉద్యమకారులు అరుదుగా పుడుతుంటారు. ఆయన అడుగుజాడల్లో మణుగూరు ప్రాంతంలో ఎందరో కమ్యూనిస్టు నేతలు తమ ప్రస్థానాన్ని కొనసాగిస్తూ ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్తున్నారు. ఆయన లేనిలోటు తీర్చలేనిదే అయినప్పటికీ ఆయన ఆశయాలు, ఆకాంక్షల సాధన కోసం ప్రతిపార్టీ కార్యకర్త కృషిచేయాల్సిన అవసరం ఉంది.

## మీరు జోక్యం చేసుకోవద్దు

**(మొదటి పేజీ తరువాయి..)**

అడ్డుపెట్టుకొని ఖాకీలపై హుకుం జారీ చేయడంతో ఏం చేయలేని స్థితిలో రక్షక భటులు ప్రేక్షక పాత్ర పోషించక తప్పడం లేదు... కాన్సెప్ట్ నేనే చెప్తా.. ఎప్పుడు ఎక్కడ ఎవరికీ ఎలా ఏ విధంగా న్యాయం చేయాలో అంతా నాకు తెలుసు... మీరెందుకు ఈ కేసు విషయంలో మరింత జోక్యం చేసుకొని భుజాలు తడుముకుంటున్నారు.. వదిలేయండి అంటూ స్థానికంగా ఉండే పక్క నియోజకవర్గ ఎమ్మెల్యే పోలీసులపై ఒత్తిడి తెస్తున్నట్లు పలువురు చెప్పుకుంటున్నారు. ఇందుకు సంబంధించిన వివరాలిలా ఉన్నాయి...

సాఫ్ట్‌వేర్ ఉద్యోగం చేసుకునే ఓ యువతిని పాల్వంచలో వ్యాపారం చేసుకుంటున్న వ్యక్తి ప్రేమ పేరుతో వల వేసి నట్టేటా ముంచాడు.. తన మాయమాటలతో సదరు యువతిని నమ్మించి ఆమె వద్ద నుంచి వందలు కాదు ... వేలు కాదు... లక్షలు కూడా కాదు... ఏకంగా కోటి రూపాయల కంటే ఎక్కువే గుంజేశాడు. తను అడిగినంత ఇచ్చిన సదరు యువతి తీరా తనను పెళ్లి చేసుకోవాలని చెప్పడంతో సదరు మోసగాడు ససేమీరా అని హ్యాండ్ ఇచ్చేశాడు. దీంతో తాను మోసపోయానని తెలుసుకున్న యువతి లబోదిబో మంటూ పెద్దలను ఆశ్రయించింది. వారి ఎదుట తాను ఒప్పుకొని సదరు యువతికి తాను తీసుకున్న డబ్బులు ఇచ్చేస్తానని ఒప్పుకున్నాడు. అందరి ముందు ఒప్పుకున్న వాడు తర్వాత డబ్బులు ఇవ్వకుండా కాలయాపన చేయడంతో సదరు యువతి మనోవేదనను తెలుసుకున్న 'వార్తా' పత్రిక కథనాలను ప్రచురించింది. దీంతో సదరు యువతి ధైర్యంగా ముందుకొచ్చి పోలీసులను ఆశ్రయించింది. పోలీసుల ద్వారా అయినా తనకు న్యాయం జరుగుతుందని నమ్మింది. అయితే పోలీసులు సదరు వ్యక్తిని పిలిపించి మాట్లాడగా తాను రూ.30 లక్షలు ఇస్తానని ఒప్పుకున్నాడని స్వయంగా పోలీసులే తెలిపారు. అయితే ఈ మాట జరిగి కూడా వారం పది రోజులు అవుతున్నా కానీ సదరు యువతికి ఎలాంటి పరిహారం అందలేదు. ఈ విషయంపై నాన్ లోకల్ ఎమ్మెల్యే కలగ జేసుకొని సదరు వ్యక్తికి సపోర్టుగా పోలీసులను సైలెంట్‌గా ఉండమని ఆదేశిస్తున్నట్లు కొత్తగూడెంలో జోరుగా ప్రచారం సాగుతోంది.

**– కాన్సెప్ట్ నేనే చెప్తా... ఖాకీలు సైలెంట్ అవ్వండి...**

ఈ విషయంలో మీరు ఇంత అత్యుత్సాహం చూపించడం అనవసరం... ఏదైనా నేను డీల్ చేస్తా... నేనున్నానుగా... ఇక మీకెందుకు శ్రమ... అంటూ కథ మొత్తం నేనే నడిపిస్తానంటూ అభయం ఇవ్వడం, నాన్ లోకల్ ఎమ్మెల్యే నాన్సెన్స్ ధోరణిలో వ్యవహరించడంతో ఖాకీలు సైలెంట్ అయ్యారు. బాధిత యువతికి న్యాయం జరిగేలా చూస్తామని మాట ఇచ్చిన ఖాకీలు ఆ మాటకు కట్టుబడి ఉండాలని అనుకుంటున్న తరుణంలో పక్క నియోజకవర్గ ఎమ్మెల్యే స్వయంగా తానే రంగప్రవేశం చేసి అధికారాన్ని అడ్డుపెట్టుకొని ఖాకీలపై ఒత్తిడి చేయడంతో బాధిత యువతికి న్యాయం జరుగుతుందా... అసలు ఆమెకు పరిహారం అందుతుందా.? అంటూ పలువురు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ఓ ప్రజా ప్రతినిధి స్థానంలో ఉండి ఇలా ప్రవర్తించడం సరికాదని, పోలీసులు న్యాయం చేసే లోపు అడ్డుపడి తాను చూసుకుంటానని చెప్పడం, సదరు వ్యక్తిని రక్షించడానికా.. లేదా అతని నుంచి తక్కువ మొత్తంలో ఆ యువతికి అందించాలనే ఆలోచనతో ఉన్నారా అంటూ ప్రజలు పలు విధాలుగా చర్చించుకుంటున్నారు., ఏది ఏమైనా, ఎంత మంది ఎన్ని రకాలుగా ప్రయత్నించినా కానీ బాధిత యువతికి న్యాయం జరిగేలా చూడాలని, ఓ ఆడబిడ్డ ఉసురు పోసుకుంటే మనకు మంచిది కాదని, వెంటనే సదరు యువతికి అందాల్సిన పరిహారం అందేలా చూడాలంటూ ప్రజలు కోరుకుంటున్నారు.

## ఉధృతం అవుతున్న ఆఫ్ టైప్ మొక్కల సమస్య

**(మొదటి పేజీ తరువాయి..)**

ఆయిల్ పెడ్ అధికారులు పట్టించుకోకపోవడంతో బాధిత రైతులందరూ ఐక్యతగా ఉండి పోరాట పటిమ పట్టేందుకు సిద్ధమవుతున్నారు. ఇండోనేషియా నుండి 2018లో 70 లక్షల మొక్కలు ఆనాడు తీసుకొచ్చి రైతులు కి సరఫరా చేసిన వాటిలో ఎక్కువ శాతం ఆఫ్ టైప్ మొక్కలు వెలుగు చూస్తున్నట్లు దశలు వారీగా రైతుల నుంచి సమస్యలు వస్తున్నాయి. కిష్టాపురం రైతు తోటలో ఆప్ టైప్ మొక్కలు... సత్తుపల్లి మండలం కృష్ణాపురం గ్రామంలో మాదిరాజు బంగారురాజు శర్మ 14 ఎకరాల విస్తీర్ణంలో సాగుచేసిన పామాయిల్ తోటలో 80!! పైగా ఆఫ్ టైప్ మొక్కలు (నపుంసక) రావడంతో అట్టి తోటను రైతు సంఘం నాయకులైన జిల్లా రైతు సంఘం కార్యదర్శి బొంతు రాంబాబు, కొక్కెరపాటి పుల్లయ్య, తుమ్మూరు మహేశ్వర్ రెడ్డి, చెలికాని సూరిబాబు, తుంబూరు సొసైటీ చైర్మన్ సిలుకుర్తి కృష్ణమూర్తి, గిరిజన సంఘం నాయకులు కారం శ్రీరాములు, బి కే ఎస్ జిల్లా అధ్యక్షులు రామారావు శ్రీనివాసు మల్లెంపాటి రమేష్ లు బుధవారం తోట మొత్తం పరిశీలించారు. మొక్కల నాటి నాలుగు సంవత్సరాలు దాటినప్పటికీ గెలలు రాక, మొక్కల్లో ఎదుగుదల లేక, 80!! పైగా ఆఫ్ టైప్ మొక్కలుగా కనిపించడంతో రైతు సంఘం నాయకులు నివ్వర పోయారు. ఈ సమస్య చాలా గ్రామాల్లో ఉత్పన్నమై రైతులు ముందుకు వస్తున్నారని ఇప్పటివరకు 120 మంది ఆఫ్ టైప్ మొక్కలు బాదిత రైతులు వచ్చారని ఈ ఆప్ టైప్ మొక్కల సమస్యపై పోరాటాలు చేయక తప్పదని ఈరోజు రైతులను ఉద్దేశించి నాయకుల మాటల్లో పోరాటాలకు తొలి అడుగు పడినట్లు తెలుస్తుంది.

## మూగజీవాల ఆరోగ్య సంరక్షణలో పశువైద్యులు అప్రమత్తంగా ఉండాలి

**ఖమ్మం, ఆగస్టు 06, ప్రభాతవార్త:**



మూగజీవాలకు వైద్యులు సకాలంలో నాణ్యమైన వైద్యం అందించాలని, పశు వైద్యానికి అవసరమయ్యే మందుల కొరత రానివ్వకుండా చూడాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. బుధవారం ఖమ్మం బైపాస్ రోడ్ రాపర్తినగర్ లోని ప్రభుత్వ జిల్లా పశు వైద్యశాలను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.పశు వైద్యశాలలో ఉన్నటువంటి మందులు, స్కానింగ్ రూం, శస్త్రచికిత్సల థియోటర్, ఆసుపత్రిలో జరుగుతున్న అభివృద్ధి పనులను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ..వర్షాలు పడుతున్నందున మూగజీవాలు వ్యాధుల బారిన పడే అవకాశం ఉందని, వైద్యులు, సిబ్బంది అందుబాటులో ఉంటూ సరైన వైద్యం అందించాలని తెలిపారు. పశు వైద్యానికి అవసరమైన మందుల కొరత రాకుండా, ఉన్నటువంటి మందులను సక్రమంగా వినియోగించుకోవాలని ఆదేశించారు. పశువైద్యులు నూతన వైద్య సేవలతో కృత్రిమ గర్భధారణ ద్వారా మేలు జాతి పశు అభివృద్ధికి కృషి చేయవలసిందిగా ఆదేశించారు. క్షేత్ర స్థాయిలో పని చేస్తున్న పశు వైద్య సిబ్బంది అందరూ పాడి పశువుల ఆరోగ్యాలను సంరక్షించాలని అన్నారు. పశువైద్యశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. క్షేత్ర స్థాయిలో పని చేస్తున్న పశు వైద్య సిబ్బంది అందరూ పాడి పాడి పశువుల సంరక్షణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను రైతులకు వివరించాలని సూచించారు.కలెక్టర్ వెంట జిల్లా పశువైద్యశాల సహాయ సంచాలకులు డా. వి. శ్రీనివాసరావు, సీనియర్ వైద్యులు డా. కె. కిషోర్, సిబ్బంది తదితరులు ఉన్నారు.

# విష జ్వరాలతో విద్యార్థి మృతి

- విషాదంలో బెండలపాడు గ్రామం
- మండలంలో మొదలైన మరణ మృదంగం
- ఆందోళనలో మండల ప్రజలు

చంద్రుగొండ ప్రభాతవార్త :







పేదరికం.. ఆ ఇంటి వారసుడుని కాపాడుకోలేక పోయింది కళ్ళముందే కన్న కొడుకు రక్తం కక్కి మృత్యువోడిలో రఘురాం 13 సంవత్సరాలు కన్నుమూశాడు. తండ్రి అమాయకుడు... తల్లి చెవుడు ... శవపేటికలో ఉ న్నతన కొడుకు ఇంకా బ్రతికే ఉన్నాడు అన్నభ్రమలో రాత్రి కూడా అన్నం తినకుండా ఎట్లా ఉన్నాడో ... నా కొడుకు అంటూ అమాయకత్వంతో రోదిస్తున్న తీరును అక్కడ ఉ న్న అందరికం టనీరు రప్పించి అందరిని కలిసి వేసిన ఘటన మండలంలో బుధవారం చోటు చేసుకున్నది. గ్రామస్తులు కుటుంబ సభ్యులు తెలిపిన వివరాలు చంద్రుగొండ మండలం బెండలపాడు గ్రామానికి చెందిన కనితి మల్లేష్ రాధా రుక్మిణి లకు ఇద్దరు సంతానం ఒకరు అమ్మాయి సీతామహాలక్ష్మి కాగా అబ్బాయి రఘురాం పేదరికం లో ఉన్న సరే అమ్మాయి అన్నపురెడ్డిపల్లిలో 9వ తరగతి చదువుతుండగా అబ్బాయి రఘురాం గ్రామంలో ప్రభుత్వ పాఠశాలలో 8వ తరగతి చదువుతున్నాడు. పాఠశాలలో అందరితో కలిసి మెలిసి ఉంటూ ఉపాధ్యాయులను ఆప్యాయంగా పలకరించే రఘురాం ఇక లేడు అన్న వార్త విన్న పాఠశాల మూగబోయింది గత వారం రోజుల నుండి జ్వరంతో రఘురాం బాధపడడంతో తల్లిదండ్రులు అదే గ్రామంలో ఉన్న ఆర్ఎంపి వద్ద వైద్యం చేయించినారు అయినా తగ్గకపోవడంతో చంద్రుగొండ మండల కేంద్రంలోని మరో ఆర్ఎంపీ వద్ద వైద్యం చేయించి నారు రోజులు గడుస్తున్న విష జ్వరం తగ్గకపోవడంతో మంగళవారం కూడా మరోసారి మండల కేంద్రంలో అదే ఆర్ఎంపీ వద్ద వైద్యం చేయించి మూడు గంటలకు ఇంటికి వెళ్లిన తల్లిదండ్రులు రఘురాం కు మందులు వేయిస్తూ తండ్రి చేను పనికి వెళ్లగా తల్లి రఘురాం ను చూసుకుంటూ ఇంటి వద్దనే ఉంటున్న క్రమంలో రఘురాం కి జ్వరం ఒక్కసారిగా ఎక్కువ అవ్వడంతో మంచం లోనే కొట్టుకుంటూ తల్లితో తన బాధను చెప్పిన తల్లి కి చెవుడు కావడం వలన రఘురాం చెప్పిన మాటలు తల్లికి వినపడకపోవడంతో తల్లి కొడుకు బాధను చూసి తండ్రికి ఫోన్ చేయగా అప్పటికే చేను పని ముగించుకొని గ్రామానికి చేరు కున్న తండ్రి ఇంటికి రావడంతో తల్లి తండ్రిని చూసిన రఘురాం కన్నీరు పెట్టుకొని చెప్పే స్థితిలో లేక నోటి నుండి ముక్కు నుండి రక్తం కక్కడంతో కొడుకును చూసి రోదిస్తూ హుటాహుటిన కొత్తగూడెం తరలిస్తుండగా రఘురాం స్పృహ కోల్పోవడంతో రామవరం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా రఘురాంను పరీక్షించిన వైద్యులు మృతి చెందినట్లు తెలిపారు రఘురాం విష జ్వరంతో మృతి చెందినాడ లేక మరి ఏ కారణంతో మృతిచెందినాడో తెలియక డాక్టర్లు పోస్టుమార్టం నిమిత్తం కొత్తగూడెం మార్చురీలో రఘురాం మృతదేహాన్ని మంగళవారం భద్రపరిచినారు బుధవారం పోస్టుమార్టం నిర్వహించి కుటుంబ సభ్యులకు రఘురాం మృతదేహాన్ని అప్పగించారు ఇకపోతే రఘురాం మరణ వార్త విన్న గ్రామస్తులు పాఠశాలకు సెలవు ప్రకటించవలసిందిగా లిఖితపూర్వకంగా ఉపాధ్యాయులకు వినతి పత్రం అందజేయడంతో మండల విద్యాశాఖ అధికారి ఆదేశాలతో పాఠశాలకు సెలవు ప్రకటించి రఘురాం పార్థ దేహానికి పాఠశాల ఉపాధ్యాయులు సందర్శించి నివాళి అర్పించారు రాఖీ కట్టే అందుకు ఎదురు చూస్తున్న అక్క..కు మోన రోదనే మిగిలింది తమ్ముడు కి మరో రెండు రోజుల్లో రాఖీ కట్టే అందుకు ఇంటికి రావడానికి ఆశతో ఎదురుచూస్తున్న అక్క సీత మహాలక్ష్మి కి తమ్ముడు మృతి చెందాడన్న వార్త తెలుసుకుంటూ తనలో తానే రోధిస్తుంది. ...పిచ్చి తల్లి రోదనలు మి న్నటుతున్నాయి కొడుకు రక్తపు బట్టలను చూసుకుంటూ బోరున వినిపిస్తుంది రఘురాం ఎప్పుడు వస్తావు రా.... ఎంతసేపు ఎదురు చూడాలి రా.... రాత్రి అంతా ఒక్కడివే ఎట్లా నిద్ర పోయావు నాన్న అంటూ... ఏడుస్తున్న తీరును చూస్తూ అక్కడున్న అందరిని కంటనీరు పెట్టించింది.... ఇలాంటి హృదయ విదార కమైన ఘటన మండలంలో ఈ సంవత్సరం ఇదే మొదటి ఘటన దీంతో మండలంలో మరణ మృదంగం మోగడంతో జిల్లా సంబంధిత అధికారులు మండలంలో విష జ్వరాల పై ప్రత్యేక దృష్టి సారించి నివారణ చర్యలు చేపట్టాలని మండల ప్రజలు కోరుచున్నారు.

# పలువురిపై కేసులు నమోదు చేసిన ఎస్ఐ

వైరా ఆగస్టు 6 ప్రభాతవార్త:

వైరా మున్సిపాలిటీలో పలు వార్డులలో రోడ్లకు అడ్డముగా ఇసుక,కంకర ఇతర వస్తువులు రోడ్డుకి అడ్డముగా ఉంచి స్థానికులకు,వాహనాల రాకపోకలకు ఆటంకము కలిగిస్తున్న పలువురిపై కేసులు నమోదు చేసినట్లు వైరా ఎస్ ఐ పుష్పాల రామారావు తెలిపారు.హనుమాన్ బజారు, సత్రం బజారు,గాంధీ నగర్లోని వివిధ వీధి లలో గృహ నిర్మాణాల నిమిత్తం పలువురు రోడ్లపైన ఇసుక,కంకర, సెంట్రింగ్ ఇతర వస్తువులు రహదారులపై ఉంచి నిర్మాణాలు కొనసాగిస్తూ వాహనాలకు,స్థానికులకు రాకపోకలకు ఆటంకం కలిగిస్తున్నారని కాలనీ వాసుల పిర్యాదులపై 10 మంది పై సిటీ పోలీస్ అక్ట్ క్రింద కేసులు నమోదు చేశారు.ఎవరైనా రహదారులపై వస్తువులు, వాహనాలను అడ్డముగా నిలిపి ప్రజా సౌకర్యానికి భంగం కలిగించినట్లయితే సిటీ పోలీస్ అక్ట్ క్రింద కేసులు నమోదు చేస్తామని తెలిపారు..

# ప్రమాదవశాత్తు నీటి తొట్టిలో పడి బాలుడు మృతి

కామేపల్లి, ఆగష్టు 6 ప్రభాతవార్త :



ప్రమాదవశాత్తు నీటి తోటి లో పడి రెండేళ్ళ బాలుడు మృతి చెందిన సంఘటన కామేపల్లి మండలం పండితా పురం గ్రామంలో బుధవారం చోటుచేసుకుంది. అందుకు సంబంధించిన వివరములు స్థానికుల కథనం మేరకు ఇలా ఉన్నాయి.బాలుడు బాదావత్ జయ రిషి నాయక్ ఆట ఆడు కుంటూ ప్రమాదవశాత్తు నీటి తొట్టిలో పడిపోయాడు.కు టుంబీకులు గమనించి చికిత్స నిమిత్తం ఖమ్మం వైద్యశాలకు తరలించగా అప్పటికే మృతి చెందాడు.అల్లరి ముద్దుగా పెంచుకున్న కుమారుడు జయ రిషి నాయక్ ప్రమాదవశాత్తు నీటి తొట్టిలో పడి మృతి చెందడంతో తండ్రి బాదావత్ నాగరాజు,తల్లి అంగన్వాడీ టీచర్ కవిత,వారి కుటుంబ సభ్యులు,బంధువులు బోరున విలపించారు.

# మహిళ దొంగ అరెస్టు..

-చోరీ సొత్తు రికవరీ

తిరుమలాయపాలెం, ఆగస్టు 06(ప్రభాతవార్త):



స్థానిక పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన చోరీ కేసును పోలీసులు ఛేదించారు .ఆమె నుంచి చోరీ సొత్తును రికవరీ చేశారు. బుదవారం పోలీస్ స్టేషన్ లో ఎస్సై కూచిపూడి. జగదీష్ చోరీకి సంబంధించిన వివరాలు వెల్లడించారు. తిరుమలాయపాలెం మండల కేంద్రంలోని పగిళ్ల.రామకృష్ణ అనే వ్యక్తి ఇంట్లో మే,23న ఎవరు ఇంట్లో లేని సమయంలో చోరీకి జరిగినట్లు బంగారపు నెక్లెస్,రెండు ఉంగరాలు,ఒక జత చెవిదిద్దులు, మాటీలు, వెండి పట్టీలు, ఒక వెండి మొలత్రాడు వస్తువులు చోరి చేసినట్లు బాధితుడు రామకృష్ణ ఫిర్యాదు చేయగా, ఇద్దరు అనుమానితులను అదుపులోకి తీసుకొని విచారించగా.. డోర్నకల్ మండలం చిలుకోడు గ్రామానికి చెందిన వారి బంధువుల అమ్మాయే ఈ చోరీకి పాల్పడినట్లు విచారణలో వెల్లడైందని తెలిపారు. చోరీ చేసిన వస్తువులను మొత్తం రికవరీ చేసినట్లు, వీటి విలువ సుమారు లక్ష రూపాయలు ఉంటుందని తెలిపారు. ఆమెను బుధవారం అరెస్ట్ చేసి రిమాండ్ నిమిత్తం ఖమ్మం కోర్టు నందు హాజరు పరిచినట్లు తెలిపారు.



ఈ కార్యక్రమంలో రెండో ఎస్సై యం.రామలింగా రెడ్డి, స్టేషన్ రైటర్ వెంకటేశ్వర్లు, రమాదేవి, సౌజన్య, వీరాస్వామి, వెంకటేష్, నాగేశ్వరరావు పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు

## కోళ్ళపై విషప్రయోగం

- దుమ్ముగూడెం పోలీసుస్టేషన్‌లో బాధితురాలు ఫిర్యాదు

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



దుమ్ముగూడెం మండల పరిధిలోని గౌరవరం గ్రామానికి చెందిన పి.సరస్వతి అనే మహిళకు చెందిన 50 పెంపకం కోళ్ళపై విష ప్రయోగం జరిగి కోళ్ళు మృత్యువాత పడ్డాయంటూ బాధితురాలు బుధవారం దుమ్ముగూడెం పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. కోళ్లను పెంపకుంటూ జీవిస్తున్న తమకు తీవ్రమైన నష్టం జరిగిందని, కోళ్ళకు పెట్టే ఆహారంలో గుగికల మందు పెట్టి విషప్రయోగం జరిగినట్లు, దీనిపై తగు విచారణ చేసి బాధితులను శిక్షించాలని ఆమె ఫిర్యాదులో పేర్కొంది.

## ఉపాధ్యాయుడు వేధింపులపై విచారణ

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



దుమ్ముగూడెం మండల పరిధిలోని లక్ష్మీనగరం గ్రామంలో ఉన్న ఏకలవ్య పాఠశాలలో ఒక విద్యార్థినిపై ఉపాధ్యాయుడు వేధింపులకు గురి చేస్తున్న సంఘటనలో గురుకులాల ఆర్సీవో అరుణకుమారి బుధవారం విచారణ చేపట్టారు. ఆశ్రమ పాఠశాలలోని బాధితురాలైన విద్యార్థిని మరియు తోటి విద్యార్థులు, ఉపాధ్యాయులను ఆమె విచారించింది. నివేదికను ఐటిడిఎ పీవోకు అందించనున్నట్లు తెలిసింది.

## మైనర్ బాలికపై అత్యాచారం కేసులో నిందుతునికి 20 సంవత్సరాల జైలు శిక్ష

ఖమ్మం లీగల్ ప్రభాతవార్త:

వైరా మండలంకు చెందిన 70 సంవత్సరాల వయసు గల నిందితుడు చెరుకూరి లాలయ్య మైనర్ బాలికను అత్యాచారం చేసిన కేసులో నిందితునికి 20 సంవత్సరాల జైలు శిక్షతో పాటు 50 వేల రూపాయిల జరిమాన విధిస్తూ, ఖమ్మం జిల్లా ఫోక్సో కోర్టు ఇన్‌ఛార్జ్ న్యాయాధికారి కె.ఉమాదేవి బుధవారం తీర్పు చెప్పారు. పిర్యాది కథనం మా అమ్మాయి స్కూల్ నుండి వచ్చి ఇంటి ముందు ఆడుకొనుచుండగా మాయ మాటలు చెప్పి నిందుతుని ఇంటికి తీసుకొని పోయి చిన్న పాపతో అసభ్యంగా ప్రవర్తించాడని 02.02.2024 తేదీనన వైరా పోలీసులకు పిర్యాదు చేయగా, వారు నిందితునిపై కేసు నమోదు చేసి కోర్టులో ఛార్జిషీట్ ధాఖలు చేయగా, అట్టి కేసును విచారించిన న్యాయాధికారి నిందితుడిపై నేరం రుజువు కావడంతో పై విధంగా తీర్పు చెప్పారు. ప్రాసి క్యూషన్ తరుపున పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఎం.డి ఇర్షాద్ వాదించగా, కోర్టు కానిస్టేబుల్ చిరంజీవి, కోర్ట్ లైజనింగ్ అధికారు శ్రీకాంత్, ఆర్. నాగేశ్వరావు హోంగార్డు చిట్టిబాబులు సహకరించారు.

## ఐదు ఇసుక ట్రాక్టర్ల పట్టివేత

అశ్వారావుపేట రూరల్, ఆగస్టు 6 ప్రభాతవార్త:



అనుమతులు లేకుండా ఇసుక తరలిస్తున్న ఐదు ఇసుక ట్రాక్టర్లను రెవెన్యూ అధికారులు పట్టుకున్నారు. మండల పరిధిలోని పేరాయగూడెం పరిధిలో చట్టవ్యతిరేకంగా ట్రాక్టర్లలో ఇసుకను తరలిస్తుండగా ఐదు ట్రాక్టర్లను రెవెన్యూ అధికారులు పట్టుకొని తహశీల్దార్ కార్యాలయానికి తరలించారు.

# సిఐటియు రాష్ట్ర మహాసభల నిర్వహణకు ఆహ్వాన సంఘం ఏర్పాటు

**రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటంరాజు**



భద్రాచలం ప్రభాతవార్త 6 ఆగస్టు 2025: సెప్టెంబర్ 23 24 తేదీల్లో భద్రాచలం పట్టణంలో సిఐటియు అనుబంధ తెలంగాణ బిల్డింగ్ అండ్ అదర్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ ఫెడరేషన్ తెలంగాణ రాష్ట్ర నాలుగవ మహాసభలు జరుగుతున్నాయి. ఈ మహాసభల జయప్రదం కోసం భద్రాచలంలోని వర్తక సంఘం భవన్ నందు ఆహ్వాన సంఘం సన్నాహక సమావేశాన్ని నిర్వహించి మహాసభలు జయప్రదం కోసం ఆహ్వాన సంఘాన్ని ఏర్పాటు చేశారు. సిఐటియు టౌన్ కన్వీనర్ బండారు శరత్ బాబు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో తెలంగాణ బిల్డింగ్ అండ్ అదర్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ ఫెడరేషన్ సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్ కోటంరాజు రాష్ట్ర గౌరవ అధ్యక్షులు వంగూరి రాములుమాట్లాడారు. నిర్మాణరంగ కార్మికులు పోరాడి సాధించుకున్న 1996 నిర్మాణ రంగ కార్మికుల చట్టాన్ని కేంద్ర బిజెపి ప్రభుత్వం రద్దు చేసిందని దీనివల్ల కార్మికులు తీవ్రంగా నష్టపోతారని నాయకులు పేర్కొన్నారు. సంక్షేమబోర్డులకు మంగళం పాడెందుకే కేంద్ర బిజెపి ప్రభుత్వం లేబర్ కోడ్ లను తీసుకువచ్చిందని అన్నారు. లేబర్ కోడ్ లలరద్దు కోసం జూలై 9 జరిగిన దేశ వ్యాప్త సమ్మె జయప్రదం అయిందన్నారు. సంక్షేమ బోర్డులో నిధులు కార్మికుల కోసమే ఖర్చు చేయాలని డిమాండ్ చేశారు. సంక్షేమబోర్డు పథకాలను ప్రైవేటు ఇన్సూరెన్స్ కంపెనీలకు కట్టబెట్టే చర్యలను పోరాటాల ద్వారా అడ్డుకున్నామన్నారు. ఉమ్మడిరాష్ట్రం నుండి భవన నిర్మాణ కార్మికుల పోరాటలకు భద్రాచలం పట్టణంపునాదిగా నిలిచిందన్నారు. నిర్మాణరంగం కార్మికులు ఎదుర్కొంటున్నసమస్యలపైన, సంక్షేమ బోర్డు రక్షణ, సంక్షేమ బోర్డు ద్వారాకొత్తసంక్షేమ పథకాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి తేజ రమేష్ జిల్లా అధ్యక్షుడు బ్రహ్మాచారి శ్రామిక మహిళ కన్వీనర్ జి పద్మ ఫెడరేషన్ బిల్డింగ్ వర్కర్స్ ఫెడరేషన్ జిల్లా కార్యదర్శి ఉప్పు తల నరసింహారావు సిఐటియుజిల్లా నాయకులు నరసారెడ్డి గడ్డంస్వామి వెంకటరామారావు బత్తుల వెంకటేశ్వర్లు తాళ్లూరి కృష్ణ ,రమేష్ తదితరులు పాల్గొన్నారు. ..పట్టణ ప్రముఖులు, కార్మిక నాయకులతో ఆహ్వానసంఘం ఏర్పాటు. ఆహ్వాన సంఘం చైర్మన్ గా పాకాల దుర్గాప్రసాద్, ।గిదికాంట్రక్టర్ వైస్ చైర్మన్ గా జియస్ శంకర్ రావు భగనాన్ స్వీట్స్, గౌరవ అధ్యక్షులుగా అనుగోజు నర్సింహా చారి అనుగోజు వుడ్ వర్కర్స్, అధ్యక్షులుగా గుమ్మడి నాగరాజు తాపి మేస్త్రీ, తాపీమేస్త్రీల సంఘం నాయకులు, వర్కింగ్ ప్రెసిడెంట్ గా యస్ కె జాకీర్ పెయింటర్స్ యూనియన్ అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శిగా యర్రం శెట్టి వెంకటరామారావు, కోశాధికారిగా యంబినర్సా రెడ్డి అర్గనైజింగ్ సెక్రెటరీగా బండారు శరత్ బాబు ఛీఫ్ ప్యాట్రన్స్ గా గుమ్మడి పుల్లయ్య, అమలాపురం శ్రీను, దీలీప్, లీ బాషా, రామ(రామ ఎలక్టికల్స్)బిలిపెల్లి రంగా రెడ్డి, యశోద నగేష్ ఎ.జె. రమేష్ ప్యాట్రన్స్ గా రాజబాబు, లంకశ్రీను, లక్ష్మణస్వావి, గడ్డం స్వావి సహా ఉపాద్యకులు కార్యదర్శులు, కార్యవర్గ సభ్యులుమెత్తం 100మంది తో ఆహ్వాన సంఘం ఏర్పాటైంది.




## భద్రాద్రి దేవస్థానంలో నేత్రపర్వంగా పవిత్రోత్సవాలు

భద్రాచలం, ప్రభాతవార్త :



భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానంలో పవిత్రోత్సవాలు నేత్రపర్వంగా సాగుతున్నాయి. ఈ నెల 4వ తేదీన పవిత్రోత్సవాలకు అంకురార్పణ చేయగా బుధవారం పవిత్రోత్సవాలలో భాగంగా స్వామి వారికి ఉదయం అష్టోత్తర శతకలశ (108) స్నపన తిరుమంజనం, అభిషేకం, పవిత్ర హోమాలను వైదిక కమిటీ సభ్యులు ఘనంగా నిర్వహించారు. అనంతరం మూలవరులకు పవిత్రారోపణ చేయగా .. ఉత్సవమూర్తులకు, యాగవీరస్వామి, ఉపలయాలలోని ఆంజనేయస్వామి, లక్ష్మీతాయారు అమ్మవారి, రంగనాయకస్వామి, గోవిందరాజుస్వామి, నరసింహాస్వామి, భద్రమహర్షి స్వామి, భక్తరామదాసు స్వామి వారికి, ఆళ్వారులకు పవిత్రాలు వేసి పవిత్రారోరణ గావించారు. కాగా గురు, శుక్ర వారాలలో ఈ పవిత్రారోపణాలు నిర్వహించనుండగా ..నెల శనివారం అయిన 9వ తేదీన ప్రత్యేక పూజల అనంతరం పవిత్రాలను తీయనున్నారు. ఈ సందర్భంగా అర్చకస్వాములు మాట్లాడుతూ .. ఈ సంవత్సరంలో



శ్రీస్వామి వారికి జరిగే ఆరాధన, క్రతువులలో లోపలు, మంత్రలోపం వంటికి ఏమైనా జరిగితే లోపప్రాయచిత్తార్థం, ఆ లోపాలు పోవడానికి ఇటువంటి పవిత్రోత్సవాలు చేయడం జరుగుతుందని అర్చకస్వాములు వెల్లడించారు.

## పోరాట యోధున్ని కోల్పోయాం

**-సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అయోధ్య మృతి బాధాకరం**

**-రావులపల్లి రవికుమార్**


దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



ఏజెన్సీ కమ్యూనిస్టు పోరాట యోధుడిని కోల్పోయామని, భారత కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బొల్లోజు అయోధ్య మృతి చాలా బాధాకరమని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు రావులపల్లి రవికుమార్ అన్నారు. భద్రాచలం సిపిఐ కార్యాలయంలో జరిగిన సంతాప సభలో అయోధ్య చిత్రపటానికి రావులపల్లి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ముందుగా పార్టీ జెండాను నాయకులు మీసాల భాస్కరరావు అవనతం చేశారు. ఈ సందర్భంగా రవికుమార్ మాట్లాడుతూ కనీస సౌకర్యాలు లేని రోజుల్లో ఏజెన్సీ ప్రాంతమైన పినపాక నియోజకవర్గం లో పార్టీ అభివృద్ధికి అయోధ్య చేసిన కృషి మరువలేనిది అన్నారు. దాదాపు 40 ఏళ్లుగా ఈ ప్రాంతంలో సిపిఐ పార్టీ కీలక నేతగా అయోధ్య ఎంతో గుర్తింపు పొందారని, ఉమ్మడి ఖమ్మం జిల్లా జడ్పీ ఉపాధ్యక్షులుగా కూడా భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో కీలక సిపిఐ నేతగా.. ఉంటూ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కూడా పనిచేస్తున్నారన్నారు. అయోధ్య అతను మరణం ఉమ్మడి ఖమ్మం జిల్లాను దిగ్భ్రాంతికి గురిచేసిందన్నారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని, అయోధ్య చూపిన మార్గాన్ని ముందుకు తీసుకెళుతూ ఆయన ఆశ సాధనకు కృషి చేయాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో మా రెడ్డి శివాజీ, ఎస్వీఎస్ నాయుడు, ఏపూరి వెంకటేశ్వరరావు, త్రిమూర్తులు, మహేష్, కంభం మెట్టు శ్రీనివాస్ రామారావు, శోభన్, వేణు, సత్తినేడు సాయిరాం, సాయి శివ, బాలరాజు, రాము, మహిళ నాయకులు కుమారి, ఉమా రమణక్క, నాగమణి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా తల్లిపాల వారోత్సవాలు

సారపాక, ప్రభాతవార్త :



బూర్గంపహాడ్ మండలం సారపాక మేజర్ గ్రామపంచాయతీ పరిధిలో గల కోయగూడెం పంచాయతీ, తాళ్ల గోమ్మూరు పంచాయితీల్లోని అంగన్వాడి కేంద్రంలో బుధవారం తల్లిపాల వారోత్సవాలు ఘనంగా జరగింది. ఈ సందర్భంగా ఏఎన్ఎం సుందర వేణి, సుజాతలు మాట్లాడుతూ... తల్లిపాల విశిష్టత గురించి దాని ప్రాముఖ్యత గురించి, గర్భిణీలు తీసుకునే ఆహారం పాలిచ్చే తల్లులు తీసుకునే ఆహారం, వాటి విశిష్టతను, తల్లిపాల వలన ఎంత ఉపయోగం ఉంటుందో తల్లులకు వివరించారు. తల్లిపాలు పుట్టిన వెంటనే ముర్రుపాలు పట్టించాలని, బిడ్డ పుట్టిన దగ్గర నుంచి 6 నెలల వరకు కేవలం తల్లిపాలే ఇవ్వాలని, ఏ విధమైన ఆహారాలు ఇవ్వడం జరగకూడదని, తల్లిపాలలో ఎంతో విశిష్టత ఉందని, అందువలన తల్లిపాలు ఎంతో ముఖ్యమైనవి సూచించారు. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్లు కె.నాగమణి, ఎస్.నాగమణి, అంగన్వాడీ టీచర్లు అనసూయ, కృష్ణవేణి, ఆయా విజయలక్ష్మి పాల్గొన్నారు.

## నూతన రేషన్‌కార్డులు, కళ్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ

**-పంపిణీ చేసిన ఎమ్మెల్యే డా.తెల్లం**

చర్ల, ప్రభాతవార్త :



చర్ల మండలం ఎంపీడీవో కార్యాలయం పక్కన రైతు వేదిక వద్ద కళ్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ కార్యక్రమం, రైతు వేదిక నందు నూతన రేషన్‌కార్డుల పంపిణీ కార్యక్రమం బుధవారం జరిగింది. ఈ కార్యక్రమాలకు భద్రాచలం ఎమ్మెల్యే డా. తెల్లం వెంకట్రావు ముఖ్య అతిథిగా హాజరై పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఈదయ్య, ఎంపీవో వలీ హాజ్రత్, సివిల్‌సప్లై డిటీ రాజులు, ఏపీఎం లక్ష్మీదుర్గ, మండల నాయకులు, కార్యకర్తలు, మాజీ ప్రజాప్రతినిధులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ సాంస్కృతిక ప్రతిభకు జాతీయ గుర్తింపు

బూర్గంపహాడ్, ఆగస్టు 6, ప్రభాత వార్త:



జాతీయ స్థాయిలో అమలవుతున్న నూతన జాతీయ విద్యా విధానం 2020లో భాగంగా, రాజస్థాన్ రాష్ట్రంలోని ఉదయ్‌పూర్‌లోని సీసీఆర్టీ (సెంటర్ ఫర్ కల్చరల్ రిసోర్సెస్ అండ్ ట్రైనింగ్)కేంద్రంలో నిర్వహించిన 21 రోజుల జాతీయ ఉపాధ్యాయ శిక్షణా శిబిరంలో తెలంగాణ రాష్ట్రానికి చెందిన బెస్ట్ ప్రాక్టీస్ ఉపాధ్యాయ బృందం ప్రత్యేకంగా నిలిచారు. ఈ శిక్షణలో వారు తెలంగాణ సాంస్కృతిక సంపదలైన బతుకమ్మ, బోనాలు, తీజ్, సమ్మక్క సారలమ్మ జాతర వంటి పండుగలు కండ్లకు కట్టినట్లు ప్రదర్శించడంతో పాటు జయ జయహే తెలంగాణ అంటూ రాష్ట్ర గీతాన్ని ఆలపిస్తూ ఇతర రాష్ట్రాల ఉపాధ్యాయులను ఉత్సాహపరిచారు. అన్ని రాష్ట్రాల ఉపాధ్యాయులు తెలంగాణ గీతాన్ని జతగా ఆలపించడం గర్వకారణంగా నిలిచింది. ఎఫ్ ఎల్ ఎన్, నిపున్ భారత్, నిస్తా, లిప్ వంటి విద్యా అంశాలపై అవగాహన పెంపొందించడమే కాక, ఏక్ భారత్ శ్రేష్ఠ భారత్, స్వచ్ఛ భారత్, విలువ విద్య, విద్యలో సాంస్కృతిక సమన్వయంపై పలు మాడ్యూల్స్, ఐసీటీ, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్సీ నీ శిక్షణలో భాగంగా చేసి చూపించడం జరిగింది. పేపర్ మశీ, టెర్రకోట శిల్పకళ, చిత్రకళ, బంధిని డిజైన్లు, పప్పెట్ షోలు, చిత్రకళా ప్రదర్శనలు, సంగీతంనాట్యం వంటి కళా రూపాలను విద్యా సాధనంగా ఎలా ఉపయోగించాలో అనుభవాత్మకంగా నేర్చుకున్నారు. అలాగే శిల్పగ్రామ్, చిత్తోడ్ ఘడ్ కోట, సిటీ ప్యాలెస్, హల్దీ ఘాటి, సాస్ బహు దేవాలయం, ఏకలింగేశ్వర ఆలయం వంటి చారిత్రక ప్రదేశాలను, విద్యా సంస్థలను సందర్శించి రాజస్థాన్ లో అమలవుతున్న విద్యా విధానం ను పరిశీలించడం జరిగింది. ఈ శిక్షణలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపహాడ్ మండలానికి చెందిన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మోరంపల్లి బంజర లోని ఉపాధ్యాయుడు మోహన్ తన బెస్ట్ ప్రాక్టీస్‌ను పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా వివరించారు. ఆయనతో పాటు ఉమా మహేశ్వరరావు, ఓదెలు, పవిత్ర, శంకర్, మహమ్మద్ షఫీ, ఇర్షాద్ అలీ, ఆచరిత, సీతల్ ఉత్తమ ప్రతిభను ప్రదర్శించారు. తెలంగాణ సత్తాను జాతీయ స్థాయిలో గళం వినిపించడం జరిగింది. సీసీఆర్టీ ఉదయపూర్ ఫీల్డ్ ఆఫీసర్ అభిజిత్ సర్కార్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ముగింపు సమావేశంలో సీసీఆర్టీ చైర్మన్ డా. వినోద్ నారాయణ, డిప్యూటీ డైరెక్టర్ డా. రాహుల్ కుమార్, సీసీఆర్టీ న్యూ డిల్లీ ఫీల్డ్ ఆఫీసర్ చంద్రమోళి శిక్షణ విజయవంతంగా పూర్తి చేసిన ఉపాధ్యాయులకు సర్టిఫికెట్లు అందజేశారు.

## దుమ్ముగూడెంలో పర్యటించిన రాష్ట్ర ఎస్ఎస్‌జీ బృందం

దుమ్ముగూడెం, ప్రభాతవార్త ::



దుమ్ముగూడెం మండలంలోని గౌరవరం బీ. కొత్తగూడెం , గ్రామపంచాయతీలలో రాష్ట్ర ఎస్ఎస్‌జీ బృందం బుధవారం పర్యటించింది. ఈ సందర్భంగా గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న గ్రామాల్లో ఇంకుడు గుంతలు మరుగుదొడ్ల నిర్మాణం అంగన్‌వాడీ కేంద్రాల పనితీరు సబ్‌సెంటర్ పనితీరు పారిశుద్ధ్యం, తదితర అంశాలపై బృందం పరిశీలించింది. పలు అభివృద్ధి పనులు గ్రామపంచాయతీలలో జరుగుతున్న తీరును వారు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్ఎస్‌జీ బృందం సభ్యులు జయంత్, రవిచంద్ర, ఎస్‌బీఎం రేవంతి, ఎంపీడీవో వివేక్‌రామ్, ఈజీఎస్ ఏపీవో సుకన్య, ఆయా గ్రామపంచాయతీల కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## తాలిపేరు కాలువలో పూడికతీతలు

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



దుమ్ముగూడెంలోని నెంబర్ 19 తాలిపేరు డిస్ట్రిబ్యూటరీ కెనాల్ వద్ద వైయస్ ట్రస్ట్, తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో చేపట్టిన పూడికతీత పనులను యలమంచి శ్రీనుబాబు ఆధ్వర్యంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాలవ మొత్తం తూటి కాడ, పిచ్చి మొక్కలతో నిండి పోయిందని దీనివల్ల రైతులకు నీరు వచ్చేందుకు ఇబ్బంది కలుగుతుందని, కావున ఈ కార్యక్రమం చేపట్టినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో కల్లూరు శ్రీను, తాళ్లూరు రమేష్, ప్రేమ్ కుమార్, బైరెడ్డి సతీష్, మధుకూరు వేణు, అపక నాగమ్మ తదితరులు పాల్గొన్నారు.

# హెడ్డాఫీస్‌లో జయశంకర్ జన్మదిన వేడుకలు

కొత్తగూడెం, ఆగస్టు 6 - ప్రభాతవార్త:



సింగరేణి ప్రధాన కార్యాలయంలోని హెచ్ఆర్‌డి కాన్ఫరెన్స్ హాల్ వద్ద బుధవారం తెలంగాణ సిద్ధాంతకర్త, ఉద్యమ స్పూర్తి ప్రదాత ప్రొఫెసర్ జయశంకర్ జన్మదిన వేడుకలు నిర్వహించడం జరిగింది. జిఎం(పర్సనల్) ఈఈ సెల్ ఏజేఎం మురళీధర రావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిదిగా డైరక్టర్(పి పి) కే.వెంకటేశ్వర్లు హాజరయ్యారు. ఈ సంధర్భముగా డైరక్టర్(పి పి) కే.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు తెలంగాణ తొలి ఉద్యమ నేత, తెలంగాణ సిద్ధాంత కర్త అయిన కొత్తపల్లి జయశంకర్ జయంతి ఉత్సవాలను ఇక్కడ ఇంత ఘనముగా జరుపుకోవటం చాలా సంతోషముగా ఉందని, కార్పొరేట్ కార్యలయంలో మాత్రమే కాకుండా సింగరేణి వ్యాప్తముగా కూడా ఈ జన్మదిన వేడుకలను జరుపుకుంటున్నామని తెలిపారు. ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ గారుఆర్థికశాస్త్రంలో పీహెచ్ డి పట్టా పొంది, ప్రిన్సిపాల్ గా, రిజిష్టార్ గా పనిచేసి కాకతీయ విశ్వవిద్యాలయం వైస్‌ఛాన్సలర్ వరకు ఉన్నత పదవులు పొందారు.. నీళ్ళు, నిధుల సిద్ధాంతముగా రూపొందించుకొని ప్రజలను చైతన్య పరచి జీవితాంతం వరకు తెలంగాణ ఏర్పాటు లో ముఖ్య పాత్ర పోషించారని తెలిపారు. ఈ గుర్తింపు సంఘం (ఏఐటియూసి) బ్రాంచ్ సెక్రటరీ ఎస్‌వి.రమణ మూర్తి, ప్రాతినిధ్య సంఘం(ఐఎన్‌టియూసి) కార్పొరేట్ వైస్ ప్రెసిడెంట్ పీతాంబరం, కార్పొరేట్ సిఎంఓఏఐ ఉపాధ్యక్షుడు కేశవ రావు, జిఎం(సిపిపి) ఏ.మనోహర్, జిఎం(డబల్యూఎస్ ఈఎం) ఫిజరాల్డ్ జేసురత్నం, జిఎం(ఈ ఎం) ఓసిపి డివిఎస్ సూర్యనారాయణ రాజు జిఎం(స్టోర్స్) పి.ఎలిషా, జిఎం(పర్సనల్) ఐఆర్ పిఎం కవితా నాయుడు, జిఎం(పర్సనల్) ఈఈ సెల్ ఏజేఎం మురళీధర రావు, జిఎం(ఆర్ డి) ఎం.కనకయ్య, జిఎం(పర్చేస్) బి.శ్రీనివాస రావు, జిఎం(టెక్నికల్ సర్వీస్) పి.మురళీ కృష్ణ, జిఎం(బిడి) వి.రాందాసు, జిఎం(హెచ్ఆర్‌డి) టి.వెంకట రామి రెడ్డి, జిఎం(ఐ పిఎం) ఎం.శ్రీహరి, డిజిఎం(పర్సనల్) లు కేసా నారాయణ రావు, బి.శివ కేశవ రావు, ముకుంద సత్యనారాయణ, కార్పోరేట్ లోని వివిధ విభాగాల జనరల్ మేనేజర్లు, అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

# కాంట్రాక్టు కార్మికులకు ఈఎస్ఐ పథకం అమలు చేయటం కోసం కాంట్రాక్టర్లకు అవగాహన

**- జీఎం పర్సనల్ కవితా నాయుడు**

కొత్తగూడెం, ఆగస్టు 6 - ప్రభాతవార్త:



సింగరేణి సంస్థలో పనిచేసే కాంట్రాక్టు కార్మికులకు ఈఎస్ఐ పథకం అమలుచేయుట వలన కార్మికులకు చేకూరే ప్రయోజనాలపై అవగాహన కల్పించటానికి, ఈఎస్ఐ పథకం యొక్క నియమ, నిబంధనల గురించి జిఎం(పర్సనల్) ఐఆర్ పిఎం కవితా నాయుడు అధ్యక్షతన బుధవారం నాడు సింగరేణి ప్రధాన కార్యాలయ కాన్ఫరెన్స్ హాల్‌లో సింగరేణి కొత్తగూడెం, కార్పొరేట్ పరిధిలోని కాంట్రాక్టర్లకు, ప్రిన్సిపల్ ఎంప్లాయర్లకు ఈఎస్ఐసి అధికారులచే అవగాహనా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముందుగా జిఎం(పర్సనల్) ఐఆర్ పిఎం కవితా నాయుడు మాట్లాడుతూ... కాంట్రాక్టు కార్మికులకు మరియు వారి కుటుంబ సభ్యులకు మెరుగైన వైద్యం అంధించే ఉద్దేశం తో సింగరేణి సంస్థ ఛైర్మన్ అండ్ మేనేజింగ్ డైరక్టర్ బలరామ్ చొరవతో సింగరేణి సంస్థ వ్యాప్తముగా గల కాంట్రాక్టు కార్మికులకు ఈఎస్ఐ సదుపాయం కలిపించబోతున్నామని, ఇందులో భాగముగా కొత్తగూడెం రీజియన్ లోని కార్పొరేట్, కొత్తగూడెం, మణుగూరు, ఇల్లందు ఏరియాల నాన్‌మైనింగ్ కాంట్రాక్టు కార్మికులకు పైలట్ ప్రాజెక్టు కింద ఈఎస్ఐ సదుపాయం కల్పిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈఎస్ఐసి అధికారులు ఈఎస్ఐ పథకం యొక్క నియమ, నిబంధనలు మరియు కార్మికులకు, వారి కుటుంబ సభ్యులకు ఈఎస్ఐ హాస్పిటల్ లో అందించే వైద్యం మరియు సాధుపాయాలపై వివరిస్తారని తెలిపారు. అనంతరం ఈఎస్ఐసి అధికారులు ఈఎస్ఐ పథకం ద్వారా కాంట్రాక్టు కార్మికులకు, కుటుంబ సభ్యులకు అందించే వైద్య సదుపాయాలు, లభించే ప్రయోజనాలు, ఈఎస్ఐ వెబ్ పోర్టల్ నందు ఏవిధముగా నమోదు చేసుకొనే విధానాన్ని పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా సింగరేణి అధికారులకు మరియు కాంట్రాక్టర్ల కు, ప్రిన్సిపల్ ఎంప్లాయర్లకు వివరించారు. ఈ కార్యక్రమంలో జిఎం(సివిల్) డి.వెంకటేశ్వర్లు, డిజిఎం(పర్సనల్) లు కే.అజయ్ కుమార్, వై.వి.ఎల్.వరప్రసాద్, ఖమ్మం ఈఎస్ఐసి బ్రాంచ్ మేనేజర్ జి.సాయి కుమార్, డివై.పిఎం నరేన్ చక్రవర్తి, ఈఎస్ఐసి తెలంగాణ ఆర్ఓ జే.శ్రీహరి, ప్రిన్సిపల్ ఎంప్లాయర్లు, అధికారులు, కాంట్రాక్టర్లు పాల్గొన్నారు.

# ఉద్యమమే ఊపిరి జయశంకర్ జీవించారు...

కొత్తగూడెం టౌన్, ఆగస్టు 6 - ప్రభాతవార్త:





తెలంగాణ రాష్ట్ర సాధనే ధ్యేయంగా, ఉద్యమమే ఊపిరిగా ప్రొఫెసర్ జయశంకర్ సార్ జీవించారని కొత్తగూడెం మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి అన్నారు. బుధవారం ప్రొఫెసర్ జయశంకర్ జయంతి సందర్భంగా పార్టీ శ్రేణులతో కలిసి ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం తెలంగాణ రాష్ట్ర సాధనలో ఆయన పోషించిన కృషిని వివరించారు. ఈ కార్యక్రమంలో స్వీట్ షాప్ రమణ షేట్, సూరిబాబు, ఖాజా భక్ష్, పూర్ణచందర్, షణ్ముఖ సాయి, శ్రావణ్ కుమార్, ఉపేంద్ర, నాగరాజు, రాణమ్మ, వరలక్ష్మి, ఇందిరమ్మ, నిర్మల, భారతి, లక్ష్మి, సత్యవతి, నరసమ్మ, శాంతి, చిన్నారులు పాల్గొన్నారు.

# ఢిల్లీ జంతర్‌మంతర్ ధర్నాలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు

కొత్తగూడెం టౌన్, ఆగస్టు 6 - ప్రభాతవార్త:



బిసి రిజర్వేషన్ల సాధనకు తెలంగాణ కాంగ్రెస్ నేతృత్వంలో ఢిల్లీ జంతర్ మంతర్ లో ధర్నా చేపట్టింది. ఇందులో భాగంగా రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఖమ్మం ఎంపీ రామసాహాయం రఘురామ రెడ్డి ఆదేశాల మేరకు మండే వీర హనుమంత రావు సుజాతనగర్ మండల అధ్యక్షుడు శేఖర్ నియోజకవర్గాల నుండి బీసీలకు అమలు చేయాలంటూ చేస్తున్నామన్నారు. ఈ అంశాన్ని బిజెపి పట్టించుకోవడం లేదని బీసీ రిజర్వేషన్లకు బిజెపి వ్యతిరేకంగా వ్యతిరేకమనే విషయం అర్థమవుతుందన్నారు. బీసీ రిజర్వేషన్లను సాధనకు ఢిల్లీ జంతర్మంతర్లో తెలంగాణ కాంగ్రెస్ దీక్ష చేపట్టింది ముఖ్యమంత్రి డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఎంపీ రామసాయం రఘురాం రెడ్డి పాల్గొన్నారు రాష్ట్రపతి అపాయింట్మెంట్ ఇవ్వాలని డిమాండ్ చేశారు ఇప్పటివరకు సమాధానం రాలేదని చెప్పారు బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ తెలంగాణలో బిల్లు తెచ్చామని సీఎం రేవంత్ రెడ్డి చెప్పారని గుర్తు చేశారు అసెంబ్లీలో బిల్లు ఆమోదించామని అసెంబ్లీ పంపిన బిల్లు రాష్ట్రపతి వద్ద పెండింగ్ లో గుర్తు చేశారు. ఈ బిల్లును ఆమోదించాలని రాష్ట్రపతి కోరుతున్నామని చెప్పారు. బీసీ బిల్లును ఆమోదించే వరకు కాంగ్రెస్ పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు.




చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్

# తెలంగాణ అభివృద్ధే జయశంకర్ సార్‌కి ఘన నివాళి

కొత్తగూడెం, ఆగస్టు 6 - ప్రభాతవార్త:



ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తొలి, మలి ఉద్యమాలకు దిక్సూచిగా, ప్రేరణగా నిలిచిన తెలంగాణ సిద్ధాంతకర్త ఆచార్య కొత్తపల్లి జయశంకర్ సార్ చిరస్మరణీయుడని, ఆయన కలలుగన్న స్వేచ్ఛా తెలంగాణను నిర్మించడం, అభివృద్ధిని సాధించడమే ఆయనకు అర్పించే నిజమైన నివాళి అని ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కోల్ మూమెంట్ బి. వెంకన్న పేర్కొన్నారు. 60 ఏళ్ల నాటి ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన అనే స్వప్నం జయశంకర్ సార్ చూపించిన బాటలోనే సాకారం అయిందన్నారు. తెలంగాణ ప్రజల గుండెల్లో ఆయన ఎప్పటికీ నిలిచి ఉంటారని పేర్కొన్నారు. హైదరాబాద్ సింగరేణి భవన్ లో బుధవారం జరిగిన జయశంకర్ సార్ జయంతి వేడుకలో ఆయన ముఖ్యఅతిథిగా మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జనరల్ మేనేజర్ ఓ ఎస్.డి.ఎం సుభాని మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర అస్థిత్వాన్ని, సంస్కృతిని,రాష్ట్రసాధన ఆవశ్యకతను జయశంకర్ ఎంతో అవగాహనతో విపులంగా వివరిస్తూ ఉండేవారని, ఆయన ఇచ్చిన స్ఫూర్తితోనే తెలంగాణ ఉద్యమం సాగిందని, ప్రత్యేక తెలంగాణను సాధించుకోవడమూ జరిగిందన్నారు. ముందుగా జయశంకర్ సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి అందరూ ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో సింగరేణి హైదరాబాద్ కార్యాలయంలోని వివిధ విభాగాల అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

# సింగరేణి సేవాసమితి ద్వారా ఇచ్చే శిక్షణా కోర్సుల నిర్వహణపై సమీక్ష సమావేశము

కొత్తగూడెం, ఆగస్టు 6 - ప్రభాతవార్త:

సింగరేణి ప్రధాన కార్యాలయములో బుధవారము సాయంత్రం సింగరేణి సేవాసమితి కార్పొరేట్ అద్వర్యంలోని సింగరేణి సేవా సేవా కొ ఆర్డినేటర్స్‌తో 2025-26 ఆర్థిక సంవత్సరానికి సింగరేణి సేవా సమితి ద్వారా నిర్వహించబోయే కోర్సుల గురించి డిజిఎం(పర్సనల్) కేసా నారాయణ రావు సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డిజిఎం(పర్సనల్) కేసా నారాయణ మాట్లాడుతూ... 2025-26 ఆర్థిక సంవత్సరానికి గాను కార్పొరేట్ సేవా సమితి ద్వారా సింగరేణి పరిసర ప్రాంతాల నిరుద్యోగ యువతీ, యువకులకు సింగరేణి సేవాసమితి ద్వారా శిక్షణ ఇచ్చే కోర్సుల వివరాలను గురించి చర్చించారు. ఆసక్తి గల నిరుద్యోగ మహిళలకు ప్రీ ప్రైమరీ టీచర్ కోచింగ్, మల్టీ మీడియా, జ్యూట్ బ్యాగ్, పేపర్ క్యారీ బ్యాగ్ మరియు ఫోటో షాప్ కోర్సుల ను ఎంపిక చేసుకొని వాటిని నేర్చుకొనుటకు ఆసక్తి గల అభ్యర్థులను ఎంపిక చేయాలని అన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోని నేర్చుకున్న వృత్తులలో నైపుణ్యత అందుపుచ్చుకొని స్వయం ఉపాది పొందాలని అన్నారు. ఈ కార్యక్రమములో బి.శివ కేశవ రావు, ముకుంద సత్యనారాయణ, మేనేజ్మెంట్ ట్రైనీ(పర్సనల్) కే.ఉదయ్ కుమార్, సేవా కొఆర్డినేటర్ ఇజాజ్ షరీఫ్, సేవ కొఆర్డినేటర్స్ కే.మునీల, కె.సుజాత, ఎం.హిమ బిందు,బి. దీప, అరుణ, బి. మాధవి స్వర్ణ లత, కె. మీనాక్షి పాల్గొన్నారు.



## చాతకొండ బెటాలియన్‌లో జయశంకర్ జయంతి

**లక్ష్మీదేవిపల్లి, ఆగస్టు 6 – ప్రభాతవార్త:**



మండలంలోని 6వ బెటాలియన్ చాతకొండలో బుధవారం బెటాలియన్ కమాండెంట్ డి.శివ ప్రసాద్ రెడ్డి ఆద్వర్యంలో ప్రొఫెసర్ ఆచార్య కొత్తపల్లి జయశంకర్ 91వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కమాండెంట్ మాట్లాడుతూ... జయశంకర్ తన రచనల ద్వారా, ఉద్యమాల ద్వారా తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించడానికి ఎంతగానో కృషి చేశారు అని , అందుకే జయశంకర్‌ని తెలంగాణ జాతిపిత, తెలంగాణ సిద్ధాంత కర్తగా పిలుస్తారు అని తెలియచేశారు. ఈ కార్యక్రమానికి అదనపు కమాండెంట్ బి.వెంకటేశ్వర రెడ్డి, అసిస్టెంట్ కమాండెంట్ డి.శ్రీనివాసరావు, ఆర్ఐలు, ఆర్ఎస్ఐ లు, బెటాలియన్ సిబ్బంది అందరూ పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది.




## స్వరాష్ట్ర సాధన కోసం రాజీలేని పోరాటం చేసిన గొప్ప ధీశాలి ప్రొఫెసర్ జయశంకర్

**పాల్వంచ టౌన్, ఆగస్టు 6 – ప్రభాతవార్త:**



తెలంగాణ ఉద్యమ కారుల ఆధ్వర్యంలో ఘనంగా జయంతి. స్వరాష్ట్ర సాధన కోసం రాజీలేని పోరాటం చేసిన గొప్ప ధీశాలి ప్రొఫెసర్ జయశంకర్ సార్ అని ఉద్యమకారులు కొనియాడారు. తెలంగాణా జాతిపిత, తెలంగాణ సిద్దాంత కర్త ఆచార్య కొత్తపల్లి జయశంకర్ సార్ 91 వ జయంతి వేడుకలు పాల్వంచ ఉద్యమకారుల ఆధ్వర్యంలో బుధవారం బుడగం నాగేశ్వరరావు అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు.ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాలలతో నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ... తెలంగాణ ఏర్పాటే ఆయన జీవిత లక్ష్యం గా ముందుకు సాగారని, తెలంగాణ అస్తిత్వం కోసం జీవితకాలం పని చేసారని గుర్తు చేసుకున్నారు.ఈయన మొట్టమొదట 1952 లోనే ప్రత్యేక తెలంగాణా కోసం పోరాటం చేసారని,నదిజలాల వాటాల పంపిణీలో తెలంగాణ కు జరుగుతున్న అన్యాయం కోసం తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర రావాలని కోరుకున్నారని అన్నారు.జయశంకర్ సార్ గొప్ప విద్యావేత్తని, కాకతీయ విశ్వవిద్యాలయం నకు వైస్ ఛాన్సలర్ గా విధులు నిర్వహించారని తెలిపారు. ఆయన ఆశయాలు సాధించినపుడే మనం ఆయనకు ఇచ్చే గొప్ప నివాళి అని అన్నారు.జయశంకర్ సార్ జయంతి,వర్ధంతులను ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని, ఆయన జీవిత చరిత్రను,త్యాగాలను పాఠ్యాంశాల్లో చేర్చాలని డిమాండ్ చేసారు.ఉద్యమకారులకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చాలని కోరారు. ఈ కార్యక్రమంలో రషీద్, బరగడి దేవదానం, నబీ సాహెబ్, రవూఫ్, శ్రీపాద సత్యనారాయణ, శనగ వెంకటేశ్వర్లు, యస్.డీ.టీ హుస్సేన్, కుడికాల ఆంజనేయులు, గొడ్ల మోహన్ రావు,ఉబ్బన శ్రీను, వీరభద్రం, బాషా,బాబా తదితరులు పాల్గొన్నారు.

# కమ్యూనిస్టు పోరాట యోధుడు అయోధ్య మతి

- సూర్యాపేట హైవేలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి
- నివాళులర్పించిన సీపీఐ రాష్ట్ర జిల్లా నేతలు
- అయోధ్య మృతి ప్రజా ఉద్యమాలకు తీరని లోటు
- సీపీఐ జిల్లా కార్యదర్శి సాబీర్‌పాషా



**కొత్తగూడెం, ఆగస్టు 6 – ప్రభాతవార్త:**

భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) తెలంగాణ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, ఉమ్మడి ఖమ్మం జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ బి.అయోధ్య బుధవారం తెల్లవారుజామున సూర్యాపేటలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. హైదరాబాదులో వైద్యం చేయించుకొని గురువారం జరగనున్న రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో పాల్గొనేందుకు వెళుతుండగా ప్రమాదానికి గురై అయన మృతిచెందారు, డ్రైవర్ రమేషుకు తీవ్రగాయాలయ్యాయి. సూర్యాపేట ప్రభుత్వ ఆస్పత్రిలో పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సిపిఐ కార్యాలయం శేషగిరిభవన్‌కు పార్టీ శ్రేణుల సందర్శనార్థం తరలించారు. సిపిఐ, ప్రజా సంఘాలు, వివిధ రాజకీయపక్షాల నాయకులు అయోధ్య మృతదేహంపై పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం జరిగిన సంతాప సభలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా మాట్లాడుతూ... ఉమ్మడి ఖమ్మం జిల్లా రాజకీయాల్లో కమ్యూనిస్టు నేతగా ప్రత్యేక స్థానం సంపాదించుకున్నాడని, జిల్లా రాజకీయాలను శాశించే స్థాయికి కమ్యూనిస్టు పార్టీని తీసుకెళ్లాడన్నారు. మణుగూరు ప్రాంతంలో ఎన్నో ఆటుపోట్లను ఎదుర్కొని కమ్యూనిస్టు పార్టీని నిలిబెట్టి, కార్యకర్తలకు అండగా నిలిచారన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా పరిషత్ వైస్ చైర్మన్గా, ప్రజాప్రతినిధిగా పనిచేసి ప్రజలకు యెనలేని సేవలందించారన్నారు. ప్రజా పోరాటాలకు, భూపోరాటాలకు అయోధ్య నాయకత్వం వహించారన్నారు. భద్రాద్రి జిల్లా కమ్యూనిస్టు పార్టీ ఒక బలమైన నాయకున్ని కోల్పోయిందని, అయోధ్య మృతి ప్రజా ఉద్యమాలకు, కమ్యూనిస్టు పార్టీకి తీరని లోటని, అయన ఆశయాలకు పునరంకితం కావాలని పిలుపునిచ్చారు. అనంతరం కొత్తగూడెం పట్టణ పురవీధులమీదుగా భారీ ఊరేగింపుతో వీడ్కోలు పలికారు. నివాళిలర్పించిన వారిలో సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు, రాష్ట్ర నాయకులు అన్నవరపు కనకయ్య, మైనార్టీ సంఘాల రాష్ట్ర నాయకులు నయీమ్ ఖురేషి, మాస్ లైన్ జిల్లా కార్యదర్శి ముద్ద బిక్షం, కాంగ్రెస్ నాయకులు, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ముత్యాల విశ్వనాథం, చంద్రగిరి శ్రీనివాసరావు, సలిగంటి శ్రీనివాస్, కంచర్ల జమలయ్య, వీసంశెట్టి పూర్ణచందర్ రావు, భూక్యా దస్రు, వాసిరెడ్డి మురళి, యు.రాహుల్, ఎస్ కె ఫహీమ్, జిల్లా సమితి సభ్యులు దమ్మాలపాటి శేషయ్య, జి వీరాస్వామి, మునిగడప వెంకటేశ్వరరావు, గెద్దాడు నగేష్, భూక్యా శ్రీనివాస్, కోమారి హన్మంతరావు, జక్కుల రాములు, పద్మ, ధనలక్ష్మి, దార శ్రీను, అబిద్, తదితరులు పాల్గొన్నారు.

## ఆదివాసి దినోత్సవం విజయవంతంగా నిర్వహించాలి: నాయకులు పిలుపు

- ఐక్యతతోనే ఆదివాసీల హక్కుల పరిరక్షణ

**అన్నపురెడ్డిపల్లి, ఆగస్టు 06(ప్రభాతవార్త):**



ఆదివాసీల ఐక్యతతో ప్రపంచ ఆదివాసి దినోత్సవాన్ని అత్యంత వైభవోపేతంగా నిర్వహించాలని.నాయకుడు మడివి నాగేంద్రబాబు పిలుపునిచ్చారు.అన్నపురెడ్డిపల్లి మండలంలోని గిరిజన నాయకులు మండల కేంద్రంలో బుధవారం సమావేశంమాయ్యరు.సమావేశంలో వారు మాట్లాడుతూ ఆదివాసీల సమస్యపై అధ్యయనం చేసిన ఐక్యరాజ్యసమితి.ఆగస్టు 9న ప్రపంచ ఆదివాసి దినోత్సవాన్ని జరుపుకోవాలని.ప్రకటించిన విషయం ఆదివాసీ సమాజానికి విధితమే అని పేర్కొన్నారు.అన్నపురెడ్డిపల్లి మండల కేంద్రంలో నిర్వహించబోయే ఆదివాసి దినోత్సవానికి అన్నపురెడ్డిపల్లి మండలంలోని గిరిజన గూడెల్లోని గిరిజన పెద్దలు,నాయకులు,యువతి యువకులు,విద్యార్థిని విద్యార్థులు పాల్గొని.ఆదివాసి నినాదాలతో గళం వినిపించాలని.ఐక్యతకు కృషి చేయాలన్నారు.ఆదివాసీల హక్కులు,సంస్కృతి సాంప్రదాయాలు,వనరుల పరిరక్షణకు నాయకులందరూ ఏకతాటిపైకి వచ్చి ఆదివాసీ దినోత్సవ ప్రాముఖ్యతను చాటలన్నారు.ఆగస్టు 9న ఆదివాసీలు పెద్ద ఎత్తున పాల్గొని.ప్రతి ఆదివాసి గూడెల్లో ఉదయం ఏడు గంటలకు,గ్రామపంచాయతీ కార్యాలయాల్లో ఎనిమిది గంటలకు,మండల కేంద్రంలో తోమ్మిది గంటలకు ఆదివాసి జెండాలను ఎగరవేసి ఆదివాసి దినోత్సవాన్ని విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో కుంజా వెంకట్ దోర, సవలం కృష్ణా,కొండ్రు రత్నంబాబు,చింతం నరసింహారావు,వూకే రామకృష్ణ,సున్నం జయరాజు,మడివి రాజు,తాటి నాగరాజు,జవ్వాజి భద్రం,సున్నం మురళీ,మడివి బొజ్జి తదితరులు పాల్గొన్నారు.

## తల్లిపాలే బిడ్డకు శ్రీరామరక్ష...

- అంగన్వాడి టీచర్ బానోతు జ్యోతి

**లక్ష్మీదేవిపల్లి, ఆగస్టు 6 – ప్రభాతవార్త:**

పిల్లలకు సంపూర్ణ ఆరోగ్యానికి దోహద పడింది తల్లిపాలు అని రెండేళ్ల వరకు కచ్చితంగా తల్లిపాలే పట్టించాలని అంగన్వాడీ టీచర్ బానోతు జ్యోతి అన్నారు. తల్లిపాల వారోత్సవాల సందర్భంగా మండలంలోని గంగమ్మ కాలనీలో బుధవారం ర్యాలీ చేపట్టారు .అనంతరం బాలింత స్త్రీల ఇంటిని సందర్శించి అప్పుడే పుట్టిన బిడ్డలకు గంటలోపే తల్లిపాలు పట్టించాలని తల్లిపై బాధ్యత ఉందన్నారు తల్లిపాలలో ఉన్న పోషకాలు పిల్లలకు వాటి వల్ల పెరిగే రోగనిరోధక శక్తి ప్రయోజనాలను ఉపాధ్యాయురాలు బానోతు జ్యోతి వివరించారు . గర్భిణీలు బాలింతలకు అంగన్వాడి కేంద్రం అండగా ఉంటుందని పుట్టింటి బిడ్డ సంక్షేమం కోసం తల్లి ప్రాముఖ్యతను కల్పించు ఈ వారోత్సవాలను ప్రతి గర్భిణీ గుర్తించుకోవాలని అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ జ్యోతి, ఏ ఎల్ ఎం సి కమిటీ సభ్యులు గర్భి స్త్రీలు బాలింతలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.




## 108 అత్యవసర సేవలను తనిఖీ చేసిన డీఎంహెచ్‌వో

**కొత్తగూడెం టౌన్, ఆగస్టు 6 – ప్రభాతవార్త:**



తెలంగాణ ఆరోగ్య, కుటుంబ సంక్షేమ కమిషనర్ సూచనల మేరకు జిల్లా వైద్య మరియు ఆరోగ్య అధికారి డాక్టర్ ఎస్. జయలక్ష్మి తన బృందంతో కలిసి బుధవారం తనిఖీ చేశారు. జిల్లాలోని 108 అత్యవసర సేవా వాహనాలను తనిఖీలు నిర్వహించారు.అన్ని 108 వాహనాలలో అందుబాటులో ఉన్న వైద్య పరికరాల స్థితి, కార్యాచరణను అంచనా వేయడం ఈ తనిఖీ ఉద్దేశ్యం అన్నారు. జిల్లాలో 108 సేవ కింద మొత్తం 28 అంబులెన్స్‌లు పనిచేస్తున్నాయి.తనిఖీ బృందంలో డాక్టర్ పుల్లా రెడ్డి, డాక్టర్ తేజశ్రీ, డాక్టర్ షుకుర్త, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ ఎండీ ఫైజ్‌మోహియుద్దీన్, డిప్యూటీ డీఎంహెచ్‌వోలు ఉన్నారు.

## ట్రోఫీకి రమేష్ స్కై స్కూల్ విద్యార్థులు

**పెనుబల్లి, ఆగస్ట్ 06, ప్రభాతవార్త:** ప్రభుత్వ పాఠశాలల్లో క్రీడలను ప్రోత్సహించేందుకు ప్రభుత్వ నిర్వహిస్తున్న రాజీవ్ గాంధీ మెమోరియల్ అండర్ 14 పోటీల్లో పెనుబల్లి రమేష్ స్కై స్కూల్ 15 మంది విద్యార్థులు క్రికెట్ పోటీల్లో పాల్గొనేందుకు బుధవారం కొత్తగూడెం వెళ్లారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కే రమేష్ బాబు, కరెస్పాండెంట్ కే లలిత, భవాని, టీం కోచ్ మారుతి, శ్రీను పాల్గొన్నారు.



## ప్రభుత్వ కళాశాలలో సైబర్ నేరాలపై అవగాహనాన సదస్సు

బోనకల్, ప్రభాతవార్త :

ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బుధవారం నాడు స్థానిక పోలీస్ డిపార్ట్ మెంట్ మరియు కళాశాల ఎన్. ఎస్. ఎస్. యూనిట్ ఆధ్వర్యం లో సైబర్ నేరాల పై అవగాహనా సదస్సు ను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ నళినిశ్రీ అధ్యక్షత వహించగా, ముఖ్య అతిధిగా ఎస్సై పొదిల వెంకన్న హాజరయ్యారు. ఆయన కళాశాల విద్యార్థుల ను ఉద్దేశించి ఆయనమాట్లాడుతూ సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని , ఎవరైనా తాము సైబర్ నేరానికి గురి అయ్యామని గ్రహించిన వెంటనే 1930 కు కాల్ చేయాలని సూచించారు. అదేవిధంగా యువత మత్తు పదార్థాల కు, ఇతర వ్యసనాలకు దూరంగా ఉండాలని, ఈవ్ టీజింగ్ కు పాల్పడద్దని హెచ్చరించారు. క్రమశిక్షణ తో




మెలగటం, తల్లిదండ్రులను, గురువులను గౌరవించటం , లక్ష్యాన్ని నిర్దేశించుకొని దానిని సాధించడం విద్యార్థుల కర్తవ్యం అని సూచించారు. ఈ కార్యక్రమం లో కళాశాల సీనియర్ అధ్యాపకులు జోనాథన్ బాబు, ఎన్ఎస్ఎస్ యూనిట్ ప్రోగ్రామ్ ఆఫీసర్ తిరుపతిరావు, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది,విద్యార్థులు, మండల పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## తెలంగాణ ఉద్యమ స్ఫూర్తి జయశంకర్: లింగాల

బోనకల్, ప్రభాతవార్త :

మండల కేంద్రంలో తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొ. కొత్తపల్లి జయశంకర్ జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించిన బిఆర్ఎస్ మధిర నియోజకవర్గ ఇన్చార్జ్,మాజీ జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..తెలంగాణ భావజాలవ్యాప్తికే తన జీవితాన్ని ధారబోసిన మహనీయుడు ప్రొఫెసర్ జయశంకర్ అని కొనియాడారు.తెలంగాణ మలిదశ ఉద్యమ రథసారథి కేసీఆర్కి అనునిత్యం అండగా ఉంటూ.. తెలంగాణ రాష్ట్ర ఆకాంక్షను సాకారం చేసేందుకు కడదాక పోరాడిన ఉద్యమకారుడు ప్రొఫెసర్ జయశంకర్ గారు అని కమల్ రాజు అన్నారు. రాష్ట్ర ప్రయోజనాలకు



విఘాతం కలుగుతున్న నేటి తరుణంలో.. తెలంగాణ ఆత్మగౌరవాన్ని కాపాడటానికి జయశంకర్ ఉద్యమ స్ఫూర్తిని, సిద్ధాంతాలను భావితరాలకు అందించాల్సిన ఆవశ్యకత ఇప్పుడు ఎంతగానో ఉంది అని కమల్ రాజు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## బోనకల్ ప్రభుత్వ కళాశాలలో ఘనంగా జయశంకర్ జయంతి వేడుకలు

బోనకల్, ప్రభాతవార్త :

ప్రభుత్వ జూనియర్ కళాశాల లో బుధవారం నాడు కళాశాల ఎన్ ఎస్ ఎస్ యూనిట్ ఆధ్వర్యం లో బుధవారం ఆచార్య జయశంకర్ జయంతి ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ నళినిశ్రీ అధ్యక్షత వహించారు. ఆచార్య జయశంకర్ చిత్రపటానికి పూలమాలలతో అలంకరించి నివాళులు అర్పించారు.ప్రిన్సిపాల్ నళినిశ్రీ మాట్లాడుతూ తెలంగాణ సిద్ధాంత కర్త జయశంకర్ ను తెలంగాణ ప్రజలు ఎల్లప్పుడూ గుర్తుంచుకుంటారన్నారు. కళాశాల ఎన్ ఎస్ ఎస్ యూనిట్ ప్రోగ్రాం ఆఫీసర్ ,చరిత్ర అధ్యాపకులు అంతోటి తిరుపతిరావు విద్యార్థులకు



జయశంకర్ యొక్క చరిత్ర ను ,ఆయన ఔన్నత్యాన్ని వివరించారు. ఈ కార్యక్రమం లో కళాశాల సీనియర్ అధ్యాపకులు జోనాథన్ బాబు, ఎన్ ఎస్ ఎస్ యూనిట్ ప్రోగ్రామ్ ఆఫీసర్ అంతోటి తిరుపతిరావు, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, కళాశాల విద్యార్థులుపాల్గొన్నారు.

## స్థానిక సంస్థ ఎన్నికల్లో తెదేపా పోటీ చేస్తుంది...

- కలిసొచ్చే పార్టీలతో పొత్తు పెట్టుకుని ముందుకు పోవాలి
- ఇంటింటికి తెదేప నినాదాన్ని ప్రజల్లో తీసుకెళ్లాలి
- తెదేపా అభ్యర్థులు గెలిపే లక్ష్యంగా ప్రతి ఒక్కరు పని చేయాలి

చింతకాని ప్రభాతవార్త ఆగస్టు 6 :

వచ్చే స్థానిక సంస్థ ఎన్నికల్లో తెదేపా పోటీ చేస్తుందని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఖమ్మం పార్లమెంట్ టిడిపి అడహక్కు కమిటీ కన్వీనర్ వాసిరెడ్డి రామనాథం తెలిపారు మండల కేంద్రం లో తెలుగుదేశం పార్టీ విస్తృతస్థాయి సమావేశం బుధవారం ఆ పార్టీ కార్యాలయంలో మధ్యాహ్నం మండల పార్టీ అధ్యక్షులు తేలుకుంట్ల శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగినది ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా హాజరైన రామనాథం మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో చింతకాని మండలంలో తెలుగుదేశం పార్టీ కీలక భూమిక పోషించాలని గ్రామాల్లో టిడిపి జడ్పిటిసి ఎంపిటిసి పంచాయతీ ఎన్నికల్లో పార్టీని బలోపేతం చేసి మండలంలో పోటీ చేసే స్థానాల్లో గెలిపించుకోవాలని పార్టీ బలోపేతం కోసం కృషి చేయాలని ఆయన



తెలిపారు అలాగే ఇందిరమ్మ గృహాల కేటాయింపులు అర్హులైన టిడిపి లబ్దిదారులకు న్యాయం చేయాలని రాబోయే రోజుల్లో తెలంగాణలో రాజకీయ సమీకరణాలు మారుతున్నాయని తెలంగాణలో తెలుగుదేశం పార్టీకి పూర్వ వైభవం వస్తుందని ఆయన తెలిపారు స్థానిక ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ సత్తా చాటుతుందని వారు అన్నారు అలాగే మాజీ తెలుగు రైతు జిల్లా అధ్యక్షులు మందరపు సుధాకర్ మాట్లాడుతూ బనకచర్ల ప్రాజెక్టు విషయంలో పూర్తి సమాచారం కార్యకర్తలకు వివరించారు ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు తేలుకుంట శ్రీనివాసరావు ఉపాధ్యక్షులు నన్నక రామారావు కోశాధికారి మల్లెల సత్యనారాయణ సీనియర్ నాయకులు గోపాలరావు పెంట్యాల రామారావు మాజీ మండల అధ్యక్షులు నున్న తాజుద్దీన్ మల్లెల వెంకటేశ్వర్లుకూచిపూడి సతీష్ ఎస్కే జోహార్ ఎస్ కే అమీన్ ఎస్కే పాషా బోనకల్ మండల నాయకులు మరీద్ బరకయ్య మైనే నీ రవికుమార్ అన్ని గ్రామ శాఖల అధ్యక్ష కార్యదర్శులు పార్టీ ముఖ్యులు సీనియర్ నాయకులు అభిమానులు అనుబంధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## సోషల్ మీడియా లింకులను ఓపెన్ చేయవద్దు

- సైబర్ నేరాలపై అవగాహన సదస్సులో ఎస్సై కిషోర్ కుమార్

మధిర ఆగస్టు 6 ప్రభాతవార్త :

సోషల్ మీడియా ప్లాట్ ఫామ్ లో వచ్చే లింకులను ఓపెన్ చేసే ముందు ఆలోచించాలని మధిర పట్టణ ఎస్సై కిషోర్ కోరారు. బుధవారం మధిర మున్సిపాలిటీ పరిధిలోని శ్రీనిధి కళాశాలలో సైబర్ నేరాలపై మధిర టౌన్ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమం లో పాల్గొన్న టౌన్ ఎస్సై కిషోర్ కుమార్ మాట్లాడుతూ సైబర్ నేరాలపై ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలని విద్యార్థులు వారి తల్లిదండ్రులకు ప్రజలకు సైబర్ నేరాలపై అవగాహన కల్పించాలని సూచించారు. సోషల్ మీడియా వాట్సప్ ఫేస్బుక్ లో వచ్చే అనవసరమైన లింకులపై క్లిక్ చేయొద్దని అటువంటి లింకుల కు వచ్చినప్పుడు చాలా



జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ప్రత్యేకించి సోషల్ మీడియా లో అనవసరమైన ప్రకటనలతో సైబర్ నేరగాళ్లు లింకులు పంపి అనేక నేరాలకు పాల్పడుతున్నట్లు వీటిపై అవగాహన కలిగి ప్రతి ఒక్కరు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టౌన్ సిబ్బంది పోలీస్ సిబ్బందితో పాటు విద్యార్థులు, కళాశాల అధ్యాపక బృందం పాల్గొన్నారు.




## అవినీతికి కంచుకోట కాంగ్రెస్

- అవినీతిపై కట్టిన కోట బిఆర్ఎస్
- బిజెపికి మద్దతు తెలపండి: శ్రీధర్ రెడ్డి

ఎర్రుపాలెం, ప్రభాతవార్త, ఆగస్టు 6 :



అవినీతికి కంచుకోట కాంగ్రెస్ పార్టీ అని,అవినీతిపై కట్టిన కోట బీఆర్ఎస్ పార్టీ అని ఈ పార్టీల నుండి తెలంగాణను రక్షించుకోవాలంటే బీజేపీకి మద్దతు తెలపాలని రాష్ట్ర కిసాన్ మోర్చా అధ్యక్షులు కొండపల్లి శ్రీధర్ రెడ్డి అన్నారు. భారతీయ జనతా పార్టీ మహా సంపర్క అభియాన్, ఇంటింటికి భాజపా కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మండలంలోని రేమిడిచర్ల గ్రామంలో మండల,జిల్లా బిజెపి నాయకులతో కలిసి బుధవారం ప్రారంభించారు.11 సంవత్సరాల బిజెపి పాలనలో భారతదేశ అభివృద్ధికి తీసుకున్న చర్యలను వివరించారు. ఈ సందర్భంగా విలేకరులతో ఆయన మాట్లాడుతూ గత అసెంబ్లీ ఎన్నికలలో మార్పు పేరుతో తెలంగాణ ప్రజలను తెలంగాణ ప్రజలను దారుణంగా మోసం చేసిందని, 10 సంవత్సరాల టిఆర్ఎస్ అరాచక పాలనకు కొనసాగింపుగా కాంగ్రెస్ ప్రభుత్వం ఉందన్నారు. నెరవేర్చని హామీలు, అవినీతి విధానాలు, అసమర్థత పాలన, అస్తవ్యస్త ఆర్థిక విధానాలు, పేదలు అణగారిన వర్గాల పట్ల నిర్లక్ష్యం తెలంగాణలో కొనసాగుతుందని పెంక నుండి పొయ్యిలోకి తెలంగాణ పరిస్థితి ఉందని శ్రీధర్ రెడ్డి అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ పాలన ఢిల్లీ కనుసనలలో సాగుతూ గ్రామీణ అభివృద్ధిని గాలికి వదిలేసారని విమర్శించారు. స్థానిక సంస్థలను టిఆర్ఎస్ నిర్వీర్యం చేసిందని,ధరణి పేరుతో భూకబ్జాలు చేసిందన్నారు. హైడ్రా పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం దందాలు చేస్తుందన్నారు. స్థానిక సంస్థలకు ఎన్నికలు జరగకుండా రాజ్యాంగ స్ఫూర్తిని కాంగ్రెస్ ప్రభుత్వం కాల రాసిందని అన్నారు. తమ పదవీకాలంలో సొంతంగా ఖర్చులు చేసిన సర్పంచులు పెండింగ్ బిల్లులు కోసం నిరీక్షిస్తున్నారని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్లలో కాంగ్రెస్ నాయకుల అనుచరులకే పెద్ద పీట వేశారన్నారు. మహిళలకు 2500 ఆర్థిక ఉచిత స్కూటీలు, కళ్యాణ లక్ష్మి పథకంలో తులం బంగారం కోసం ఆడబిడ్డలు ఎదురుచూస్తున్నారన్నారు. వికసిత గ్రామాల్లో వెలుగులు బిజెపి నింపిందని సన్న బియ్యం ఉచితంగా ఇచ్చి 1.9 కోట్ల మంది లబ్దిదారుల ఆకలి తీర్చిందన్నారు. అన్నదాతకు అండగా పెట్టుబడి సాయం అందించామని యువత భవిష్యత్తు కోసం ముద్ర యోజన ద్వారా రుణాలు అందించామని ఆడబిడ్డకు ఉజ్వల యోజనతో గ్యాస్ సిలిండర్ల పంపిణీ, తెలంగాణ రాష్ట్ర ఆర్థిక ప్రగతికి ఊతమిస్తూ రైల్వే కోచ్ ఫ్యాక్టరీ,కాకతీయ టెక్స్ టైల్ ఏర్పాటుకు ముందుకు వచ్చినట్లు తెలిపారు. త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికలతో పాటుగా అన్ని ఎన్నికలలో బిజెపిని ఆదరించాలన్నారు. అన్ని ఎన్నికల్లో బిజెపి పార్టీ పోటీ చేసి తెలంగాణలో పార్టీ సత్తా నిరూపిస్తుందన్నారు. బిజెపి పార్టీ బలపర్చిన అభ్యర్థులను గెలిపించి మీ గ్రామాల అభివృద్ధికి తోడ్పాటు అందించాలని శ్రీధర్ రెడ్డి కోరారు.ఈ కార్యక్రమంలో కిసాన్ సెల్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నూతక్కి నరసింహారావు, మండల పార్టీ అధ్యక్షుడు కొమ్మినేని కృష్ణారావు, అనుమోలు సురేష్, మండల కార్యదర్శి కత్తి రవి,ఉపాధ్యక్షులు రావిరాల అచ్చారావు, కాలసాని రాంబాబు, కృష్ణారెడ్డి, బూత్ అధ్యక్షులు ధర్మారావు, కృష్ణ కాంత్, మురళి, నాగేశ్వరరావు,అనిల్, పాపట్ల రమేష్, సాంబశివరావు పాల్గొన్నారు.



# 'శ్రీచైతన్య' సీజ్...

- అనుమతులు లేవని రంగంలోకి దిగిన అధికారులు
- ఆందోళనలో విద్యార్థులు, తల్లిదండ్రులు
- ఇతర పాఠశాలలకు విద్యార్థులను వాహనాల్లో తరలింపు



పాఠశాలను సీజ్ చేస్తున్న అధికారులు

**కొత్తగూడెం ఎడ్యుకేషన్, ఆగస్టు 6 – ప్రభాతవార్త:** మూడేళ్లగా అనుమతులు లేకుండా పాఠశాల నిర్వహిస్తున్నా కానీ యాక్షన్ తీసుకోవడంలో వెనకడుగు వేయడం... సడన్‌గా ఇప్పుడు రంగంలోకి దిగడం... ఏకంగా పాఠశాలను సీజ్ చేయడం... మూడేళ్లగా చర్యలు తీసుకునేందుకు అధికారులు ఎందుకు సాహసించలేదంటూ ప్రజలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. అయితే భద్రాద్రి కొత్తగూడెం జిల్లా విద్యాశాఖఅధికారిగా విధులు నిర్వహిస్తూ ఎంవీ చారీ గత నెల 31వ తేదీన పదవీ విరమణ చేశారు. అయితే తన రిటైర్మెంట్‌కు ముందు డీఈవో చర్యలపై పలువురు పలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. అనుమతులు లేవని అధికారులు నోటీసులు ఇచ్చినా కానీ సదరు యాజమాన్యం దర్జాగా పాఠశాలను నిర్వహించుకుంటూ ఎవరు వచ్చి అడిగినా, విద్యార్థి సంఘాలు ఆందోళనలు చేసినా సరే తమ వద్ద అన్ని రకాల అనుమతులు ఉన్నాయంటూ బుకాయించి విద్యార్థుల అడ్మీసన్లు చేయించుకొని వేలకువేలు ఫీజులు గుంజుకున్న యాజమాన్యం ఇప్పుడు సమాధానం చెప్పాలంటూ తల్లిదండ్రులు ప్రశ్నిస్తున్నారు. జిల్లా కేంద్రం సమీపంలోని నందాతండాలో ఉన్న శ్రీచైతన్య స్కూల్ సీజ్ చేసిన విషయం ఇప్పుడు జిల్లా వ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది.

అక్రమంగా నిర్వహిస్తున్న శ్రీచైతన్య పాఠశాలను ఎట్టకేలకు విద్యాశాఖ అధికారులు సీజ్ చేశారు. గత మూడేళ్లగా కొత్తగూడెం జిల్లా చుంచుపల్లి మండలం నందాతండాలో ఎటువంటి అనుమతులు లేకుండా పాఠశాలను నిర్వహిస్తున్నప్పటికీ పట్టించుకోని విద్యాశాఖ అధికారులు బుధవారం సీజ్ చేశారు. ఆ క్యాంపస్‌లో చదువుకుంటున్న విద్యార్థులను ఇతర శ్రీచైతన్య బ్రాంచీలకు వాహనాల్లో తరలించారు. దీంతో విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళనకు గురయ్యారు. ఇదేం పద్ధతని విద్యార్థుల తల్లిదండ్రులు సిబ్బందిని నిలదీశారు.

**– ఆందోళనలో తల్లిదండ్రులు...**

గత మూడేళ్లగా పాఠశాలకు అనుమతులు లేవని తెలిసినా కానీ యాజమాన్యం ఎలాంటి అనుమతులు లేకుండా తమకు ఉన్న వేరే బ్రాంచీలకు సంబంధించిన అనుమతులను చూపిస్తూ తల్లిదండ్రులను ఘోరంగా మోసం చేశారని, ఈ ఏడాది విద్యాసంవత్సరం ప్రారంభమై రెండు నెలలు పూర్తి కావస్తుందని, ఇప్పుడు సడన్‌గా పాఠశాలను సీజ్ చేస్తే మా పిల్లల భవిష్యత్తు ఏమవుతుందని తల్లిదండ్రులు లబోదిబోమంటున్నారు. యాజమాన్యమే తమకు సమాధానం చెప్పాలంటే నిలదీస్తున్నారు. మూడేళ్లగా నోటీసులు అందుతున్నా కానీ యాజమాన్యం ఎందుకు అనుమతులు తీసుకోలేదంటూ నిలదీస్తున్నారు. ఇప్పటికే సగం వరకు ఫీజులు కూడా చెల్లించామని, తమ ఇంటికిదగ్గరలో ఉంటుందనే తమ పిల్లలను శ్రీచైతన్యలో చేర్పించామని, ఇప్పుడు తమ పిల్లలను వారి వేరే బ్రాంచికి తీసుకెళ్తే దూరాభారం అవుతుందని, ఇలా జరుగుతుందని ముందే తెలిస్తే వేరే పాఠశాలలో చేర్పించే వారమని చెప్తున్నారు. తమ పిల్లలను చేర్పించేంత వరకు విడిచిపెట్టలేదని, గతంలో ఈ పాఠశాలలో విద్యార్థి సంఘాలు వచ్చి ఆందోళనలు చేయడం, అనుమతులు లేవని వార్తలు వస్తుంటే యాజమాన్యాన్ని నిలదీయగా ఇదంతా కావాలనే కొంతమంది చేస్తున్నారని, తమ వద్ద అన్ని రకాల అనుమతులు ఉన్నాయని నమ్మ బలికారని, ఇప్పుడు ఎందుకు ఆ అనుమతులు చూపించడం లేదంటూ తల్లిదండ్రులు ప్రశ్నిస్తున్నారు.



విద్యార్థులను వేరే పాఠశాలకు తరలిస్తున్న దృశ్యం

# మంగపేటలో జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీలు

**ములకలపల్లి, ఆగస్టు 6 ప్రభాతవార్త** :ములకలపల్లి మండలం మంగపేట గ్రామంలో జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్, ట్రైనీ కలెక్టర్ సౌరబ్ శర్మ తో కలిసి బుధవారం విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు. మంగపేట గ్రామంలోని అంగన్వాడి కేంద్రం, ప్రాథమిక పాఠశాల మరియు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా అంగన్వాడి కేంద్రంలో పిల్లలకు మరియు గర్భిణీ స్త్రీలకు అందిస్తున్న పౌష్టికాహారం తదితర సేవల గురించి అంగన్వాడీ టీచర్ను వివరాలు అడిగి తెలుసుకున్నారు. అంగన్వాడీ కేంద్రంలో ఉన్నటువంటి గుడ్లను మరియు ఇతర ఆహార పదార్థం నిల్వలను పరిశీలించారు. సందర్భంగా కలెక్టర్ అంగన్వాడీ టీచర్ ను సి హెచ్ ఆర్ క్రింద పిల్లలకు ఏ విధమైన పౌష్టికాహారం అందిస్తున్నారు? గర్భిణి స్త్రీలకు ఏ విధమైన పౌష్టికాహారం అందిస్తున్నారు అని అడిగి తెలుసుకున్నారు? గర్భిణీలలో రక్తహీనత లేకుండా చూడాలని, వైద్య సిబ్బంది ద్వారా గర్భిణీలకు ఎప్పటికప్పుడు వైద్య పరీక్షలు నిర్వహించాలన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం అంగన్వాడీ కేంద్రాలలో పిల్లలకు పౌష్టికాహారం అందించాలని, గర్భిణీలు, పిల్లలకు వ్యాధినిరోధక టీకాలు ఇప్పించాలన్నారు. అంగన్వాడీ కేంద్రానికి ప్రహరీ గోడ లేకపోవడం వలన కోతులు మరియు పాముల వల్ల ఇబ్బందులకు గురి అవుతున్నామని కలెక్టర్ దృష్టికి అంగన్వాడీ సిబ్బంది తీసుకురాగా, వెంటనే స్పందించిన కలెక్టర్ మట్టి ఇటుకలతో ప్రహరీ గోడ నిర్మాణం చేపట్టే విధంగా వెంటనే చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అనంతరం మంగపేట ప్రాథమిక పాఠశాలలో విద్యార్థుల హాజరు శాతాన్ని పరిశీలించి, విద్యార్థుల పుస్తక పఠనం మరియు చేతిరాతను కలెక్టర్ పరిశీలించారు. మధ్యాహ్న భోజనానికి సిద్ధంగా ఉన్న ఆహార పదార్థాలను కలెక్టర్ మెనూ ప్రకారం ఉన్నాయా లేదా అని పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ పాఠశాలలోని తరగతి గదిలలో జిల్లా కలెక్టర్ విద్యార్థులతో ముఖాముఖి ముచ్చటించారు. విద్యార్థుల విద్యాసామర్థంపై పలు ప్రశ్నలు వేసి బోర్డు పై రాయించి విద్యార్థుల సామర్థ్యాన్ని మరియు వారి యొక్క చేతిరాతను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు అనంతరం విద్యార్థులకు నోట్ పుస్తకాలు మరియు పెన్నులు బహుకరించారు. సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పాఠశాలలోప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థుల ఆరోగ్యం, చదువు అత్యంత ప్రాధాన్యమైనవని అన్నారు. అదేవిధంగా పాఠశాల వసతులు, భోజనం నాణ్యత విషయంలో ఎలాంటి వ్యత్యాసం రావొద్దని ఆదేశించారు. రోజువారి మెనూ పక్కాగా అమలు చేయాలని ఆదేశించారు. పాఠశాల పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని, విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రత పాటించేలా అవగాహన కల్పించాలన్నారు. అదేవిధంగా విద్యార్థులకు అన్ని సౌకర్యాలు కల్పించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ విద్యార్థులు కింద కూర్చొని ఉండటాన్ని గమనించి పాఠశాలకు త్వరలో అవసరమైన బెంచీలు ఏర్పాటు చేస్తామన్నారు. మంగపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యుల హాజరు, ఓపీ, రిజిస్ట్రేషన్ కౌంటర్, ల్యాబ్, ఇన్ పేషంట్ వార్డు, వ్యాక్సినేషన్ రూమ్ తదితర విభాగాలను తనిఖీ చేశారు.



ఔషధ నిల్వలు రిజిస్టర్ను కలెక్టర్ పరిశీలించారు. ఔట్ పేషెంట్ విభాగంలో రోగులకు ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆసుపత్రికి వచ్చే రోగులకు అవసరమైన మందులు అందుబాటులో ఉంచుకోవాలని, ఆస్పత్రి పరిసర ప్రాంతాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఈ పర్యటనలో కలెక్టర్ వెంట తాసిల్దార్ గన్యా, ప్రధానోపాధ్యాయురాలు కోటమ్మ, అంగన్వాడి టీచర్ సుజాత, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# రాష్ట్రంలో చిన్న మధ్యతరహా పరిశ్రమల ఏర్పాటుకు తోడ్పాటు అందించండి

-మధిరలో పారిశ్రామిక పార్కులకు ఆర్థిక సహాయం అందించండి

-కేంద్ర మంత్రి జితేంద్ర మాంజిని కలిసి విజ్ఞప్తి చేసిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

**మధిర ఆగస్టు 6 ప్రభాతవార్త :**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అన్ని నియోజకవర్గాల పరిధిలో ఏర్పాటు చేయనున్న చిన్న మధ్యతరహా పరిశ్రమల ఏర్పాటుకు కేంద్ర ప్రభుత్వం ఆర్థిక సహాయ సహకారాలు అందించాలని కేంద్ర చిన్న మధ్యతరహా పరిశ్రమల శాఖ మంత్రి జితన్ రామ్ మాంజీ నీ డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క కోరారు. బుధవారం ఢిల్లీలో కేంద్ర మంత్రిని రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు, సాంఘీక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్, ఎంపీ మల్లు రవి తో కలిసి మంత్రితో సమావేశం అయ్యారు. సందర్భంగా డిప్యూటీ సీఎం మాట్లాడుతూ, రాష్ట్రంలో మెరుగైన నైపుణ్యత కలిగిన యువతకు ప్రోత్సాహంతో పాటు ఉపాధి అవకాశాలను మెరుగుపరిచే దిశగా ప్రతి నియోజకవర్గంలో చిన్న మధ్యతరహ పరిశ్రమల ఏర్పాటుకు కృషి చేస్తున్నదని తెలిపారు. తద్వారా ఉపాధి అవకాశాలను పెంపొందించడంతోపాటు ఉత్పత్తి ఉత్పాదకతలను పెంచడం ద్వారా పరోక్ష పారిశ్రామికరణ చర్యలకు దోహదపడుతుందని ఇది భవిష్యత్తు దేశ ప్రయోజనాలకు మానవ వనరుల పెంపుకు ప్రయోజనం చేకూరుస్తుందని డిప్యూటీ సీఎం కేంద్రమంత్రికి వివరించారు. ఈ ఎం ఎస్ ఎం ఈ పార్కుల్లో హాస్టళ్లు, కిచెన్లు, టాయిలెట్లు, టెస్టింగ్ సెంటర్లు, ఇతర సాధారణ వసతులు ఉంటాయి. వ్యాపార అభివృద్ధి, ఉత్పత్తి ఆవిష్కరణ, మార్కెట్ వ్యూహం వంటి సేవలు అందుబాటులో ఉంటాయి. మహిళా ప్రాధాన్యత గల సంస్థలకు ప్రోత్సాహంగా స్త్రీనిధి పథకం ద్వారా రుణాల మద్దతు కూడా ఇవ్వనున్నామని కేంద్రమంత్రికి వివరించారు. ఈ పార్కులు, చిన్న స్థాయి పారిశ్రామిక సంస్థలు తమ వ్యాపారాలను ప్రారంభించి, నడిపించేందుకు అవసరమైన మౌలిక సదుపాయాలను కల్పిస్తూ అనుకూలమైన పారిశ్రామిక వాతావరణాన్ని అందించనున్నాయని కేంద్రమంత్రికి తెలిపారు. కాగా ప్రస్తుతం ఎమ్మెస్ ఎం ఇ సి డి పి పథకం కింద తెలంగాణ ప్రభుత్వం ఇప్పటికే 25 ప్రాజెక్టులను కేంద్ర మంత్రిత్వశాఖ సహకారంతో అమలు చేస్తోంది. వీటిలో ఇండస్ట్రియల్ పార్కులు, ఫ్లాటెడ్ ఫ్యాక్టరీ కాంప్లెక్సులు, కామన్ ఫెసిలిటీ సెంటర్లు ఉన్నాయి. ఇవి రాష్ట్రంలో చిన్న మద్దతు రహ పరిశ్రమల వ్యవస్థను బలంగా నిలబెట్టడంలో కీలక పాత్ర పోషిస్తున్నాయనీ వివరించారు. తెలంగాణ రాష్ట్రం మైక్రో, చిన్న మధ్యతరహా పరిశ్రమల రంగ అభివృద్ధిలో ప్రభుత్వం చేపడుతున్న ప్రణాళిక కార్యక్రమాల్లో భాగంగా మధిర నియోజకవర్గ పరిధిలో మధిర మండలంలో యెండపల్లిలో 85 ఎకరాల్లో ఎర్రుపాలెం మండలంలోని రెమిడిచర్ల గ్రామంలో 60 ఎకరాలు కేటాయించి ఎం ఎస్ ఎం ఈ పార్కులను ఏర్పాటు చేయాలని ప్రతిపాదించినట్లు, ఈ పార్కులు అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు రూపొందించినట్లు డిప్యూటీ సీఎం కేంద్ర మంత్రికి వివరించారు. జాతీయ రహదారి 65 (హైదరాబాద్-విజయవాడ కారిడార్)కు సమీపంలో ఉండటంతో, వీటి భౌగోళిక పరిస్థితులు స్థానం వ్యూహాత్మకంగా ఉంది. సమీప పట్టణాలు, రైల్వే నెట్వర్క్‌లు, పోర్టులతో అనుసంధానం ఉందనీ తెలిపారు. ఈ పార్కుల అభివృద్ధి ద్వారా ఆ ప్రాంత యువతకు, ముఖ్యంగా ఎస్సీ వర్గాలకు చెందిన యువతకు పారిశ్రామిక అవకాశాలు అందుబాటులోకి వస్తాయన్నారు. ఈ పార్కుల అభివృద్ధి ద్వారా ప్రత్యక్షంగా 5వేల మందికి పరోక్షంగా మరో 10 వేల మందికి ఉపాధి అవకాశాలు ఉండే అవకాశం ఉందని, డిప్యూటీ సీఎం కేంద్ర మంత్రికి వివరించారు. ఈ పార్కుల అభివృద్ధికి ఆర్థిక సహాయానికి ప్రాజెక్ట్ ప్రతిపాదనలు పంపించేందుకు ముందస్తు అనుమతి ఇవ్వాలని కేంద్రాన్ని రాష్ట్ర ప్రభుత్వం లేఖలలో కోరింది. ఈ క్రమంలో, తెలంగాణ రాష్ట్రం కేంద్ర మంత్రిత్వశాఖ మద్దతుతో ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి ప్రత్యేకంగా చిన్న తరహా మధ్యతరహా పారిశ్రామిక వాడల పార్కులను నెలకొల్పడానికి సంబంధిత పథకాల ద్వారా ఆర్థిక సహాయం కోరుతోందన్నారు. ఈ ప్రయోజనాత్మక కార్యక్రమాల ద్వారా భారతదేశం లక్ష్యంగా పెట్టుకున్న 30 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థ దిశగా తెలంగాణ రాష్ట్రం కీలక భాగస్వామిగా నిలుస్తుందనే నమ్మకాన్ని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు కేంద్ర మంత్రి ఎదుట వ్యక్తం చేశారు. డిప్యూటీ సీఎం మంత్రులు చేసిన విన్నపాన్ని విని సానుకూలంగా స్పందించిన కేంద్రమంత్రి తెలంగాణలో చిన్న మధ్య తరహా పరిశ్రమల ఏర్పాటుకై రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదన చేసిన అంశాలపై త్వరలోనే అవసరమైన చర్యలు చేపడతామని హామీ ఇచ్చినట్లు డిప్యూటీ సీఎం వెల్లడించారు.

# స్మార్ట్ కిడ్జ్ జ్యూట్ బ్యాగులను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ అనుదీప్

**ఖమ్మం విద్యా విభాగం ఆగస్టు 6, ప్రభాత వార్త:** స్మార్ట్ కిడ్జ్ పాఠశాల ఆధ్వర్యంలో రూపొందించిన జ్యూట్ బ్యాగులను జిల్లా కలెక్టర్ అనుదీప్ దూరిశెట్టి బుధవారం ఆవిష్కరించారు. స్థానిక నూతన కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ అనుదీప్ దూరిశెట్టి స్మార్ట్ కిడ్జ్ పాఠశాల కరస్పాండెంట్ చింతనపు కృష్ణ చైతన్యతో కలిసి పర్యావరణహితమైన జ్యూట్ బ్యాగులను ఆవిష్కరించడం జరిగింది. గత ఐదు సంవత్సరాలుగా స్మార్ట్ కిడ్జ్ పాఠశాల ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం జ్యూట్ బ్యాగులను తయారు చేసి విద్యార్థుల తల్లిదండ్రులకు, ప్రజలకు అందిస్తున్నారు. దీంట్లో భాగంగా ఈ సంవత్సరం కూడా ప్రత్యేకంగా వందలాది జ్యూట్ బ్యాగులను పాఠశాల ఆధ్వర్యంలో తయారుచేయించి,



బుధవారం కలెక్టర్ అనుదీప్ తో ఆవిష్కరించడం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దూరిశెట్టి మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు ప్లాస్టిక్ రహిత జ్యూట్ బ్యాగులను ఉపయోగించాలని కోరారు. ప్లాస్టిక్ బ్యాగులతో పర్యావరణానికి, భూమాతకు తీవ్రంగా నష్టం కలుగుతుందని, తద్వారా ప్రజలందరికీ అనారోగ్యం కలుగుతున్నందువల్ల ప్రతి ఒక్కరు పర్యావరణాన్ని పరిరక్షించడానికి జ్యూట్ బ్యాగులను ఉపయోగించాలని పిలుపునిచ్చారు. స్మార్ట్ కిడ్జ్ పాఠశాల కరస్పాండెంట్ శ్రీ కృష్ణ చైతన్య మాట్లాడుతూ సామాజిక బాధ్యతతో మా పాఠశాల ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం ప్రత్యేకంగా జ్యూట్ బ్యాగులను తయారు చేయించి ప్లాస్టిక్ రహిత సమాజాన్ని ఆవిష్కరించడానికి బాధ్యతతో కృషి చేస్తున్నామన్నారు. ప్రతి ఒక్కరు పర్యావరణ పరిరక్షణకు అవగాహన పెంచుకోవాలని, ప్లాస్టిక్ సంచులను పూర్తిగా నిషేధించాలని, వాడకూడదని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఆశ కార్యకర్తలకు ఐ.సి.ఎం.ఆర్ శిక్షణ పూర్తి

**-జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ కళావతి బాయి**

**ఖమ్మం ఆగస్టు 6, ప్రభాత వార్త:** ఆశ కార్యకర్తలకు మూడు రోజులుగా నిర్వహిస్తున్న ఐ.సి.ఎం.ఆర్ శిక్షణ కార్యక్రమం పూర్తయిందని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. బి. కళావతి బాయి తెలిపారు. గత మూడు రోజులుగా ఎంపిక చేసిన పి.హెచ్.సి.ల నుండి ఆశ కార్యకర్తలకు ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ మెడికల్ రీసెర్చ్ సెంట్రల్ టీం డా.డి.ఆర్. స్వాతి, ప్రాజెక్ట్ సైంటిస్ట్, డాక్టర్ రోహిత్ గగ్రా, ప్రాజెక్ట్ కన్సల్టెంట్ లు శిక్షణ ఇచ్చారు. శిక్షణలో భాగంగా రేపటి నుండి ఒక్కొక్క ఆశ కార్యకర్తతో పాటు శిక్షణ పొందిన ఐ.సి.ఎం.ఆర్. సర్వేయర్లు ఆ పరిధిలోని గృహములను ఉదయం 6 గంటల




నుండి మధ్యాహ్నం 1 గంటవరకు సందర్శించి హైపర్ టెన్షన్, మధుమేహం వ్యాధిగ్రస్తులు మందులు వాడుతున్నారా, లేదా, వ్యాధి కంట్రోల్ లో వుందా, లేదా, జీవన విధానాలు మార్చుకున్నారా, లేదా, మందుల డోస్ తగ్గిందా, పెరిగిందా తెలుసుకొని సలహాలు, సూచనలు ఇవ్వాలని సూచించారు. మానసిక ప్రశాంతత అలవర్చుకోవాలని, నిరాశ, నిస్పృహలకు లోను కావద్దని, మంచి పోషకాహారం తీసుకోవాలని, సరిపడా నిద్ర పోవాలని, అవసరం మేరకు విశ్రాంతి తీసుకోవాలని పేషంట్లకు తెలియజేయాలనీ, సర్వేయర్లు సేకరించిన డాటా ను ఐ.సి.ఎం.ఆర్. విశ్లేషణ చేసి మార్గదర్శకాలు అందిస్తారని, సర్వే సమయంలో అవసరమైనవారికి పరీక్షలు కూడా నిర్వహిస్తారని, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. బి. కళావతి బాయి తెలిపారు. మూడు రోజులుగా శిక్షణ ఇచ్చిన రాష్ట్ర శిక్షకులను ఈ సంధర్భంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం ఆఫీసర్ డా. రామారావు, డెమో సుబ్రహ్మణ్యం, హెల్త్ ఎడుకేటర్ మురళీ, డి.డి.ఎం. నాగరాజు, డాటా ఎంట్రీ ఆపరేటర్ చారి, ప్రాజెక్ట్ క్వాలిటీ సూపర్వైజర్ మాలతి, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

# మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

**-ఏఐటియుసి రాష్ట్ర కార్యదర్శి శింగు నర్సింహారావు**

**-కలెక్టరేట్ ఎదుట వంట కార్మికుల ధర్నా**

**ఖమ్మం ఆగస్ట్ 6, ప్రభాత వార్త :** మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఏఐటియుసి రాష్ట్ర కార్యదర్శి శింగు నర్సింహారావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యల సాధన కోసం తెలంగాణ రాష్ట్ర మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి) రాష్ట్ర సమితి పిలుపులో భాగంగా బుధవారం ఖమ్మం కలెక్టరేట్ వద్ద ఉన్న ధర్నాచౌక్ లో నిరసన చేపట్టారు. అనంతరం కలెక్టరేట్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టికి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి రాష్ట్ర కార్యదర్శి శింగు నర్సింహారావు మాట్లాడుతూ.. మధ్యాహ్న భోజన పథకంలో పనిచేస్తున్న వంట కార్మికులకు సకాలంలో బిల్లులు




అందక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. అరకొరగా పెరిగిన మెస్ ఛార్జీలతో విద్యార్థులకు పోషక ఆహారం అందించడం ఎలా సాధ్యమవుతుందన్నారు. కార్మికులకు ఉద్యోగ భద్రత, సామాజిక భద్రత, ఈఎస్ఐ, "పిఎఫ్, పెన్షన్, ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని, వంట కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి) రాష్ట్ర కమిటీ సభ్యులు నిమ్మటూరి రామకృష్ణ మాట్లాడుతూ గత డిసెంబర్ నెల నుంచి రావాల్సిన పెండింగ్ బిల్లులు, వేతనాలు, అల్పాహార బిల్లులు, కోడిగుడ్ల బిల్లులను తక్షణమే చెల్లించాలన్నారు. కార్మికులకు వంట గ్యాస్ ను ప్రభుత్వమే సరఫరా చేయాలన్నారు. వంట కార్మికులకు ప్రతి నెల గ్రీన్ చానల్ లేదా పిఎఫ్ఎంఎస్ ద్వారా బడ్జెట్ రిలీజ్ చేసి నేరుగా కార్మికుల ఖాతాల్లో జమ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు దండు ఆదినారాయణ, ఏఐటియుసి జిల్లా అధ్యక్షులు గాదె లక్ష్మి నారాయణ, జిల్లా సహాయ కార్యదర్శి గుండెపంగు మల్లేష్, సంఘం జిల్లా కమిటీ సభ్యులు పిల్లి భాస్కర్, నాయకులు రామారావు, నాగరాజు, రంజాన్బీ, పిల్లి బుచ్చాలు, వెంకటేశ్వరరావు, మధ్యాహ్న భోజన వర్కర్స్ యూనియన్ నాయకురాలు కుంట వెంకమ్మ, మహదేవ లక్ష్మి, కృష్ణకుమారి, నెల్లూరు కోటమ్మ, నందిని, సూరమ్మ, రాజమ్మ, తెల్లా రాణి, కనకమ్మ, మరియమ్మ, సీత, సత్యావతి, నాగలక్ష్మి, శివకుమారి తదితరులు పాల్గొన్నారు.

# సౌత్ ఇండియా కరాటే ట్రోఫి గెలిచిన రెజొనెన్స్ శ్రీనగర్ విద్యార్థులు

**ఖమ్మం విద్యా విభాగం ఆగస్టు6, ప్రభాత వార్త:** ఖమ్మం స్థానిక శ్రీనగర్ కాలనీలో ని రెజొనెన్స్ స్కూల్ విద్యార్థులు సౌత్ ఇండియా కరాటే ఛాంపియన్ షిప్ ఫోటీలలో అండర్ 12 బాలుర కటా విభాగంలో ఎస్.కె.ఉ్కబెద్ బంగారు పతకాన్ని , ఎస్.కె.రిహాన్ సిల్వర్ మెడల్ అండర్ 12 బాలికల విభాగంలో బి.దీక్షిత బంగారు పతకాన్ని అండర్ 10 బాలుర విభాగంలో ఎన్.పృథ్వీరాజ్ బంగారు పతకాన్ని సాధించారు. రెజొనెన్స్ శ్రీనగర్ విద్యార్థులు సౌత్ ఇండియా స్థాయిలో తమ కరాటే నైపుణ్యాలను ప్రదర్శించి తిరుగులేని శక్తిగా నిలిచి వారి అత్యుత్తమ ప్రదర్శనతో ఛాంపియన్షిప్ ట్రోఫిని కూడా కైవసం చేసుకొని ప్రముఖుల అభినందనలు పొందడం జరిగింది. పాఠశాలలో జరిగిన అభినందన సభలో పాఠశాల డైరెక్టర్స్ కె.శ్రీధర్‌రావు , కృష్ణవేణి విద్యార్థులను అభినందించి ఆశీర్వదించారు, 12, 10 సంవత్సరాల వయస్సులోనే కరాటేలో సౌత్ ఇండియా ఛాంపియన్‌షిప్ ట్రోఫిని




గెలుచుకోవటం గొప్ప విషయం అంటూ తమ పాఠశాలలో ఆట పాటలతో కూడిన విద్యను అందిస్తూ విద్యార్థుల భవిష్యత్తుకు ఉన్నత ప్రణాళికలను అమలుపరుస్తున్నందున అన్ని రంగాలలో విద్యార్థులు సర్వతోముఖాభివృద్ధి చెంది అద్భుతమైన ఫలితాలు సాధిస్తున్నారని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ పి.వి.ఆర్.మురళీమోహన్, మరియు ఉపాధ్యాయ, ఉపాధ్యాయేతర సిబ్బంది పాల్గొని విజేతలను అభినందించారు.




# అథ్లెటిక్స్ విజేతలకు కలెక్టర్ అభినందనలు

**ఖమ్మం, ఆగస్టు 06, ప్రభాత వార్త :**



ఆగస్టు 3, 4 తేదీలలో హన్మకొండలో జరిగిన 11వ తెలంగాణ రాష్ట్ర స్థాయి జూనియర్, సీనియర్ విభాగంలో అథ్లెటిక్స్ ఛాంపియన్ షిప్ పోటీలలో గెలుపొందిన క్రీడాకారులకు జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ప్రత్యేక అభినందనలు తెలిపారు. జిల్లా కలెక్టర్, జిల్లా కలెక్టరేట్ లోని తన చాంబర్ లో బుధవారం అథ్లెటిక్స్ ఛాంపియన్షిప్ పోటీలలో గెలుపొందిన ఖమ్మం జిల్లా క్రీడాకారులను కలిసి ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ..తెలంగాణ రాష్ట్ర అథ్లెటిక్ అసోసియేషన్ ఆధ్వర్యంలో హన్మకొండలో ఆగస్టు 3, 4 తేదీలలో జరిగిన 11వ తెలంగాణ రాష్ట్ర స్థాయి జూనియర్, సీనియర్ విభాగం అథ్లెటిక్స్ ఛాంపియన్షిప్ పోటీలలో ఖమ్మం జిల్లాకు సంబంధించిన స్యాట్ జి అకాడమీ అథ్లెటిక్స్ క్రీడాకారులు, ఖమ్మం జిల్లా క్రీడాకారులు పాల్గొని 23 బంగారు, 11 రజత,11 కాంస్య పతకాలు మొత్తం 45 పతకాలు సాధించారని కలెక్టర్ తెలిపారు. రాష్ట్ర స్థాయి పోటీలో పథకాలు సాధించిన క్రీడాకారులను తీర్చిదిద్దిన కోచ్ యం.డి. గౌస్ ను కలెక్టర్ సన్మానించారు. క్రీడాకారులు భవిష్యత్తులో జాతీయ స్థాయిలో అనేక పథకాలు సాధిస్తూ అంతర్జాతీయ స్థాయికి ఎదగాలని, ఒలింపిక్స్ పోటీలలో కూడా పాల్గొని పథకాలు సాధించి దేశానికి రాష్ట్రానికి మంచి పేరు తీసుకుని రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా క్రీడా అధికారి సునీల్ రెడ్డి, జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ అధ్యక్షులు వెంకటేశ్వర్లు, కార్యదర్శి ఎండి షఫీక్ అహ్మద్, తదితరులు పాల్గొన్నారు.



# సీపీఐ నేత బొల్లోజు అయోధ్య మృతి పట్ల మాజీ ఎంపీ నామ సంతాపం



**ప్రభాతవార్త /ఖమ్మం :** సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, ఉమ్మడి ఖమ్మం జిల్లా జడ్పీ మాజీ వైస్ చైర్మన్ బొల్లోజు అయోధ్య రోడ్డు ప్రమాదంలో దుర్మరణం చెందడం బాధాకరమని ఆయన మృతి పట్ల బీఆర్ఎస్ పార్టీ మాజీ లోక్‌సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు సంతాపం వ్యక్తం చేశారు. దశాబ్దాల చరిత్ర కలిగిన కమ్యూనిస్టు యోధుడని, ప్రజాస్వామ్య విలువలకు కట్టుబడి ప్రజల కోసం నిస్వార్థంగా పోరాడిన నాయకుడన్నారు. పల్లె ప్రజల అభివృద్ధి కోసం పట్టుదలతో పనిచేసిన నాయకుడు అయోధ్య అని ఆయన మృతి వామపక్ష రాజకీయాలకు, ముఖ్యంగా సీపీఐ పార్టీకి తీరనిలోటు అని పేర్కొన్నారు. జిల్లా, రాష్ట్ర స్థాయిలో ఎన్నో ఉద్యమాలకు నాయకత్వం వహించిన బొల్లోజు అయోధ్య ప్రజల మదిలో నిలిచిపోయే నాయకుడని నామ అన్నారు. ప్రజల సమస్యలపై నిరంతరంగా పోరాడిన నాయకుడని కొనియాడారు. అయోధ్య కుటుంబ సభ్యులకు, సీపీఐ నాయకత్వానికి తన ప్రగాఢ సానుభూతిని నామ తెలియజేశారు.

## ఆశ్రమ పాఠశాలలో ప్లాంటేషన్

**అశ్వాపురం(ప్రభాతవార్త) :**

మండలంలోని గొందిగూడెం ఆశ్రమ పాఠశాలలో గొందిగూడెం గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో ఏర్పడి చేసిన మునగ ప్లాంటేషన్ కార్యక్రమానికి ఎంపీఓ ముత్యాలరావు హాజరై మొక్కలను నాటి ప్లాంటేషన్ ప్రారంభించారు. ఆశ్రమ పాఠశాలలో 80 మునగ, 40 సీతాఫలం మొక్కలను నాటారు. అనంతరం ఎంపీఓ ముత్యాల రావు మాట్లాడుతూ మునగ మొక్కలు నాటడం వల్ల పర్యావరణానికి ఎంతో మేలు జరుగుతుందని మునగ కాయలు,ఆకులు,పువ్వుల లలో పోషకాలు అధికంగా ఉంటాయని ఇవి ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆశ్రమ పాఠశాల హెడ్మాస్టర్ చందు, పంచాయతీ కార్యదర్శి



మధు, ఏఎన్ఎం ప్రమీల, ఆశ్రమ పాఠశాల ఉపాధ్యాయులు, అంగన్వాడి టీచర్స్, గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రద్ధాంజలి ఘటించిన ప్రముఖులు

**అశ్వాపురం (ప్రభాతవార్త):**

అశ్వాపురం మండలం మొండికుంటలో సీపీఐ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు రాజకీయ ఉద్దండుడు భారత కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర నాయకులు బొల్లోజు అయోధ్య చారి పార్థీవ దేహాన్ని వారి స్వగ్రామం రామంజారం తరలించే క్రమంలో అశ్వాపురం మండలంలోని మొండికుంట ,అశ్వాపురం పార్టీ కార్యాలయాల వద్ద వారి భౌతిక కాయానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు.రాజకీయాలకు అతీతంగా మండలంలోని అన్ని పార్టీల ప్రధాన నాయకులు ప్రధాన వీధుల్లో ఊరేగింపు చేశారు. ప్రత్యక్షంగా అందుబాటులో లేని మండల ప్రముఖులు సోషల్ మీడియా ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ శ్రేణులు,



బిఆర్ఎస్, కాంగ్రెస్, బీజేపీ, సిపిఎం, టిజేఎస్ నాయకులు, కార్మిక సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఆగస్టు 9న ప్రభుత్వం సెలవు దినంగా ప్రకటించాలి

### - ఆదివాసీ నాయకులు సిద్ధబోయిన శ్రీకాంత్




**కరకగూడెం,ప్రభాతవార్త:**

మండలంలోని బట్టుపల్లి వీరాపురం క్రాస్ రోడ్ కొమరం భీం సెంటర్లో ఆగస్టు 9వ తేదీన జరుగు ప్రపంచ ఆదివాసి దినోత్సవాన్ని అన్ని ఆదివాసి సంఘాలతో కలిసి జయప్రదం చేయుటకు ప్రతి గ్రామం నుంచి యువత కదిలి రావాలని ,ఆగస్టు 9న ప్రపంచ ఆదివాసుల దినోత్సవం పండగగా ప్రతి ఇంట పండగలా సంస్కృతి సాంప్రదాయాలను ఆదివాసీల అస్తిత్వాన్ని హక్కులను పరిరక్షణకై పోరాటాలు చేయాలని ఆదివాసి హక్కుల పోరాట సమితి తుడుందెబ్బ తరపున సిద్ధబోయిన శ్రీకాంత్ పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..ప్రపంచ ఆదివాసి దినోత్సవ వేడుకలకు ప్రభుత్వం అధికారికంగా వేడుకలు నిర్వహించాలని ప్రత్యేక నిధులు కేటాయించి హక్కులు చట్టాలపై సమీక్ష చేయాలని ఆగస్టు 9న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆదివాసుల అభివృద్ధి కోసం ప్రత్యేక ఆర్థిక పాలసీలు ప్రకటించాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రంలోని ఆదివాసి ఎమ్మెల్యేలు మంత్రులు ప్రత్యేక చొరవ తీసుకొని ప్రత్యేక నిధులు కేటాయిస్తూ ప్రభుత్వం చే అధికారికంగా ప్రపంచ ఆదివాసి దినోత్సవాన్ని జయప్రదం చేయాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని కోరారు.

## ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించుకుందాం

### - జాతీయ ఆదివాసీ గిరిజన అభ్యుదయ సంఘం

### జిల్లా అధ్యక్షులు గొగ్గల రామకృష్ణ

**పినపాక, ప్రభాతవార్త, ఆగస్టు 6:**

ఆగష్టు 9 ప్రపంచ ఆదివాసీ దినోత్సవన్ని ఘనంగా జరుపుకోవాలని ఆదివాసీ ప్రజలకు, సంఘాలకు, ప్రజాప్రతినిధులకు, ఉద్యోగులకు, కార్మికులకు జాతీయ ఆదివాసీ గిరిజన అభ్యుదయ సంఘం జిల్లా అధ్యక్షులు గొగ్గల రామకృష్ణ దో ర పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా ఇ బయ్యారం ఎక్స్ రోడ్లో ఆదివాసీ నాయకులతో సమావేశం ఏర్పాటు చేశారు. సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆగస్టు 9న ప్రపంచ ఆదివాసి దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆదివాసి హక్కుల కోసం పోరాటం చేసిన



అమరవీరులను స్మరించుకుంటూ గ్రామ గ్రామాన వాడవాడల ఆదివాసి జెండాలను ఆవిష్కరించాలని ఆయన కోరారు. ఆదివాసి సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించే కార్యక్రమంలో ఆదివాసీ ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో ఆదివాసి మండల నాయకులు కొమరం శ్రీను, కుర్సం సారయ్య, కొమరం శేఖర్, దుబ్బ ముఖేష్, కబ్బాకుల రమేష్, పాయం హనుమంతరావు, దాసరి నారాయణ మూర్తి అడ్వకేట్ తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి విశ్రాంత ఉద్యోగుల ఆత్మీయ సమ్మేళనం

**మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు 06 :**

సింగరేణి సంస్థ మణుగూరు ఏరియాలో విశ్రాంత ఉద్యోగుల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమాన్ని బుధవారం తోగ్గూడెం గ్రామంలోని ఎంకే ఫంక్షన్‌హాలులో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సింగరేణి మాజీ పర్యావరణ అధికారి ఎస్.రాంకుమార్ పాల్గొని మాట్లాడుతూ.. సింగరేణి ఉద్యోగులు విశ్రాంత జీవితాన్ని ఆరోగ్యకరమైన వాతావరణంలో సహచర కుటుంబసభ్యులతో సంతోషంగా ఆస్వాదించాలన్నారు. ఎక్కడో పుట్టి సింగరేణితల్లి నీడలో సంతోషంగా జీవితం గడిపి విశ్రాంత జీవితంలో భాగంగా తిరిగి వివిధ ప్రాంతాలకు వెళ్లిన వారందరినీ సమీక్షించి సింగరేణి మాజీ ఉద్యోగుల ఆత్మీయ సమ్మేళనం పేరుతో తొలిసారి ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో




ఎస్.ధనుంజయ, మాజీ ఆపరేటర్లు ఎం.సాంబశివరావు, టి.ఈశ్వర్‌రావు, ఎస్.సమ్మారావు, అబ్దుల్ కరీం, వి.పుష్పరాజ్, వూటుకూరు సత్యనారాయణ, చింతల శ్రీరాములు, యలమంచిలి ఆనందబాబు, ఎస్.వెంకటసుబ్బయ్య, ఎండీ ఇమాముద్దీన్, కోటపాటి సత్యనారాయణ, పి.విద్యాసాగర్, జి.బ్రహ్మాచారి, కే.లక్ష్మినారాయణ, దరిసా విజయకుమార్, రాయుడు, లక్ష్మణస్వామి, సీహెచ్‌వి.రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## బీసీ గర్జనకు మండల కాంగ్రెస్ నాయకులు

**దమ్మపేట రూరల్, ఆగస్టు 6 ప్రభాతవార్త :**

కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించడానికి




కేంద్రంపై ఒత్తిడికి ఢిల్లీలో ఏర్పాటు చేసిన బీసీ గర్జన సభకు దమ్మపేట మండల కాంగ్రెస్ నాయకులు రాధాకృష్ణ, శ్రీనివాసరావు, రాయలపాటి కిరణ్, జోను బోయిన శ్రీనివాసరావు, రాయల్ నరేష్ తదితరులు హాజరయ్యారు.




## వర్తక సంఘం ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం

**పినపాక, ప్రభాతవార్త, ఆగస్టు 6:**



మండల పరిధిలోని ఇ బయ్యారం క్రాస్ రోడ్ వర్తక సంఘం ఆధ్వర్యంలో ఈ బయ్యారం గ్రామానికి చెందిన ఇల్లు కూలిపోయిన పేదరాలకి ఆర్థిక సహాయం అందజేశారు.ఇ బయ్యారం గ్రామానికి చెందిన కల్లాకుల లక్ష్మీకాంతమ్మ ఇల్లు ఇటీవల కూలిపోవడం జరిగింది. విషయం తెలుసుకున్న ఇ బయ్యారం ఎక్స్ రోడ్డు వర్తక సంఘం అధ్యక్షులు గుండు సురేష్ తోటి వర్తకుల సహకారంతో 3000 రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. వర్తక సంఘం ఆధ్వర్యంలో పేదలకు సేవ చేయడం గొప్ప ఔదార్యం అని లక్ష్మీకాంతమ్మ తెలిపారు. ఈ కార్యక్రమంలో వర్తక సంఘం సభ్యులు వెలదండి లక్ష్మణ్, కమలకర్, గీదా సాయి,జాడి రాంబాబు,తుమ్మ రవీందర్ రెడ్డి, మురళి, బూర రమేష్ పాల్గొన్నారు.

## తల్లిపాల వారోత్సవాలు

**అశ్వాపురం(ప్రభాతవార్త):**



మొండికుంట గ్రామ పంచాయతీలో గల పలు అంగన్ వాడి సెంటర్ ల పరిధిలో తల్లిపాల వారోత్సవాల కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా తల్లి పాలు బిడ్డలకు ఎంత శ్రేయస్కరమో ప్రజలకు వివరించారు.కౌమార దశలో ఉన్న బాలికలకు చిక్కిలు పంపిణీ చేశారు.వైద్యాధికారులు కూడా పాల్గొని విద్యార్థులకు వ్యాధి నిరోధక టీకాలు వేశారు ఈ కార్యక్రమంలో అంగన్వాడీలు హంసవేణి, సుధ, లత, శైలజ వైద్యాధికారులు సద్గుణ వాణి,లలిత కుమారి,నాగమణి, ఆశా కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

## రికార్డుల పరిశీలన

**అశ్వాపురం(ప్రభాతవార్త) :**



108 అంబులెన్స్ లో గల అత్యవసర మందులు, పరికరాలు, ఆక్సిజన్, పలు రికార్డులను బుధవారం మండల వైద్యాధికారి డాక్టర్ సంకీర్తన పరిశీలించారు. సిబ్బందిని పలు విషయాలు అడిగి తెలుసుకొని 108 సిబ్బంది ప్రజలకు అందిస్తున్న సేవల పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. అత్యవసర పరిస్థితులలో ప్రజలకు అందుబాటులో ఉండాలని ఈ సందర్భంగా ఆమె సూచించారు.

# రొంపేడులో టీబి క్యాంపు

ఇల్లందు టౌన్, ఆగస్టు 6, ప్రభాతవార్త:

మండలంలోని రొంపేడు ప్రాథమిక వైద్యశాల పరిధిలోని హనుమంతులపాడు గ్రామంలో డాక్టర్ కవిత ఆధ్వర్యంలో బుధవారం టీబీ క్యాంపు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ టీబి లక్షణాలు ఉన్నవారు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, మందులు వాడే విధానం గురించి తెలియజేయడం జరిగిందన్నారు. అనంతరం స్పుటం పరీక్షకు నమూనాలు సేకరించి, ఎక్స్ రే సైతం తీయడం జరిగింది. ఈ కార్యక్రమంలో యంఎల్హెచ్ పి అనిత, హెచ్ఎస్ రాజు, ఏఎన్ యం జయ, ఉమేష్, కోటేశ్వరరావు, ఆశాలు పాల్గొన్నారు.






## ఇల్లెందు, గుండాల, టేకులపల్లి

# ఇల్లందు ఏరియాలో గైర్హాజరీ ఉద్యోగులకు కౌన్సెలింగ్

ఇల్లందు, అర్బన్, ఆగస్టు 6, ప్రభాతవార్త :

సింగరేణి సంస్థ ఇల్లందు ఏరియాలో విధులకు గైర్హాజరవు తున్న కార్మికులకు యాజమాన్యం బుధవారం కౌన్సెలింగ్ నిర్వహించింది. 1 జనవరి నుండి జూన్ 2025 వరకు 80 మస్టర్ల కంటే తక్కువ హాజరు ఉన్న 11 మంది ఉద్యోగులకు అధికారులు వై.సి.ఓ.ఏ క్లబ్లో కౌన్సిలింగ్ నిర్వహించారు. గైర్హాజరీతో వేతనం నష్టపోవడమే గాక, ఉత్పత్తి లక్ష్యానికి ఆటంకం ఏర్పడుతుందని జీఎం వి.కృష్ణయ్య తెలిపారు. విధులు సక్రమంగా చేయకపోతే కలిగే అనర్థాలను వివరించారు. గైర్హాజరీకి గల కారణాలను తెలుసుకుని, సలహాలు, సూచనలు చేశారు. ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యుల అభిప్రాయాలను తెలుసుకున్నారు. విధులకు సక్రమంగా హాజ రయ్యే ఉద్యోగులకు అవసరమైన సహకారాన్ని అందిస్తామని జీ.యం తెలిపారు. గతంలో మాదిరి కష్టమైన పనులు ప్రస్తుతం సింగరేణిలో లేవని, ప్రతి ఉద్యోగి హాజరు శాతాన్ని పెంచుకుని సంస్థ అభివృద్ధిలో భాగ



స్వామికావాలని సూచించారు. ప్రతి ఉద్యోగి నెలలో 22 మస్టర్లు విధిగా పూర్తి చేయాలని జీ.యం. సూచించారు. ఈ కార్యక్రమంలో ఏరియా సేఫ్టీ అధికారి జాకీర్ హుస్సేన్, ఎజియం(ఐఇ)గిరిధర్ రావు, డీజీఎం పర్సనల్ అజ్మీర తుకారాం, డీజీఎం (ఇ యం.) సి.హెచ్.పి. క్రిస్టోఫర్, డి.వై.సి.యం.ఓ. నరసింహ రావు, అడిషనల్ మేనేజర్ కే.ఓ.సి. బ్రహ్మం, గుర్తింపు సంఘం బ్రాంచ్ సెక్రటరీ నజీర్ అహ్మద్, సంక్షేమ అధికారులు, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జయశంకర్ జయంతి



ఇల్లందు, అర్బన్, ఆగస్టు 6, ప్రభాతవార్త :

ఆచార్య జయశంకర్ సార్ జయంతిని పురస్కరించుకొని బి ఆర్ ఎస్ నాయకులు నివాళులర్పించారు. ఈ సందర్భంగా బుధవారం జయంతిని పురస్కరించుకొని నిర్వహించిన కార్యక్రమంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు ఈ సందర్భంగా దిండిగాల రాజేందర్ మాట్లాడుతూ ఉమ్మడి పాలనలో నాడు తెలంగాణ రాష్ట్రంలో జరిగిన నష్టాలను కష్టాలను వివరిస్తూ, తెలంగాణ రాష్ట్ర ఆకాంక్షలను, ప్రజల్లో ఉద్యమ భావాజాలాన్ని ప్రొఫెసర్ జయశంకర్ రగిలించారని స్మరించుకున్నారు. జయశంకర్ సార్ స్ఫూర్తితో ఉద్యమాన్ని కొనసాగించి మొక్కవోని దీక్షతో సాహసోపేత పోరాటం చేసి స్వరాష్ట్రాన్ని సాధించుకున్నామని దిండిగల రాజేందర్ అన్నారు. జయశంకర్ ఆశించినట్టుగానే స్వయం పాలనలో తెలంగాణ దేశానికి ఆదర్శంగా నిలిచిందని అన్నారు. సబండవర్గాల సంక్షేమానికి పాటుపడుతూ సకలజనుల అభ్యున్నతిని సాధిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ప్రొఫెసర్ జయశంకర్ కలను సాకారం చేస్తుందని దిండి గల రాజేందర్ అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో టీబీజీకేఎస్ డిప్యూటీ జనరల్ సెక్రెటరీ ఎస్ రంగనాథ్, ఇల్లందు ఏరియా వైస్ ప్రెసిడెంట్ మహమ్మద్ జాఫర్ హుస్సేన్, ఉద్యమ నాయకులు ఎర్రబెల్లి కృష్ణయ్య, ఇల్లందు పట్టణ ఉపాధ్యక్షుడు అబ్దుల్ నబీ, మహమ్మద్ అబ్దుల్ జబ్బార్, సోషల్ మీడియా విభాగం మరియు యువజన నాయకులు గిన్నారపు రాజేష్, ఇల్లందు పట్టణ నాయకులు నారపాక వసంతరావు, సామల రవితేజ, చాంద్ పాషా, ఇల్లందు పట్టణ యువజన నాయకులు, మునిగంటి శివ, లలిత్ కుమార్ పాసి, పాలడుగు రాజశేఖర్, రాములాల్ పాసి, కిషన్ పాసి, పరకపెల్లి రవి, బజారు సత్యనారాయణ, ఎస్కే ఇమ్రాన్, బొప్పి భాగ్యలక్ష్మి, కార్యకర్తలు పాల్గొన్నారు..

# సింగరేణిలో ఘనంగా కొత్తపల్లి జయశంకర్ జయంతి వేడుకలు

ఇల్లందు, అర్బన్, ఆగస్టు 6, ప్రభాతవార్త :

ఇల్లందు ఏరియా లోని జే.కే., కోయగూడెం, జి.యం కార్యాలయంలో ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ జయంతి వేడుకలు బుధవారం ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఏరియా జనరల్ మేనేజర్ వి.కృష్ణయ్య హాజరైనారు. ముందుగా వారి చిత్రపటానికి పూలమాలవేసి వారికి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జి.యం మాట్లాడుతూ, కొత్తపల్లి జయశంకర్ 1934, ఆగస్టు 6 న హనుమకొండ జిల్లా, ఆత్మకూరు మండలం, అక్కంపేటలో జన్మించారు. తల్లి మహాలక్ష్మి, తండ్రి లక్ష్మీకాంత్‌రావు. ఆయనకు ముగ్గురు అన్నదమ్ములు, ముగ్గురు అక్కచెల్లెళ్లు ఉన్నారు. బెనారస్, అలీగఢ్ విశ్వవిద్యాలయాలనుంచి ఆర్థికశాస్త్రంలో పట్టా అందుకున్న జయశంకర్ ఉస్మానియా విశ్వవిద్యాలయంలో పీహెచ్‌డీ చేశాడు. 1975 నుంచి 1979 వరకు వరంగల్ లోని సీ.కే.ఎం కళాశాల ప్రిన్సిపాల్‌గా పనిచేశాడు. సీ.కే.ఎం కళాశాల అంటేనే జిల్లాలో విప్లవ విద్యార్థి ఉద్యమానికి కేంద్రంగా అప్పట్లో పేరుండేది. విప్లవకవి వరవరరావు లాంటి వాళ్లు ఆ కాలేజీలో అధ్యాపకులుగా వ్యవహరించారు. ఎమర్జెన్సీ గడ్డురోజుల్లో ఆయన కళాశాలను నడిపి ఎంతో మంది విద్యార్థుల్ని, అధ్యాపకుల్ని ఆయన నిర్బంధం నుంచి కాపాడారు. ఆయన అధ్యాపకుడిగా హన్మకొండలోని మల్టీపర్పస్ స్కూల్లో మొదట తెలుగు బోధించారు. జయశంకర్ గారు విద్యార్థుల్లో అనేక మంది దేశవిదేశాల్లో ప్రస్తుతం ప్రముఖ స్థానంలో ఉన్నారు. వీరిలో కేయూ మాజీ ప్రొఫెసర్ ఎన్. లింగమూర్తి, ప్రొఫెసర్ కూరపాటి వెంకటనారాయణ, ప్రొఫెసర్ కే. సీతారామావు తదితరులు అనేక మందికి ఆదర్శ గురువు జయశంకర్. ఆర్థికశాస్త్రంలో పీహెచ్‌డి పట్టా పొందినారు. 1979 నుంచి 1981



వరకు కాకతీయ విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్‌గా, 1982 నుంచి 1991 వరకు సీఫెల్ రిజిస్ట్రార్‌గా, 1991 నుంచి 1994 వరకు అదే యూనివర్శిటీకి ఉపకులపతిగా పనిచేశాడు. 1952 లో జయశంకర్ నాన్ ముల్కీ ఉద్యమంలో, సాంబార్, ఇడ్లీ గోబ్యాక్ ఉద్యమంలో పాల్గొన్నాడు. తెలంగాణ, ఆంధ్ర రాష్ట్రాల విలీనాన్ని వ్యతిరేకిస్తూ విద్యార్థి నాయకుడిగా ఆయన 1954 లో ఫజల్ అలీ కమిషన్‌కు నివేదిక ఇచ్చాడు. కె.సి.ఆర్‌కు సలహాదారుగా, మార్గదర్శిగా తోడ్పాటు అందించాడు. తెలంగాణా రాష్ట్ర ఏర్పాటు ఆవశ్యకతపై ఆయన పుస్తకాలు రాశాడు. తెలంగాణలోనే కాకుండా, దేశంలోని ఇతర ప్రాంతాల్లో, విదేశాల్లో తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ఆవశ్యకత గురించి ప్రసంగాలు చేశాడు. ఆయన ఆస్తిని, జీవితాన్ని తెలంగాణ కోసం అంకితం చేశాడు. చివరికి ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటుకు ముందే క్యాన్సర్‌తో పోరాడుతూ 21 జూన్ 2011న ఉదయం 11.15 గంటలకు తుదిశ్వాస విడిచారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏరియా సేఫ్టీ అధికారి జాకీర్ హుస్సేన్ ఏరియా ఇంజనీర్ నరసింహరాజు, ఎజియం(ఐఇ)గిరిధర్ రావు, డీజీఎం పర్సనల్ అజ్మీర తుకారాం, డీజియం(సివిల్) రవికుమార్, డీజియం(ఫైనాన్స్) మధు బాబు, గుర్తింపు సంఘం బ్రాంచ్ సెక్రటరీ నజీర్ అహ్మద్, ఇతర ఉన్నత అధికారులు ఉద్యోగులు పాల్గొన్నారు.

# జయశంకర్‌కి నివాళులర్పించిన మాజీ మంత్రి, మాజీ ఎమ్మెల్యేలు

ఇల్లందు, అర్బన్, ఆగస్టు 6, ప్రభాతవార్త :



హైదరాబాద్ లోని తెలంగాణ భవన్‌లో బుధవారం జరిగిన ఆచార్య. కొత్తపల్లి జయశంకర్ జయంతి వేడుకల్లో మాజీ మంత్రి సత్యవతి రాథోడ్, మాజీ ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ లు పాల్గొని తెలంగాణ భవన్ లో వున్నా జయశంకర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ప్రత్యేక రాష్ట్ర సాధన మూలకర్త ఉద్యమ సిద్ధాంతకర్త తెలంగాణ సాధనకై చివరి వరకు పోరాటం చేసిన మహనీయుడు పోరాట స్ఫూర్తిని స్మరించుకుంటూ ఆయన అడుగుజాడల్లో నడుస్తూ తెలంగాణ అభివృద్ధికి పాటుపడేందుకు అనునిత్యం కృషి చేస్తామని ఈ సందర్భంగా ప్రత్యేక రాష్ట్ర సాధనలోని ఆయన కృషిని పోరాట ప్రతి గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు రాష్ట్ర నాయకురాలు తుల ఉమా , సుమిత్రనాన్డ్ తానోబ పూలమాలవేసి నివాళులర్పించారు.

# కుప్పెనకుంట్ల బీసీ గర్ల్స్ హాస్టల్‌ను పరిశీలించిన మట్టా దయానంద్

పెనుబల్లి, ఆగస్ట్ 06, ప్రభాతవార్త:

పెనుబల్లి మండల పరిధిలోని కుప్పెనకుంట్ల బీసీ గర్ల్స్ హాస్టల్ ను బుధవారం రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ పరిశీలించారు. కుప్పనకుంట్ల బీసీ గర్ల్స్ హాస్టల్ లో మధ్యాహ భోజనం ను స్వయంగా పరిశీలించి, విద్యార్థినులతో కలిసి మధ్యాహ భోజనం చేశారు. ప్రతి హాస్టల్ లో ప్రతి రోజు భోజన సమయం లో వంట గదిలో తప్పనిసరిగా పరిశుభ్రత పాటించాలి అని, నాణ్యమైన కూరగాయలు, నిత్యావసర సరుకులు వాడాలని వంట మేస్త్రి కి, ప్రధాన ఉపాధ్యాయులకు, కాంట్రాక్టర్ కు పలు సూచనలు చేశారు. తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం పాఠశాల చిన్నారులకు నాణ్యమైన భోజనం, చదువు అందించాలని ఉద్దేశం తో డైట్ చార్జీలు, కాస్మోటిక్ చార్జీలు ఎన్నడూ లేని విధంగా ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో పెంచటం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమం లో పెనుబల్లి మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు



పంది వెంకటేశ్వరరావు, సత్తుపల్లి నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పసుమర్తి విశ్వనాథ్, సత్తుపల్లి ఎఎంసి చైర్మన్ దోమ ఆనంద్, కల్లూరు ఎఎంసి చైర్మన్ భాగం నీరజ ప్రభాకర్ చౌదరి, వైస్ చైర్మన్ కోటేశ్వరరావు, సీనియర్ నాయకులు టేకులపల్లి శ్రీనివాస్ రెడ్డి, సీతా రాములు, చిన్న స్వామి, చీకటి రామారావు, కరీముల్ల, పెనుబల్లి మండలం, గ్రామ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మహిళా, యూత్, నాయకులు పాల్గొన్నారు.

## తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్

అశ్వారావుపేట రూరల్, ఆగస్టు 6 ప్రభాతవార్త:

తెలంగాణ ఉద్యమాన్ని ముందుండి నడిపించిన మహనీయుడు, సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ సర్ అని మున్సిపల్ కమీషనర్ బి నాగరాజు పేర్కొన్నారు. బుధవారం స్థానిక పురపాలక సంఘ కార్యాలయంలో జయశంకర్ సర్ జయంతిని నిర్వహించి ఆయన చిత్రపటానికి కమీషనర్ పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ 1952 నుండి తెలంగాణ హక్కులకోసం పోరాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధనలో తొలి, మలి విడతల ఉద్యమంలో కీలకపాత్ర పోషించిన వ్యక్తి జయశంకర్ అని అన్నారు.



ఇటువంటి వారిని మననం చేసుకోవడం మనందరి బాధ్యత అని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




## తెలంగాణ రాష్ట్ర సిద్ధాంతకర్త ఆచార్య కొత్తపల్లి జయశంకర్...

### - జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్

కొత్తగూడెం, ఆగస్టు 6 – ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్ర సిద్ధాంతకర్త ఆచార్య కొత్తపల్లి జయశంకర్ అని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు. బుధవారం ఐడిఓసి కార్యాలయం సమావేశ మందిరంలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఆచార్య కొత్తపల్లి జయశంకర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్, అదనపు కలెక్టర్ డి.వేణు గోపాల్‌తో కలిసి పాల్గొని జ్యోతి ప్రజ్వలన అనంతరం ఆచార్య జయశంకర్ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ఆచార్య కొత్తపల్లి జయశంకర్ జయంతిని రాష్ట్ర పండుగలాగా నిర్వహిస్తున్నామని, ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పిస్తున్నామని తెలిపారు.తెలంగాణ రాష్ట్ర ఉద్యమ సమయంలో ఆచార్య జయశంకర్ పాత్ర మరువలేనిదని, 1969 తెలంగాణ ఉద్యమంలో



చురుగ్గా పాల్గొన్నారని, ఉద్యమానికి మార్గదర్శకంగా నిలిచి సలహాదారులుగా పని చేశారని, తెలంగాణ ఉద్యమానికి వెన్నెముకగా ఆచార్య జయశంకర్ నిలిచారని కలెక్టర్ పేర్కొన్నారు.ఆచార్య కొత్తపల్లి జయశంకర్‌కు తెలుగు, ఉర్దూ, హిందీ, ఇంగ్లీష్ భాషల్లో మంచి ప్రావీణ్యం ఉందని, స్వరాష్ట్రం సాధన కోసం తన జీవితాన్నే అంకితం చేసారని, రాష్ట్ర అభివృద్ధి కొరకు మంచి ప్రణాళికలు సైతం రూపొందించారని, ఆయన ఆశయాల సాధన కోసం మనమంతా సమిష్టిగా కృషి చేయాలని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్ సౌరబ్ శర్మ, సిపిఓ సంజీవరావు, బీసీ సంక్షేమ అధికారి ఇందిర, జిల్లా వైద్యశాఖ అధికారి జయలక్ష్మీ, డి సి ఓ రుక్మిణి, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## బిసి ధర్నాలో సందేశాత్మక పాటతో ఆకట్టుకున్న ఎమ్మెల్యే జారె

దమ్మపేట, ఆగస్టు 6 ప్రభాతవార్త:



బిసి బిల్లు ఆమోదం కోసం ఢిల్లీలో జరుగుతున్న మహాధర్నాలో అశ్వారావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు జారె ఆదినారాయణ పాల్గొన్నారు. ఈ ధర్నాలో ఎమ్మెల్యే జారె సందేశాత్మక పాటను ఆలపించి కాంగ్రెస్ శ్రేణుల్లో ఉత్సాహాన్ని నింపారు. బిసిల హక్కుల కోసం జరుగుతున్న ఈ పోరాటంలో కాంగ్రెస్ పార్టీ సంపూర్ణంగా మద్దతు ఇస్తుందని ఆయన స్పష్టం చేశారు.

## నేడు నల్లబ్యాడ్జీలతో నిరసన

రుద్రంపూర్, ఆగస్టు 6 – ప్రభాతవార్త:

సింగరేణి కార్మికుల దీర్ఘకాలికంగా ఎదుర్కొంటున్న వివిధ సమస్యల పరిష్కారాన్నికై మైన్స్, ఓపెన్ కాస్ట్, డిపార్ట్మెంట్లలో రేపు ఉద్యోగులందరూ నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేయాల్సిందిగా ఐఎన్టియుసి అధినాయకత్వం కోరింది. ఈ మేరకు ఐఎన్టియుసి సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ ఆదేశానుసారం, కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్ ఆధ్వర్యంలో గురువారం కొత్తగూడెం ఏరియాలో ఉన్న మైన్స్, ఓపెన్ కాస్ట్, డిపార్ట్మెంట్లలో ఉద్యోగులందరూ నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేయాల్సిందిగా ఉద్యోగులను కోరడమైనది, ఈ సందర్భంగా రజాక్ ఏరియా వర్క్ షాప్ లో పాల్గొని ఉద్యోగులతో మాట్లాడుతూ... కార్మికులు అనేక సమస్యలతో సతమతమవుతున్నారు. ముఖ్యంగా ఈ సమస్యల సాధనకై ఐఎన్టియుసి గతం నుండి పోరాటం చేస్తున్నది ముఖ్యంగా మెడికల్ అటెండెన్స్ రూల్స్‌ను మార్చాలి. గత మెడికల్ బోర్డులో కార్మిక లోకానికి తీవ్ర అన్యాయం జరిగిందనీ ఐఎన్టియుసి భావిస్తున్నది అందువలన ఆ బోర్డును రద్దుచేసి తిరిగి బోర్డు



నిర్వహించాలని కోరుతున్నాం, అండర్ గ్రౌండ్లో అన్ఫిట్ అయిన మైనింగ్ స్టాఫ్, ట్రేడ్ మెన్. ఈపి ఆప రేటర్లకు సర్ఫేస్లో సూటబుల్ జాబ్ ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నాం,ఎన్నో ఏళ్ల నాటి సొంతింటి కలను నిజం చేయడానికి తగు చర్యలు తీసుకోవాలని కోరుతున్నాం,కార్మికుడి సంవత్సర జీవితంలో మూడు నెలలు ఇన్కమ్ టాక్స్ కట్టడానికే సరిపోతున్నది అందువలన కనీసం అధికారుల లాగా పేర్క్స్ పై ఇన్కమ్ టాక్స్ మాఫీ చేయాలని కోరుతున్నాం, సింగరేణిలో రానున్న కొద్ది సంవత్సరాల్లో అనేక భూగర్భగనులు మూతపడే అవకాశం ఉన్నందున తక్షణం నూతన గనుల ప్రారంభానికి చర్యలు తీసుకోవాలని కోరుతున్నాం, సేఫ్టీ ట్రైపాడ్ సమావేశాలు గత 18 నెలల నుండి జరగకపోవడం వలన రక్షణ విషయంలో వెనుకబడినట్లుగా భావిస్తున్నాం. ఈ మధ్యకాలంలో జరుగుతున్న ప్రమాదలే దీనికి నిదర్శనం. ఈ ప్రమాదాల నివారణకై వెంటనే సేఫ్టీ ట్రైపాడ్ మీటింగ్ ను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తున్నాం,ఏరియాలో చాలా కోటర్లు శిథిలావస్థకు చేరినందున వెంటనే నూతన కోటర్ల నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని కోరుతున్నాం, నూతన బదిలీ విధానం కార్మికులు తీవ్రంగా నష్టపోతున్నం దున ఈ విధానాన్ని వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేస్తున్నాం,మెరుగైన క్యాడర్ స్కీమ్ విధానాన్ని ప్రవేశపెట్టి నూతన ప్రమోషన్ పాలసీని తీసుకురావాలని కోరుతున్నాము, ఏరియా ఆసుపత్రులలో నాణ్యమైన మందులు అందుబాటులో ఉండేలా తగు చర్యలు తీసుకోవాలని కోరుతున్నాం, 35 లాభాల వాటాను వెంటనే ప్రకటించాలని కోరుతున్నాం, ఈ కార్యక్రమంలో ఫిట్ కార్యదర్శి ఎండి సత్తార్ పాష, బ్రాంచ్ కార్యదర్శి మెంగాని అశోక్, ఆర్గనైజింగ్ సెక్రటరీ బొజ్జ వెంకటస్వామి, యాకుబుద్దీన్, సముద్రాల శ్రీనివాస్, కృష్ణ, రాజయ్య, అలీ బేగ్, చంద్రశేఖర్, జీవిఎల్ శ్రీనివాస్, టిఆర్ఎస్ రాజు, నరేష్ ,సమ్మయ్య, కిరణ్ కుమార్, అల్తాఫ్, కొప్పుల కుమార్, కాజా పాషా, సలగంటి శ్రీనివాస్, రాజారామ్, వాసంతిక, ఉమ స్పందన, నాయకులు కార్యకర్తలు ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## మల్కారంలో రేషన్ కార్డులు పంపిణీ

దమ్మపేట, ఆగస్టు 6 ప్రభాతవార్త:




మండల పరిధిలోని మల్కారం గ్రామ పంచాయతీ కార్యాలయంలో అర్హులైన లబ్ధిదారులకు కొత్త రేషన్‌కార్డులను పంపిణీ చేశారు. ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిరుపేదలకు మంజూరిచేసిన రేషన్‌కార్డులను ఎమ్మెల్యే జారె ఆదినారాయణ ఆదేశాల మేరకు కార్యదర్శి శ్రీరాముల ప్రసాద్ ఆధ్వర్యంలో గ్రామ పెద్దల సమక్షంలో లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా కొత్త రేషన్‌కార్డులు తీసుకున్న పలువురు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బుద్దే కోటేశ్వరావు, గుత్తా రాజా తదితరులు పాల్గొన్నారు.

## వరి నాటుకి డ్రమ్ సీడర్ పద్ధతి అనువు: ఏవో బాలాజి

కొణిజర్ల ఆగస్టు 05 ప్రభాతవార్త:



డ్రమ్ సీడర్ పద్ధతితో వరి వేసుకోవటం వలన కూలీల కొరతను అధిగమించేందుకు అనువుగా ఉంటుందని స్థానిక కొణిజర్ల మండల వ్యవసాయ అధికారి దొడ్డిగార్ల బాలాజి సూచించారు. బుధవారం మండల పరిధిలో పల్లిపాడు గ్రామానికి చెందిన తాటిపల్లి పిచ్చయ్య తన ఐదు ఎకరాల పొలంలో డ్రమ్ సీడర్ పద్ధతితో వరి మొక్కలు నాటుతున్న విధానాన్ని ఏవో బాలాజి పరిశీలించి, పలు సూచనలు సలహాలు అందించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుతం వర్షాలు వరి నాట్లుకు అనుకూలతకు తోడు సాగర్ జలాలు రావడంతో మండలంలో వరి నాట్లు జోరుగా సాగుతున్న సంగతి తెలిసిందే. కావున వర్రీ నాటుకోవాలి అంటే డ్రమ్ సీడర్ పద్ధతి ద్వారానే ఖర్చు తగ్గి అనువుగా ఉంటుందని,సహజంగా వరి నాటు వెయ్యాలంటే ఒక ఎకరాకు వరి విత్తనాలు 30కేజీలు అవసరం పడుతుందని, అదే డ్రమ్ సీడర్ తో 10 నుండి 12 కేజీల వరి విత్తనాలు సరి పోతాయి, నాటు వెయ్యటానికి ఒక ఎకరాకు 8 మంది కూలీలు అవసరం పడుతారు కాని డ్రమ్ సీడర్ తో ఒక ఎకరాకు ఒక కూలితో ఒక రోజుకి 2 నుండి 3 ఎకరాల వరకు డ్రమ్ సీడర్ తో వరి వేసుకోవచ్చుని, నాటు వెయ్యటం వలన ఎకరాకు 3000 రూపాయలు ఖర్చు వస్తుంది అదే డ్రమ్ సీడర్ తో ఒక కూలి 800 రూపాయలతో సులభంగా అయిపోతుందని, కొత్తగా నార్లు పోసుకొనే సమయం లేదు కాబట్టి ఎవ్వరు నార్లు పోసుకోవద్దని ఎన్ఎస్పి కాలువ కింద నాట్లు వేసే రైతులు దీర్ఘ కాలిక రకాలు వేసుకోవద్దని, తక్కుల కాల పరిమితి గల రకాలు వేసుకోవాలని, నాటు పద్ధతి కంటే డ్రమ్ సీడర్ కాని వెద జల్లు పద్ధతి కాని వేసుకోవాలి, లేదా నార్లు పోసుకోవాలి అనుకుంటే తక్కువ కాల పరిమితి గల రకాల జూబిలి926, శివిలి 15048, రేవిలి 1638, రిబిలి1798 ఇలాంటి రకాలు 125 రోజులలో పూర్తి అవుతుంది, నార్లు పోసుకున్న రైతులు ఆగస్ట్ 31 వరకు నాట్లు పూర్తి అయ్యో విదంగా రైతులు వేసుకోని అధిక దిగుబడులు సాధించాలని కోరినారు.ఈ కార్యక్రమంలో ఏఈఓ హర్ష వర్దన్, రైతులు పాల్గొన్నారు

## వ్యాపార ప్రకటనలకు అనుమతి తప్పనిసరి

అశ్వారావుపేట రూరల్, ఆగస్టు 6 ప్రభాతవార్త:

అశ్వారావుపేట మున్సిపాలిటీ పరిధిలో వ్యాపార ప్రకటనలకు అనుమతి తప్పనిసరి అని మున్సిపల్ కమీషనర్ నాగరాజు పేర్కొన్నారు. బుధవారం ఎటువంటి అనుమతి లేని వ్యాపార ప్రకటన ప్రచారం నిర్వహిస్తున్న ఆటోను నిలుపుదల చేసి రూ.1000లు జరిమానా విధించారు. ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ మున్సిపాలిటీ పరిధిలో ఎటువంటి వ్యాపార ప్రకటన ప్రచారంతో పాటు రాజకీయ పార్టీల ప్రచారం నిర్వహించుకునే సమయంలో పురపాలక సంఘ అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలన్నారు. అదేవిధంగా మున్సిపాలిటీ పరిధిలో బహిరంగ ప్రదేశాలలో ప్రచారం కొరకు ఏర్పాటు చేసుకునే ఫ్లెక్సీలపై కూడా అనుమతి తీసుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## ట్రాఫిక్ రూల్స్ అతిక్రమిస్తే కఠిన చర్యలు

**తల్లాడ, ఆగస్టు 06, ప్రభాతవార్త:**

తల్లాడ పోలీస్ ఆధ్వర్యంలో బుధవారం తల్లాడ ప్రధాన కూడలిలో వాహనాల తనిఖీ ముమ్మరంగా చేపట్టారు.ఈ వాహనాల తనిఖీ ప్రక్రియలో భాగంగా నంబర్ ప్లేట్స్ లేని వాహనాలు దాదాపు 51 వాహనాలు పైగా సీజ్ చేసి, కేసు నమోదు చేయడం జరిగిందని తల్లాడ ఎస్సై వెంకటకృష్ణ తెలిపారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాహనదారులు ముఖ్యంగా ట్రాఫిక్ రూల్స్ పై అవగాహన కలిగి ఉండాలని, ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ రూల్స్, రెగ్యులేషన్స్ తప్పనిసరిగా పాటించాలని లేనియెడల చట్టపరమైన చర్యలు తీసుకోవడం అనివార్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సై



వెంకటకృష్ణ, ట్రైనీ ఎస్సై వెంకటేష్, పోలీస్ సిబ్బంది లక్ష్మణ్, శ్రీనివాసరావు, చెన్నారావు, నరసింహారావు, నరేష్, రంజిత్, అజారుద్దీన్, శివారెడ్డి తదితరులు ఉన్నారు.

## అభివృద్ధికి ఆమడ దూరంలో వైరా మున్సిపాలిటీ: మాజీ ఎంపిపి, సిపిఎం నాయకురాలు బొంతు సమత...!

**- ప్రజలకు కనీస సౌకర్యాలు డ్రైనేజీ వ్యవస్థ, వీధి దీపాలు, మంచి నీళ్ళు కూడా అందుబాటులో లేవు...!**

**వైరా ఆగస్టు 6 ప్రభాతవార్త:**

వైరా మున్సిపాలిటీ గా ఆవిర్భవించి 7 సంవత్సరాలు పూర్తి అయిన అభివృద్ధి లో అమడ దూరం లో ఉంది అని వైరా మాజీ ఎంపీపీ, సిపిఎం నాయకులు బొంతు సమత అన్నారు.బుధవారం సుందరయ్య నగర్ సిపిఎం శాఖ సమావేశంలో సమత మాట్లాడుతూ వైరా మున్సిపాలిటీ పరిధిలో ప్రజలకు కనీస సౌకర్యాలు డ్రైనేజీ వ్యవస్థ,వీధి దీపాలు, మంచి నీళ్ళు కూడా



అందుబాటులో లేకపోవడం వల్ల తీవ్ర సమస్యలు ఎదుర్కొంటున్నారు అని అన్నారు.సుందరయ్య నగర్ లో ఖాళీ స్థలాల్లో చెట్లు పెరిగిపోయి అడవిని తలపించే పరిస్థితి నెలకొంది. మున్సిపాలిటీ పరిధిలో సమస్యలు పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సుందరయ్య నగర్ సిపిఎం శాఖ కార్యదర్శి ఎస్ కె నాగుల్ పాషా సిపిఎం సీనియర్ నాయకులు, కురుకుంట్ల శ్రీనివాసరావు ఎస్ కె జమాల్, మల్లెంపాటి ప్రసాద్,నారికొండ అమరేంద్ర, వడ్లమూడి మధు తదితరులు పాల్గొన్నారు.

## పాలస్తీనాపై ఇజ్రాయిల్ దాడులను నిలిపివేయాలి

**- ఇజ్రాయిల్ దాడులకు నిరసనగా పాలస్తీనా ప్రజలకు సంఘీభావంగా ఖమ్మంలో మహార్యాలీ**

**- పివైఎల్ రాష్ట్ర అధ్యక్షులు తేలే రాకేష్**

**కామేపల్లి, ఆగస్టు 6 ప్రభాతవార్త:**

ఏళ్లగా ఇజ్రాయిల్ పాలస్తీనాపై చేస్తున్న అమానవీయ దాడులను వెంటనే నిలిపివేయాలని ప్రగతిశీల యువజన సంఘం పి వై ఎల్ రాష్ట్ర అధ్యక్షులు తేలే రాకేష్ కోరారు.రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు, ప్రజాస్వామిక వాదులు, మేధావులు, ఉద్యోగస్తులు జర్నలిస్టులతో ఏర్పడిన పాలస్తీనా సంఘీభావ కమిటీ ఆధ్వర్యంలో గురువారం ఖమ్మంలో పాలస్తీనా ప్రజలకు సంఘీభావంగా జరిగే ర్యాలీని జయప్రదం చేయాలని ప్రచారం లో భాగంగా బుధవారం కామేపల్లి జూనియర్ కళాశాల లో సెమినార్ నిర్వహించి కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన పాల్గొని ప్రసంగించారు. పశ్చిమాసియా ప్రాంతంలోని పాలస్తీనాపై ఇజ్రాయిల్ కొన్నేళ్ల నుంచి యుద్ధం చేస్తూ, వేల మంది ప్రాణాలను బలిగొందని విమర్శించారు.కనీస యుద్ధ



నియమ,నిబంధనలను పాటిం చకుండా విచక్షణారహితంగా బాంబుల వర్షం కురిపిస్తోందని, ముఖ్యంగా గాజాలోని పాఠశా లలు,వైద్యశాలలు,పౌర సము దాయాలు, రేషన్ దుకాణాలపై యుద్ధోన్మాదంతో దాడులు చేస్తోందని మండిపడ్డారు. ఇప్పటికే సుమారు 56,000 మంది పాలస్తీనా పౌరులు చనిపోయినట్లు అంతర్జాతీయ సంస్థలు ప్రకటించాయని, అందులో సుమారు 20 వేల మంది పసిపిల్లలు ఉండడం బాధాకరమని పేర్కొన్నారు. ఖమ్మం నగరంలో ఇజ్రాయిల్ యుద్ధోన్మాదాన్ని నిరసిస్తూ పాలస్తీనా ప్రజలకు సంఘీభా వాన్ని తెలియజేస్తూ నిర్వహి స్తున్న ర్యాలీని జయప్రదం చేయడానికి విద్యార్థులు, యువకులు,మహిళలు కార్మికులు, ఉద్యోగులు, అన్ని వర్గాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రశాంత్, నవీన్, పవిత్ర, సరోజిని, శ్రావణి పాల్గొన్నారు.

## 200 మంది విద్యార్థులకు వాటర్ బాటిళ్ళు, సబ్బులు పంపిణీ

**- పరిశుభ్రత, సురక్షితమైన తాగునీరుపై అవగాహన**

**- ఆరోగ్యమే మహాభాగ్యం పరిశుభ్రతయే ప్రగతికి సోపానం**

**- విద్యార్థులు విద్యారంగంలో రాణించాలి**

**- చార్డ్ సంస్థ అధ్యక్షులు సామల బాబు**

**కామేపల్లి, ఆగష్టు 6 ప్రభాతవార్త:**





కామేపల్లి మండల పరిధిలోని ప్రాథమిక పాఠశా లలకు చెందిన 200



మంది విద్యార్థులకు వాటర్ బాటిల్లు, సబ్బులు, కోల్గేట్ పేస్టు ను బుధవారం పంపిణీ చేశారు. కామేపల్లి,ఊట్కూర్,జాస్తిపల్లి, ముచ్చర్ల,జింకలబంజర,సా తానిగూడెం గ్రామాలలోని 510 సంవత్సరాల విద్యార్థుల కు మంచినీరు,పరిశుభ్రత, మరుగుదొడ్డి, హైజీన్ పెంచేందుకు రెండు రోజులపాటు ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహించారు.అందులో భాగంగానే వాటర్ బాటిల్స్, సబ్బులు, కోల్గేట్ పేస్ట్ లను 200 మంది విద్యార్థులకు పంపిణీ చేశారు.ఈ ప్రోగ్రామ్ ను ఒంటరియో టీచర్స్ ఫెడరేషన్ ఇంటర్నేషనల్ అసిస్టెన్స్ కమిటీ, కెనడా వారి ఆర్థిక సహకారంతో ఈ కార్యక్రమాన్ని రూపొందించింది నిర్వహించారు. ఈ సందర్భంగా చార్డ్ సంస్థ చైర్మన్ సామల బాబు విద్యార్థుల హైజీన్ మెయింటెనెన్స్, శుభ్రమైన దుస్తులతో పాఠశాలకు రావడం కొరకు సంసిద్ధత వంటి అంశాలను వివరించా రు. చార్డ్ వైస్ చైర్మన్ గుడి చుట్టూ రామనాథం, సిహెచ్ రమేష్, ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ జర్పల రవీందర్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొ న్నారు.





**కారేపల్లి, వైరా, కొణిజర్ల, ఏన్కూరు**

## లూర్దుమాత పాఠశాలలో అంగరంగ వైభవంగా వనమహోత్సవ వేడుకలు

**తల్లాడ, ఆగస్టు 06, ప్రభాతవార్త:**





రాష్ట్రవ్యాప్తంగా పచ్చదనాన్ని పెంచి ఆకుపచ్చని తెలంగాణ రాష్ట్రం చేయాలనే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్నకార్యక్రమంలో భాగంగా మండల పరిధిలోని నారాయణపురం లూర్దుమాత హై స్కూల్ నందు బుధవారం నిర్వహించిన వన మహోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా లయన్స్ క్లబ్ అధ్యక్షులు కోదూరు నాగేశ్వరరావు, డిస్ట్రిక్ క్యాబినెట్ కోఆర్డినేటర్ కర్నాటి లక్ష్మారెడ్డి, జోన్ చైర్మన్ బెల్లంకొండ ఆంజనేయులు, లయన్స్ క్లబ్ సభ్యులు, లూర్దుమాత పాఠశాల కరస్పాండెంట్ సిస్టర్ సత్య, ప్రధానోపాధ్యాయులు సిస్టర్ ప్రసన్న ముఖ్య అతిథులుగా హాజరై మొక్కలు నాటారు. ఈ సందర్భంగా వనమహోత్సవ ప్రాధాన్యత, పర్యావరణ పరిరక్షణ గురించి ప్రసంగించారు. పాఠశాల విద్యార్థులు చెట్లను నరకడం వల్ల వచ్చే నష్టాలను నాటిక రూపంలో, డాన్స్ రూపంలో ప్రదర్శించి ప్రేక్షకుల మనసును ఆకట్టుకున్నారు. విద్యార్థులందరూ రకరకాల మొక్కలు తెచ్చి నాటారు. స్కూలు ప్రాంగణం అంతా పచ్చదనంతో కళకళలాడింది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఎస్సై పి.రామారావును సన్మానించిన జర్నలిస్టులు

**- సేవా కార్యక్రమాల్లో రామారావు కృషి అభినందనీయం**

**- ఏనుగు వెంకటేశ్వరావు**

**వైరా ఆగస్టు 6 ప్రభాతవార్త:**

వైరా ఎస్సై పి రామారావు తన విధులు నిర్వహిస్తూ సమాజ సేవా కార్యక్రమలలో ఆయన చేస్తున్న సేవలు ఎంతో అభినందనీయమని ప్రజాపక్షం బ్యూరో టి యు డబ్ల్యూ ఐజేయు జిల్లా అధ్యక్షులు ఏనుగు వెంకటేశ్వరావు అన్నారు. తల్లాడ ఆర్చి గార్డెన్ లో జరిగిన కార్యక్రమంలో వైరా ఎస్సై పి రామారావు ను తల్లాడ మరియు ప్రజాపక్షం జర్నలిస్టులు ఘనంగా సన్మానించారు. టి యు డబ్ల్యూ జే ఐ జే యు జిల్లా అధ్యక్షులు ఏనుగు వెంకటేశ్వరావు తల్లాడు ప్రెస్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు బహదూర్ సీతారాముల మరియు టికే ప్రసన్నన్ తో కలిసి ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఏనుగు వెంకటేశ్వరావు మాట్లాడుతూ ఎస్సై పి రామారావు కృత్రిమ కాలులు ఏర్పాటు విషయంలో ఎంతో చోరేలు చూపుతు ఎంతోమంది వికలాంగులకు అండగా నిలబడి వారు నడిచే విధంగా కాలు ఏర్పాటు చేయడంలో తన వంతు చేస్తున్న కృషి ఎంతో గొప్పదని అలాంటి వ్యక్తులు అరుదుగా ఉంటారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు జర్నలిస్టులు పాల్గొన్నారు.



## బాలికలకు విద్యా సామాగ్రి పంపిణి

కల్లూరు, ఆగస్టు 06, ప్రభాతవార్త:

కల్లూరు మండలంలో ఉన్న ఆరవ తరగతి నుండి పదవ తరగతి వరకు 9 ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్నటువంటి 503 బాలికలకు ఒక్కొక్క విద్యార్థినికి 9 ప్యాడ్స్ ఒక సంవత్సరమునకు సరిపడా, ఇన్సులేటర్ మిషన్ కూడా ఒక్కొక్క పాఠశాలకు ఒక్కొక్క మిషన్ బుధవారం అందజేశారు. సుమారు 1.07.100.. రూపాయల విలువ గల సామాగ్రిని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు విద్యార్థి గ్లోబల్ ఫౌండేషన్ సిర్గాస్. కోడ్ హోప్ గ్లోబల్ అనే సంస్థల నుండి వి.జి.ఎఫ్ .ట్రస్ట్ చైర్మన్ ఆళ్ల రంగారావు సహచర్యముతో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ముఖ్యఅతిథిగా కల్లూరు మండల విద్యాశాఖ అధికారిని పత్తిపాటి నివేదిత, పి మధు, చెన్నూరు హెడ్మాస్టర్. వి.జి.ఎఫ్ ట్రస్ట్ నుండి ఆళ్ళ సూర్యనారాయణ, బెల్లంకొండ శ్రీనివాసరావు హాజరై 9 పాఠశాలల హెడ్మాస్టర్స్ వారి పాఠశాలల మహిళా ఉపాధ్యాయులు ప్రతి పాఠశాల నుండి 15 నుండి 20 మంది బాలికలు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగినది. ఈ కార్యక్రమం నిర్వహణ బాధ్యతను కల్లూరు మండల కోఆర్డినేటర్ పసుపులేటి



వీర రాఘవయ్య, బోడా భీమా శ్రీనివాస్, కల్లూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు వారి యొక్క పూర్తి సహాయ సహకారాలు అందించి 9 పాఠశాలల విద్యార్థిని విద్యార్థులు అందరూ కూడాను శానిటరీ ప్యాడ్స్ ఇన్సులేటర్ మిషన్స్ అందించి 1,10,000 విలువగల సామాగ్రి కల్లూరు మండలానికి అందించిన విజిఎఫ్ ట్రస్ట్ సిర్గాస్ హోప్ గ్లోబల్ కోడ్ సంస్థల వారికి కల్లూరు మండల విద్యాశాఖ అధికారిని పత్తిపాటి నివేదిత ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## గణపతి నవరాత్రి ఉత్సవాల కమిటీ చైర్మన్‌గా వందనపు...

**- ఈనెల 17న భూమి పూజ...**



సత్తుపల్లి ఆగస్టు 6 ప్రభాతవార్త :

సత్తుపల్లి పట్టణానికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త, మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు, వందనపు సత్యనారాయణను సత్తుపల్లి శ్రీ కోదండ రామాలయం ఆవరణలో ప్రతి ఏటా నిర్వహించే గణపతి ఉత్సవాల్లో భాగంగా ఈ ఏడాది నవరాత్రి ఉత్సవ కమిటీ చైర్మన్గా వందనపు సత్యనారాయణ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సత్తుపల్లి శ్రీ కోదండ రామాలయం ఆవరణ ప్రాంగణంలో 16వ వాసవి గణపతి నవరాత్రి ఉత్సవాలు ఈనెల 27వ తేదీ నుంచి సెప్టెంబర్ 6వ తేదీ వరకు నిర్వహించనున్నారు. 16వ వాసవి గణపతి నవరాత్రి ఉత్సవముల సన్నాహక సమావేశంలో ఉత్సవ కమిటీ చైర్మన్ గా వందనపు సత్యనారాయణ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా వందనపు సత్యనారాయణ మాట్లాడుతూ గణపతి నవరాత్రి ఉత్సవాలను పూర్తి ఆధ్యాత్మిక కార్యక్రమంగా సత్తుపల్లి మండల, పట్టణ ఆర్యవైశ్య సంఘాలు, వాసవి క్లబ్ సత్తుపల్లి గ్రేటర్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించనున్నట్టు తెలిపారు. ఈనెల 17 ఆదివారం ఉదయం గం 11.46ని లకు భూమి పూజ ఏర్పాటు చేసినట్లు వందనపు తెలిపారు. ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## ఢిల్లీ జంతర్ మంతర్ ధర్నాలో సత్తుపల్లి ఎమ్మెల్యే...



సత్తుపల్లి ఆగస్టు 6 ప్రభాతవార్త :

బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తున్నట్లు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆమోదించి నప్పటికీ, కేంద్రంలో ఈ బిల్లును పార్లమెంటు ఆమోదించే విధంగా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, ఆ పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్చార్జి మీనాక్షి నటరాజన్, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో దేశ రాజధాని ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద బుధవారం తలపెట్టిన ధర్నాలో సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానంద హాజరయ్యారు. బీసీలకు ఇచ్చిన మాట ప్రకారం గా రాష్ట్రంలో 42 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆడిన మాట తప్పకుండా చేశారని ఈ రిజర్వేషన్ బిల్లు కేంద్రంలో పార్లమెంటు ఆమోదించి బీసీలకు న్యాయం చేయాలని బుధవారం ముఖ్యమంత్రితో పాటు మంత్రులు ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలు కార్పొరేషన్ చైర్మన్లు ప్రజాప్రతినిధులు పెద్ద ఎత్తున హాజరై ఈ ధర్నా కార్యక్రమం చేయడం జరిగింది.

## సత్తుపల్లిలో ఘనంగా జయశంకర్ జయంతి...

సత్తుపల్లి ఆగస్టు 6 ప్రభాతవార్త:

తెలంగాణ సిద్ధాంత కర్త ఆచార్య ప్రో " జయశంకర్ జయంతి వేడుకలు సత్తుపల్లి పాత సెంటర్ యుపిఎస్ స్కూలు ఆవరణలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఆ మహనీయుడి విగ్రహానికి డాక్టర్ మట్టా దయానంద్ పూలమాల వేసి నివాళులు అర్పించి యుపిఎస్ స్కూల్ లో అంగన్వాడీ స్కూల్ లో చిన్నారులకు స్వీట్స్ అందించారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు కోసం ఆయన ఎంతో కృషి చేశారని ఆయన సేవలు కొనియాడారు. అనంతరం యుపిఎస్ స్కూల్ లో మధ్యాహ భోజనం ను స్వయంగా పరిశీలించి విద్యార్థులతో డాక్టర్ మట్టా దయానంద్ ముచ్చటించారు. ఈ కార్యక్రమం లో సత్తుపల్ ఏఎంసి చైర్మన్




దోమ ఆనంద్ బాబు, మున్సిపల్ వైస్ చైర్మన్ తోట సుజల రాణి, స్కూల్ ప్రధాన ఉపాధ్యాయులు శైలు కుమారి, సత్తుపల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాదె చెన్నారావు, సీనియర్ నాయకులు చల్లగుల్ల నరసింహ రావు, డిసిసిబి డైరెక్టర్ చల్లగుల్ల కృష్ణయ్య, కమల్ పాషా, సత్తుపల్లి ప్రభుత్వ ఆసుపత్రి కమిటీ డైరెక్టర్ మొరిశెట్టి సాంబశివరావు ఉపాధ్యాయులు చిన్నారులు పాల్గొన్నారు..

## జర్నలిస్ట్ ఖాదర్ బాబా మాతృమూర్తి దశ దీన కర్మ...

**- హాజరైన డాక్టర్ మట్ట దయానంద్..**

సత్తుపల్లి ఆగస్టు 6 ప్రభాతవార్త :

సత్తుపల్లి మున్సిపాలిటీ పరిధిలో రాజీవ్ కాలనీ కి చెందిన సీనియర్ జర్నలిస్టు టియుడబ్ల్యూజే ఐజెయు ఖమ్మం జిల్లా ఉపాధ్యక్షులు ఎస్కే ఖాదర్ బాబా మాతృమూర్తి స్వర్గీయ షేక్ వలి యాంబి దశదిన కర్మ లక్ష్మీ ప్రసన్న ఫంక్షన్ హాల్ లో బుధవారం జరిగాయి. రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ హాజరై షేక్ వలియాంబి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఖాదర్ బాబా కుటుంబీకులను డాక్టర్ దయానంద్ పరామర్శించి వారికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఏఎంసీ చైర్మన్ దోమ ఆనంద్ బాబు, మాజీ మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ తోట సుజల రాణి గ్రాండ్ మోలాలి, పట్టణ కాంగ్రెస్ పార్టీ



అధ్యక్షులు గాదె చెన్నారావు, సీనియర్ నాయకులు చల్లగుల్ల నరసింహ రావు, చల్లగుల్ల కృష్ణ రావు, కమల్ పాషా, సత్తుపల్లి ప్రభుత్వ ఆసుపత్రి కమిటీ డైరెక్టర్ మొరిశెట్టి సాంబశివరావు, ఎన్ ఎస్ యు ఐ నియోజకవర్గం అధ్యక్షులు సందీప్ గౌడ్, హమీద్, జర్నలిస్టులు నిమ్మగడ్డ శ్రీకాంత్, మున్నీరు, గురవయ్య, ఆర్కే, రామారావు, ఐ శ్రీను, సతీష్ పలువురు జర్నలిస్టులు హాజరై వలియంబి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.




## మధ్యాహ్న భోజన కార్మికుల అక్రమ అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరు

**- సిపిఐ, ఏఐటియుసి**

కల్లూరు, ఆగస్టు 06, ప్రభాతవార్త:




మధ్యాహ్న భోజనం కార్మికుల అక్రమ అరెస్టులను ఉద్యమాలను ఆపలేరని సిపిఐ, ఏఐటియుసి మండల సమితి లు బుధవారం జరిగిన సమావేశంలో ఖండించారు. పెండింగ్ వేతనాలు బిల్లులుకాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా నెలకు పదివేల రూపాయలు వేతనం ఇవ్వాలని తదితర డిమాండ్ల సాధనకుఖమ్మం కలెక్టరేట్ వద్ద ధర్నాకు వెళ్తున్న మధ్యాహ్న భోజన కార్మికులను బుధవారం ముందస్తుగా అరెస్టు చేయడంతో మండల కార్మిక సంఘాలు కమిటీలు ఖండించాయి. బుధవారం సిపిఐ మండల కార్యదర్శి దామాల దయాకర్ రావు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో జిల్లా ఏఐటియుసి ఉపాధ్యక్షులు వేము రాంబాబు మాట్లాడుతూ సమస్యలు పరిష్కరించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని ఉద్యమాన్నిఈ విధంగా అణగదొక్కేందుకు ప్రయత్నించడంతో అరెస్టులు చేయడం తో ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని బుధవారం జరిగిన సమావేశంలో పేర్కొన్నారు. ఆందోళనలు సమ్మెలు చేసే హక్కు రాజ్యాంగం కల్పించిందని ఈ విషయమై ప్రభుత్వం అరెస్టు చేయడం పాఠశాలలో గత నవంబర్ నుంచి నేటి వరకు ఇప్పటి వరకు సుమారుగా కోటి రూపాయలు వరకు ఒక్క మండలం వరకే బకాయిల రావాల్సి ఉండగా నేటి వరకు ఖాతాలలో జమ కాకపోవడం అప్పులు పాలై కుటుంబాలు పోషణ భారంగా మారిందని పేర్కొన్నారు. మరో వారం రోజుల్లో బిల్లులు, వేతనాలు పడనిచో నిరవధిక సమ్మె చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మధ్యాహ్న భోజన కార్మికులు అధ్యక్షులు పాగా సత్యావతి, నాయకులు పరిగడుపు సుశీల, నాగేంద్ర, అలివేలు, మారెమ్మ తదితరులు పాల్గొన్నారు.

## కల్లూరు మార్కెట్ యార్డ్ లో జై శంకర్ సార్ జయంతి వేడుకలు



కల్లూరు, ఆగస్టు 06, ప్రభాతవార్త:

తెలంగాణ స్వరాష్ట్ర సాధన కోసం జీవితాన్ని అంకితం చేసిన స్ఫూర్తిదాత, తెలంగాణ సిద్ధాంతకర్త కొత్తపల్లి జయశంకర్ సార్ వర్ధంతి సందర్భంగా కల్లూరు మండల కాంగ్రెస్ నాయకులు ఆ మహనీయునికి ఘన నివాళులు అర్పించారు. బుధవారం కల్లూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ నందు ఏఎంసీ చైర్మన్ ఆధ్వర్యంలో కల్లూరు మండల కాంగ్రెస్ సీనియర్ నాయకుల సమక్షంలో ఆచార్య జయశంకర్ సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి నమసుమాంజలీలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏ ఎం సి చైర్మన్ భాగం నీరజ, ప్రభాకర్ చౌదరి, లక్కినేని కృష్ణ, ఏనుగు సత్యంబాబు, తక్కెళ్ళపాటి దుర్గ ప్రసాదు, పెద్దబోయిన శ్రీనివాసరావు. ఉస్మాన్, తురాబ్ అలీ, తాళ్లూరి రమేష్, లక్కినేని రమేష్ , దామాల సురేష్, బైర్ల కాంతారావు, బత్తుల రాము, రాజబోయిన శ్రీను, తోట సుబ్బారావు, ఉబ్బన కరుణాకర్, పసుపులేటి శ్రీను, కంభంపాటి పుల్లాచారి, దేవరపల్లి శ్రీను, నాగిరెడ్డి, గురవయ్య, జగదీష్ పాల్గొన్నారు.

# సిఐటియు జిల్లా నేత పగిడికత్తుల నాగేశ్వరరావు ముందస్తు అరెస్టు



**నేలకొండపల్లి, ఆగస్టు 6 ప్రభాతవార్త :**

మధ్యాహ్న భోజనం కార్మికుల సమస్యలు పరిష్కరించాలని, పెండింగ్ బిల్లులు చెల్లించాలని డిమాండ్ చేస్తూ చలో హైదరాబాద్ కార్యక్రమానికి బయలుదేరిన సిఐటియు జిల్లా నాయకులు పగిడికత్తుల నాగేశ్వరరావును బుధవారం నేలకొండపల్లి పోలీసులు ముందస్తుగా అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ తరలించారు. మధ్యాహ్న భోజన కార్మికుల హక్కుల సాధన కోసం వెళ్తున్న తనను పోలీసులు అక్రమంగా అరెస్ట్ చేయడం అన్యాయమని సిఐటియు జిల్లా నాయకుడు పగిడికత్తుల నాగేశ్వరావు వెల్లడించారు. సిఐటియు జిల్లా నాయకుడు పగిడికత్తుల నాగేశ్వరరావును పోలీసులు అక్రమంగా అరెస్టు చేయడాన్ని సిపిఎం జిల్లా నాయకులు గుడవర్తి నాగేశ్వరరావు, ఏటుకూరి రామారావు, నేలకొండపల్లి మండల సిపిఎం కార్యదర్శి కె.వి.రామిరెడ్డి, స్థానిక పట్టణ సిపిఎం కార్యదర్శి మందడపు మురళీకృష్ణ తీవ్రంగా ఖండించారు.

# బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలి

## - రాష్ట్ర యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జెర్రిపోతుల అంజలనీ డిమాండ్




**నేలకొండపల్లి, ఆగస్టు 6 ప్రభాతవార్త:**

తెలంగాణ రాష్ట్రంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని రాష్ట్ర యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జెర్రిపోతుల అంజనీ డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ పిలుపు మేరకు ఢిల్లీలో బీసీలకి 42 పర్సంటేజ్ రిజర్వేషన్లు కల్పించాలని కోరుతూ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బుధవారం ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద చేపట్టిన నిరసన ధర్నా కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈసందర్భంగా జెర్రిపోతుల అంజనీ మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం రిజర్వేషన్ల కేటాయింపు విషయంలో బీసీలకు మొండి చేయి చూపిస్తున్నదని ఆయన విమర్శించారు. బిజెపి చెప్పే దొకటి చేసేది మరొకటని ఆయన అన్నారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం వెంటనే బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని ఆయన కోరారు.

# ఉచిత మట్టి, నీటి నమూనాల పరీక్షలను సద్వినియోగం చేసుకోండి

## - నేలకొండపల్లి మండల ఏవో ఎం.రాధ వెల్లడి



**నేలకొండపల్లి, ఆగస్టు 6 ప్రభాతవార్త :**

రైతు మిత్ర ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన మట్టి, నీటి నమూనాల పరీక్షలను ఉచితంగా నిర్వహిస్తున్నట్లు నేలకొండపల్లి మండల వ్యవసాయ అధికారి యం. రాధ వెల్లడించారు. ఈ ఉచిత మట్టి, నీటి నమూనాల పరీక్షలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆమె చెప్పారు. బుధవారం నేలకొండపల్లి నందు రైతు మిత్ర ఆధ్వర్యంలో ఉచితంగా మట్టి, నీటి నమూనా పరీక్షలను ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా మండల ఏవో యం. రాధ మాట్లాడుతూ రైతులు పొలంలో నేల, నీరులో ఉండే ఉదజని సూచిక లవణ శాతముల కొలమానం కొరకు పీహెచ్, ఈసీ మీటర్ల ద్వారా ఉచితంగా పరీక్షలు నిర్వహిస్తున్నట్లు ఆమె చెప్పారు. రైతుల ప్రయోజనాల కోసం ఉచితంగా పరీక్షలు నిర్వహించేందుకు ముందుకు వచ్చిన రైతు మిత్ర నిర్వాహకులను ఆమె ప్రత్యేకంగా అభినందించారు. రైతులకు విక్రయించే ప్రతి వస్తువుకు రసీదులు అందించాలని ఆమె చెప్పారు. రికార్డుల నిర్వహణను కచ్చితంగా అమలు చేయాలని ఆమె చెప్పారు. అదే విధంగా రైతులు తాము కొనుగోలు చేసిన వాటికి సంబంధించిన రసీదులు తప్పకుండా తీసుకోవాలని ఆమె చెప్పారు. రైతులకు నానో యూరియా గురించి అవగాహన కల్పించాలని ఆమె చెప్పారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి ఏఈఓ అవినాష్, పి.రామారావు, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# కొనసాగుతున్న సామాజిక తనిఖీ ప్రజావేదిక సభ




**నేలకొండపల్లి, ఆగస్టు 6 ప్రభాతవార్త :**

మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కు చెందిన సామాజిక తనిఖీ నివేదికల పై బుధవారం నేలకొండపల్లి మండల పరిషత్ కార్యాలయం నందు ప్రజావేదికను అధికారులు నిర్వహించారు. మండలం లోని 32 గ్రామ పంచాయతీలలో 2024 ఏప్రిల్1 నుంచి 2025 మార్చి 31 వరకు జరిగిన పనుల పై గ్రామాల వారీగా సోషల్ ఆడిట్ నిర్వహించిన పనుల పై అధికారులు సామాజిక తనిఖీ నిర్వహించారు. మొత్తం 32 గ్రామ పంచాయతీలకు గాను 11 గ్రామపంచాయతీలు పూర్తిగా నివేదికలను పూర్తి చేశారు. వీటిలో పలు గ్రామాల్లో మస్టర్ల నమోదులో దిద్దుబాటు ఉన్నట్లు అధికారులు గుర్తించారు. మరికొన్ని పంచాయతీలలో ఉపాధి నిధులతో నాటిన మొక్కలు ఎండిపోయినట్లు తేలింది. పంట కాలువలు చెత్తా, చెదారంతో నిండి ఉన్నట్లు నివేదికలో వివరించారు. ఉపాధి హామీ పథకం క్షేత్ర సహాయకుల నుంచి రికవరీ చేయాలని అధికారులు ఆదేశించారు. పలు పంచాయతీలకు చెందిన కొంత మంది అవకతవకలు పాల్పడినట్లు అధికారులకు పలువురు ఫిర్యాదులు చేశారు. గురువారం సాయంత్రం వరకు సామాజిక తనిఖీ ప్రజావేదిక జరుగుతుందని అధికారులు ప్రకటించారు. ఈ సందర్భంగా డిఆర్డిఏ అడిషనల్ పీడీ శిరీష మాట్లాడుతూ అన్ని గ్రామాల్లో ఉపాధి హామీ పథకాన్ని కూలీలు చేసుకోవాలని ఆమె చెప్పారు. ఈ కార్యక్రమంలో ఏపిడి శ్రీదేవి, అంబుష్ మెన్ రమేష్ , డివివో సక్రియ, ఏవివో పవన్ ,వీరయ్య, ఎస్ఆర్ పి చెన్నకేశవులు, నేలకొండపల్లి ఎంపీడీవో యం. యర్రయ్య, మండల పంచాయతీ అధికారి శివ, పంచాయతీరాజ్ ఏఈ ప్రసాద్ , ఈజీఎస్ మండల ఏపీవో సునీత, ఈసీ శేషగిరిరావు, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# జీఎం కార్యాలయంలో ప్రొఫెసర్ జయశంకర్ జయంతి



**రుద్రంపూర్, ఆగస్టు 6 – ప్రభాతవార్త:**

జనరల్ మేనేజర్ కార్యాలయంలో నిర్వహించినటువంటి ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ జయంతి వేడుకల కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఏరియా జనరల్ మేనేజర్ ఎం. షాలేం రాజు హాజరైనారు. ముందుగా జయశంకర్ చిత్రపటానికి పూలమాలవేసి వారికి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జి.ఎం మాట్లాడుతూ.... ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ గారు 1934 ఆగస్టు 6న వరంగల్ జిల్లా, అక్కంపేట గ్రామంలో జన్మించి తెలంగాణ ప్రజల అభివృద్ధికి తన జీవితాన్ని అంకితం చేశారని, చిన్న వయస్సులోనే ఆయన తిరుగుబాటు భావనను ప్రదర్శించారన్నారు, ఆరో తరగతి విద్యార్థిగా, నిజాం పాలనలో రాజును పొగడే పాటలు పాడమన్న ఆదేశాన్ని తిరస్కరించి వందేమాతరం పాడారని ఇది ఆయన ఉద్యమ జీవితం ప్రారంభమైన ఘట్టం, పదవులు, అధికారాలు కోరకుండా, ప్రజల కోసం న్యాయం కోరారు. "వొడువని ముచ్చట" అనే జీవిత చరిత్రలో ఆయన జీవన ప్రయాణం వివరించబడిందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిఎంతో పాటు ఎస్ ఓ టూ జిఎం జివి. కోటి రెడ్డి, కొత్తగూడెం ఏరియా ఏఐటియుసి బ్రాంచ్ సెక్రటరీ జే గట్టయ్య, ఐఎన్టియూసి వైస్ ప్రెసిడెంట్ ఎండీ రజాక్, ఏరియా ఇంజనీర్ కే. సూర్యనారాయణ రాజు, ఎజిఎం(ఫైనాన్స్) కే. హన సుమలత, డిజిఎం(పర్సనల్) జి.వి. మోహన్ రావు, డిజిఎం(ఐ ఈ) ఎన్. యోహాన్, ఇతర విభాగాల అధిపతులు, జిఎం కార్యాలయ ఫిట్ సెక్రటరీలు కే.సౌజన్య, సిహెచ్. సాగర్, ఇతర అధికారులు, ఉద్యోగులు, కాంట్రాక్ట్ కార్మికులు పాల్గొన్నారు.




# అందరిని ఆకర్షిస్తున్న కదంబ వనవాసిని పుష్పాలు

## - పార్వతి అమ్మవారికి ప్రీతిపాత్రమైన పుష్పాలు

**నేలకొండపల్లి, ఆగస్టు 6 ప్రభాతవార్త :**







అందంగా, గుండ్రంగా, బంతిలా వికసిస్తూ అందరిని ఆకర్షిస్తూ కనిపిస్తున్న ఈ పుష్పాల పేరు కదంబ వనవాసిని పుష్పాలు. వీటిని తిలకించిన ప్రతి ఒక్కరు ఆశ్చర్యంతో అబ్బురపడి అంతే నిత్యేస్టులై చూస్తుంటారు. సుత్తి మెత్తగా, సుకుమారంగా వికసిచే ఈ పుష్పాలు కంటికి ఇంపుగా కనిపిస్తున్నాయి. గ్రామీణ ప్రాంత వాసులకు అంతగా పరిచయం లేని ఈ చెట్లు ఎక్కువగా వారణాసిలోని కాశీ, మధురై, త్రిపురాంతకంలో ఎక్కువగా కనిపిస్తాయి. గత ప్రభుత్వం హరితహారంలో భాగంగా రోడ్లకు ఇరుప్రక్కలా నాటి నఈ కదంబం మొక్కలు ప్రస్తుతం ఏపుగా వృక్షాలు గా ఎదిగి పుష్పిస్తున్నాయి. ఏడాదిలో ఆషాడమాసం చివరలో పుష్పించి శ్రావణమాసంలో అందంగా వికసించి కనిపించే ఈ కదంబ వనవాసిని పుష్పాలు పార్వతి దేవి అమ్మవారికి ఎంతో ప్రీతిపాత్రమైనవిగా చెప్పుకుంటారు. ఉత్తర భారతంలో కృష్ణ వృక్షంగా, దక్షిణ భారతంలో పార్వతీ వృక్షంగా పిలువబడే ఈ కదంబ వనవాసిని వృక్షం దక్షిణ భారతంలో పార్వతీదేవి, లలితాదేవి స్వరూపంగా భక్తులు భావిస్తారు. అమ్మ వారికి ఒక్క పుష్పంతో పూజిస్తే 108 పుష్పాలతో పూజించినట్లేనని భక్తులు ఎంతో విశ్వాసంగా నమ్ముతారు. ఏడాదిలో ఒక్కసారి పుష్పించి కొద్ది రోజులు మాత్రమే కనిపించే ఈ అరుదైన కదంబ వనవాసిని పుష్పాల అందాలను నేలకొండపల్లి నందు స్థానిక ప్రభాతవార్త తన సెల్ ఫోన్ కెమెరాలో బంధించింది.

# ఇందిరమ్మ ఆత్మీయ భరోసా రూ.12 వేలు విడుదల చేయాలి.!

## - ఏ.ఐ.పీ.కేఎం.ఎస్, ఖమ్మం జిల్లా కార్యదర్శి తిమ్మిడి హనుమంతరావు డిమాండ్

**తిరుమలాయపాలెం, ఆగస్టు 06 (ప్రభాతవార్త):**



తెలంగాణ రాష్ట్రంలో అధికారం చేపట్టిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, వ్యవసాయ కూలీలందరికీ నెలకి రూ.1000/ చొప్పున సంవత్సరానికి రూ.12000/ ఇస్తానని, ఇందిరమ్మ ఆత్మీయ భరోసాను ఇచ్చి ఆదుకుంటానని ఆరు గ్యారెంటీలలో భాగంగా హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చి 20 నెలలు కావస్తున్న, ఇప్పటికే అమలుకు నోచుకోవటం లేదని సి.పి.ఐ ఎం.ఎల్ మాస్ లైన్, ప్రజాపంథ అనుబంధ అఖిల భారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి తిమ్మిడి హనుమంతరావు డిమాండ్ చేశారు. బుధవారం ఉపాధి హామీ కూలీలతో కలిసి బచ్చోడు గ్రామపంచాయతీ కార్యదర్శి నిఖిల్ కు వినతి పత్రం అందించి వారి డిమాండ్ లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ గొర్రెపాటి. రమేష్, అంగిరేకుల.రమణ, కుమ్మరికుంట్ల.రమేష్, గొర్రెపాటి గణేష్, కుమ్మరికుంట్ల.రాములు, అంగిరేకుల.లింగయ్య, కుమ్మరికుంట్ల.వెంకన్న,లాలు, గొర్రెపాటి.వీరబాబు, అన్నం.యాదగిరి, కుమ్మరికుంట్ల నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# ‘బర్త్’ అడిగితే ‘డెత్’ సర్టిఫికెట్ ఇచ్చారు

**కూసుమంచి ఎమ్మార్వో కార్యాలయంలో సిబ్బంది నిర్వాకం**

**ఇదేమని అడిగితే ఇది ఇచ్చుడే ఎక్కువ..**

**ఇంకా మాట్లాడితే బయటికి పంపిస్తానని బెదిరింపు**

**నెలలకు నెలలుగా తిప్పుకుని చనిపోయినట్లుగా ధ్రువీకరిస్తారా..?**

**సిబ్బంది ప్రవర్తనపై పెదవివిరుస్తున్న మండల ప్రజలు**

**నిర్లక్ష్యంగా వ్యవహరించిన సిబ్బందిపై చర్యలకై డిమాండ్**

**పొరపాటు ఎక్కడ జరిగిందో..సరిచేసుకుంటాం : తహసీల్దార్ రవికుమార్**








**కూసుమంచి, ఆగస్టు 6 (ప్రభాతవార్త) :** జనన ధ్రువీకరణ పత్రానికి దరఖాస్తు చేసుకుంటే మరణ ధ్రువీకరణ పత్రం మంజూరు చేసిన ఘటన కూసుమంచి మండల తహసీల్దార్ కార్యాలయంలో చోటుచేసుకుంది. ఇదేమని అడిగితే సమాధానం కూడా సరిగా చెప్పకపోగా ఇది ఇవ్వడమే ఎక్కువ... ఎక్కువ మాట్లాడితే బయటికి పంపిస్తానని సదరు బాలిక తల్లిని అన్నట్లు బాధితులు వాపోతున్నారు. ఘటనకు సంబంధించి పూర్తి వివరాలు.. కూసుమంచి మండలంలోని గట్టుసింగారం గ్రామానికి చెందిన కడారి ఉపేందర్, లక్ష్మి (మమత) దంపతులు. లక్ష్మి (మమత) కి 2022 నవంబర్ 12న కూసుమంచి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సాధారణ కాన్పులో ఆడబిడ్డ జన్మించింది. దీంతో బిడ్డకు జనన ధ్రువీకరణ పత్రానికి సంబంధిత పత్రాలన్నీ తీసుకుని దరఖాస్తు చేసుకున్నారు. తహసీల్దర్ కార్యాలయం సిబ్బంది తమవద్ద ఏ డీటెయిల్స్ ఆన్ లైన్ లో లేవని తెలపడంతో, తమ కూతురు కడారి మాదవిద్యకు ఆధార్ కార్డు తీయించాలంటే జనన ధ్రువీకరణ తప్పనిసరి కావడంతో కూసుమంచి పంచాయతీ కార్యదర్శిని కూడా సంప్రదించి విషయం తెలపగా పంచాయతీ కార్యదర్శి ఇంకా మావద్దకు వివరాలు రాలేదు, మీ ఫోన్ నంబర్ ఇవ్వండి మేమే మీకు కాల్ చేసి విషయం తెలుపుతామని చెప్పారు. దీంతో కొన్ని రోజుల తరువాత మళ్లీ తహసీల్దార్ కార్యాలయం చుట్టూ తిరిగితిరిగి విసుగు చెందారు. ప్రభుత్వ ఆసుపత్రి కాన్పు



సర్టిఫికెట్ ఉన్నా..అధికారులు నమోదు చేయకుండా కాలయాపన చేశారు. ఇంత జరిగాక ఆగస్టు నాలుగు తేదీన సదరు మహిళ మరలా తహసీల్దార్ కార్యాలయంకు వచ్చి తమ కూతురుకు సంబంధించిన జనన ధ్రువీకరణ సర్టిఫికెట్ అడగగా..సంబంధిత విభాగం చూసే కార్యాలయంలో విధులు నిర్వర్తించే గువ్వల వెంకటేశ్వర్లు సర్టిఫికెట్ సదరు మహిళకు అందజేశారు. అక్కడినుంచి సదరు మహిళ ఆ సర్టిఫికెట్ తీసుకుని ఫొటో తీసి తమ బంధువులకు పంపించగా, వారు ఆ సర్టిఫికెట్ పరిశీలించి అవాక్కయ్యారు. తమకూతురు మాదవిద్యకు జనన ధ్రువీకరణ పత్రం వచ్చిందని సంతోషపడ్డ దంపతులకు ఆ ఆనందం కొన్నినిమిషాలే మిగిలింది. తమ బంధువులు ఇదేంటి పిల్లకు డెత్ సర్టిఫికెట్ మంజూరైంది...మీరు చూడకుండా ఎలా తీసుకున్నారని ప్రశ్నించగా వెంటనే సందరు ఉద్యోగి వద్దకు వెళ్లి నిలదీశారు. వెంటనే గువ్వల వెంకటేశ్వర్లు సదరు మహిళ చేతిలో ఉన్న సర్టిఫికెట్ గుంజుకుని ఆమె ఎదుటే చింపి పడేశాడు. మరలా కంప్యూటర్ లో ఏదో సరిచేసి మరొక సర్టిఫికెట్ అందివ్వబోగా వారు తీసుకోకుండా ఇదేంటి ఇలా ఎలా ఇస్తారని ప్రశ్నించగా ఇది ఇవ్వడమే ఎక్కువ..మరీ ఎక్కువ మాట్లాడితే బయటికి పంపిస్తా..అంటూ దురుసుగా మాట్లాడారని బాధిత మహిళ వాపోయింది.

### ఆసుపత్రి వివరాలు లేవంటే పట్టించుకోలేదు..

మంజూరైన సర్టిఫికెట్లో బాలిక ఎక్కడ జన్మించిందో వివరాలు లేవని, ఆ వివరాలు ఆన్ లైన్ లో నమోదు చేస్తేనే ఆధార్ కార్డు రావడానికి అవకాశం ఉంటుందని సదరు మహిళ వారించినా పట్టించుకోకుండా సదరు ఉద్యోగి మహిళ అని కూడా చూడకుండా ‘ ఏ బయటికి వెళ్లు...ఏదైనా ఉంటే తహసీల్దార్ ను అడుక్కోపో..అని దబాయించి సమాధానం చెప్పడంపై మండల ప్రజలు ఆగ్రహం వ్యక్తంచేస్తున్నారు.

### తహసీల్దార్ వివరణ..

ఇదే విషయంపై కూసుమంచి తహసీల్దార్ రవికుమార్ ను ఫోన్ లో వివరణ కోరగా బర్త్ సర్టిఫికెట్ అని రావాల్సిన చోట డెత్ అని పొరపాటున వచ్చిందని సిబ్బంది తెలిపారన్నారు. తాను బుధవారం కోర్టు పనిమీద కార్యాలయానికి రాలేదని, గురువారం దరఖాస్తు దారులను పిలిపించి సరిచేసి అందిస్తామని తెలిపారు.



# ఆచార్య జయశంకర్ 91వ జయంతి వేడుకలు

**ఘనంగా నిర్వహించిన ప్రాజెక్టు అధికారి బి. రాహుల్**

**భద్రాచలం ప్రభాతవార్త 6 ఆగస్టు 25.** తెలంగాణ రాష్ట్ర ఉద్యమ దీప్తి, తెలంగాణ జాతిపిత, తెలంగాణ రాష్ట్ర సాధనలో యువకులకు స్ఫూర్తినిచ్చి తెలంగాణ రాష్ట్రం సాధించుకోవడానికి ఉద్యమాన్ని నడిపిన స్ఫూర్తి ప్రదాత ఆచార్య జయశంకర్ అని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు. బుధవారం నాడు ఐటిడిఏ సమావేశం మందిరంలో ఏర్పాటుచేసిన ఆచార్య జయశంకర్ 91 వ జయంతి కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని, ఆయన చిత్రపటానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించిన అనంతరం ఆయన మాట్లాడుతూ 1934 ఆగస్టు 6న హనుమకొండ జిల్లాలోని ఆత్మకూరు మండలంలోని పెద్దాపూర్ గ్రామంలో ఆయన జన్మించారని, తెలంగాణ రాష్ట్రంలోని ప్రజలు అభివృద్ధికి వెనుకబడి పోతున్నారని ఆవేదన చెంది,1969 సంవత్సరం నుండి తెలంగాణ రాష్ట్రం కొరకు అహర్నిశలు పాటుపడుతూ, ఇటు ప్రజలకు, యువకులకు మనోధైర్యాన్ని నింపి 29వ రాష్ట్రంగా తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిందని ఆయన అన్నారు. ఆచార్య జయశంకర్ చేసిన కృషి ఫలితంగా తెలంగాణ ప్రజలు ఆయన పేరు మీద జయశంకర్ భూపాలపల్లి జిల్లాగా మరియు హన్మకొండలో ఒక పార్కును ఏర్పాటు చేసిందని అన్నారు. ఆచార్య జయశంకర్ ని ఆదర్శంగా తీసుకొని తెలంగాణ రాష్ట్రంలో ఉద్యోగాలు చేస్తున్నా మనం ప్రభుత్వ పథకాలు ప్రజలకు దరిచేరే విధంగా పట్టుదలతో పని చేయాలని, ముఖ్యంగా ఏజెన్సీ ప్రాంతంలోని మారుమూల ప్రాంతాలలో నివసిస్తున్న గిరిజనులకు సేవ చేసి వారికి చెందవలసిన స్వయం ఉపాధి పథకాల గురించి చెప్పి, మంచి మనసుతో పని చేస్తే ప్రజలు మిమ్మల్ని కొనియాడటమే కాక వాళ్లు కూడా చాలా సంతోషిస్తారని అన్నారు. పనిచేయాలని తపన ప్రతి ఉద్యోగికి ఉండాలని, గత సంవత్సరం చేసిన పని కంటే ఈ సంవత్సరం ఎక్కువగా పనిచేసి ప్రజల మన్ననలు పొందుతాను అనే లక్ష్యం పెట్టుకొని, తమ విధులను నిర్వహించాలని పిఓ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐటిడిఏ సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్, డిడి ట్రైబల్ వెల్ఫేర్ మణెమ్మ, ఈ ఈ ట్రైబల్ వెల్ఫేర్ హరీష్, డి టి ఆర్ ఓ ఎఫ్ ఆర్ లక్ష్మీనారాయణ ,ఏ సి ఎం ఓ రమేష్ , ఏడి అగ్రికల్చర్/ఎస్ ఓ భాస్కరన్, ఉద్యానవన అధికారి ఉదయ్ కుమార్, డీఎస్ఓ ప్రభాకర్ రావు,జేడీఎం హరికృష్ణ,వివిధ శాఖలకు చెందిన అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# నైపుణ్యం ఉన్న యువతకు ఏ.టి.సి. కోర్సులతో ఉపాధి భరోసా

**జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**

**ఖమ్మం ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణ సంస్థలో ఏటిసి కేంద్రం ఏర్పాటు**

**నూతనంగా ఏటీసీ 6 కోర్సులలో యువతకు శిక్షటేకులపల్లిలోని ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణ సంస్థలో ఏర్పాటు చేసిన అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్ ను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్**

**ఖమ్మం, ఆగస్టు 06, ప్రభాతవార్త** యువతకు ఏ.టి.సి. కోర్సులతో ఉపాధి ఉద్యోగాలకు భరోసా లభిస్తుందని, జిల్లాలోని నిరుద్యోగులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. ఖమ్మం టేకులపల్లిలోని ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణ సంస్థను అప్ గ్రేడ్ చేసిన అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్ ను జిల్లా కలెక్టర్ బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.



ఏటీసీ నూతన భవనంలో ఏర్పాటు చేస్తున్న అత్యాధికమైన మిషనరీలను పరిశీలించారు. పరికరాల పనితీరును ట్రైనర్స్, అధికారులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు, యువతకు కావలసిన సౌకర్యాలపై కలెక్టర్ పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఖమ్మం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ.. ఐటీఐలు ఇప్పుడు కొత్త సాంకేతికత తో అత్యాధునిక వసతులు, ల్యాబ్లు, టాటా టెక్నాలజీస్ సహకారం తో యువతకు నైపుణ్యంతో కూడిన శిక్షణను అందించనున్నట్లు తెలిపారు. పలు రకాల మెషనరీపై రియల్ టైం ప్రాక్టికల్ ట్రైనింగ్, ఇంతకుముందు ఎప్పుడూ లేనటువంటి అత్యాధునిక పరికరాలతో శిక్షణ ఉంటుందని అన్నారు. మారుతున్న కాలంలో ఉపాధి, ఉద్యోగ అవకాశాలకు నిష్ణాతులైన ట్రైనర్ల పర్యవేక్షణలో శిక్షణ ఇస్తామని, మెషనరీపై పనిచేస్తూనే పని నేర్చుకుంటారు అవకాశం కలుగుతుందని తెలిపారు. ఉద్యోగాలకు లేదా సొంత వ్యాపారం చేసుకోవడానికి వీలుగా రూపొందించిన పలు కోర్సులు, ఇండస్ట్రీ అవసరాలకు తగిన విధంగా డిజైన్ చేసిన పూర్తిస్థాయి శిక్షణ అందిస్తామని వివరించారు. 10వ తరగతి ఉత్తీర్ణత సాధించిన వారు ఏ.టి.సీ. కోర్సులు పొందేందుకు అర్హులని అన్నారు. ఈ కోర్సులతో మల్టి నేషనల్ కంపెనీలలో ఉద్యోగావకాశాలు లభిస్తాయని అన్నారు.ప్రస్తుతం మార్కెట్ డిమాండ్ ప్రకారం టాటా కన్సల్టెంట్స్ వారితో సమన్వయం చేసుకొని ఈ కోర్సులను డిజైన్ చేశామని అన్నారు. జిల్లాలోని నిరుద్యోగ యువత ఈ అవకాశాన్ని వినియోగించుకొని కోర్సులలో జాయిన్ కావాలని కలెక్టర్ కోరారు. నూతనంగా ఏటీసీ కోర్సులకు సంబంధించి ప్రాక్టికల్స్ నిర్వహణకు అవసరమైన పరికరాలను నూతనంగా నిర్మించిన భవనంలో అమర్చడం వలన విద్యార్థులకు మరింత నాణ్యమైన బోధన అందుతుందని అన్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ శ్రీనివాసరావు, శిక్షకులు, అధికారులు, తదితరులు ఉన్నారు.